THE BOOK WAS
DRENCHED

UNIVERSAL
LIBRARY
OU_204813
UNIVERSAL
LIBRARY

OUP—23—4-4-69—5,000.

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T8L VAIP Accession No. P. G. T46

Author వీరేశలింగము, కందుకూరి.

Title ప్రబోధచంద్రోదయము. 1914.

This book should be returned on or before the date last marked below.

Post Graduate Library
College of Arts & Commerce, O. U.

# ప్రబోధచంద్రోదయము.

## ప్రథమాంకము.

మ. రవిరశ్మిన్ దినమధ్యమందు జలపూరంబుల్ గనన్ దృష్టికిన్
భువి నజ్ఞానముచేత ఖానిలజగంబుల్ దేనఁ దోఁచుం దగన్,
బువుసండన్ ఫణియన్న భ్రాంతివలెఁ బోవున్ దేనఁ బ్రాజ్ఞాళి క
య్యవి, యానిర్మలబోధమున్ దలఁతు సాంద్రానందమున్ మన్మదిన్.

ఉ. నిండుమనంబు శాంతిఁ గని నేర్చినయప్పుడు బ్రహ్మరంధ్రమం
దుండి సుషుమ్నయుత్థపవనోద్గతమై సుఖసాంద్రమైన సు
స్ఫాంశలలాటనేత్రమునఁ దాఁ బ్రకటీకృతమైనయట్లు బ్రి
హ్మాండమునిండు నీశ్వరు చిదాత్మకతేజము మిమ్ముఁ బ్రోచుతన్.

(నాంద్యంతమున.)

సూత్రధారుఁడు—అతివిస్తారమేల? చాలును, సకలసామంతచక్రచూడామణి మరీచిమంజరీనీరాజితచరణరాజీవుండును, బలవదహితనికాయవక్షస్తటకవాటపాటన ప్రకటితనరసింహరూపుండును, బ్రిబలతరనరపతికులప్రళయమహార్ణవమగ్న మేదినీసముద్ధరణమహావరాహుండును, నిఖిలదిగ్వలాసినీకర్ణపూరీకృతకీర్తిలతాపల్లవుండును, సమస్తాశాస్తంబేరమకర్ణతాలాస్ఫాలనబహుళతరపవనసంపాతనర్తితప్రతాపానలుండును, నగు గోపాలుండు—"మాకు సహజసుహృత్తులైన శ్రీకీర్తివర్మమహారాజులవారిదిగ్విజయవ్యాపారముచేత బ్రహ్మానందరసానుభవమున కెడములేక మేము వివిధవిషయములం దగిలి వ్యర్థముగా దినములు గడపినారము. అయినను మేమిప్పుడు కృతకృత్యులమైనారము.

గీ. క్షయమునొందిరి తన్మవిభుశత్రునృపులు ;
మహి సురక్షితయయ్యె సన్మంత్రిగరిమ;
రాజమకుటార్చితాచ్ఛసామ్రాజ్యలక్ష్మి
యబ్ధిమేఖలయగుక్షితి నతనిఁ జేరె.

అందుచేత మేము శాంతరసప్రధానమయిన పరియోగాభినయముచేత మనస్సును వినోదపెట్టఁగోరుచున్నాము. కాఁబట్టి యింతకుఁబూర్వమే పూజ్యులయిన కృష్ణమిశ్రులవారు రచియించి మాకు సమర్పించిన ప్రబోధచంద్రోదయమను నాటకమును మీరిప్పుడు శ్రీ

కీర్తివర్మమహారాజులవారి సన్నిధానమందుఁ బ్రయోగింపవలెను. రాజుగారికిని సభవారితోఁగలిసి దానిని జూడవలెనని వేడుకగలదు."—అని నాతో సెలవిచ్చెను. అవుఁగాక! నేనింటికిఁబోయి నాగృహిణిని బిలుచుకొనివచ్చి సంగీతకర్మమున కుపక్రమించెదను. (అని కొంచెముతిరిగి తెరవంకఁజూచి) ఓసీ! ఇటురమ్మా.

నటి—(ప్రవేశించి) ఇదిగో వచ్చితిని. నేనేనియోగము ననుష్ఠింపవలెనో దేవరవారు సెలవియ్యవలెను.

సూత్ర—ఓసీ! నీకను దెలిసియేయున్నది!

మ. కలఁడుర్వీశ్వరుఁ డిహాపభూరిపృతనాకాంతారమూర్ధన్యప్రతా
పలనజ్వాలికకీర్ణకాక్రమితవిశ్వవ్రాతుఁ డాకాంతిని
శ్చలవిశ్రాంతయశంబు ఖిన్నలతికాంభిన్నకంఠారిరా
ఘ్యస్థాపిత కీర్తివర్ముండు తగన్ గోపాలుఁ డుర్వీస్థలిన్.

మఱియును,

మ. రణరంగస్థలి నెవ్వఁడున్ మనుజభుగ్గామాక నస్థానకో
ల్బణాగ్నిన్నృకపాలతాళికముల వ్యాపింప, ఝుంఝాసమీ
రణసంక్షోభితకుంభకుంభికహరిప్రవ్యక్తనాదంబులన్
బ్రాణుతింతుం దదపూర్వకీర్తుల, నటింపంగాఁ బిశాచాంగనల్.

అతఁడిప్పుడు శాంతపదస్థితుఁడయి యాత్మవినోదార్థముగాఁ బ్రబోధచంద్రోదయనాటకమాడవలెనని యాజ్ఞాపించి యున్నాఁడు. నటుల నిప్పుడు వేషములుధరించి వచ్చునట్లు నియమింపవలెను.

నటి—(విస్మయముతో) ఆర్యపుత్రా! ఆశ్చర్యము! ఆశ్చర్యము! ఇట్లునిజభుజాబలవిక్రమైకనిర్భర్త్సితసకలరాజమండలుండైనయాతండాకర్ణాకృష్టకఠినకోదండదండబహుళశరవర్షనికరజర్జరీకృతతురంగతరంగసందోహంబునునిరంతరనిపతత్తీక్ష్ణనిశితప్రశస్త్రిసహపరిపర్యస్తోత్తుంగమాతంగమహాబాహాధరసహస్రంబును భ్రమద్భుజదండచండమందరాభిఘాతఘూర్ణితసకలపదాతిసలిలసంఘాతంబును నగుకర్ణసైన్యసాగరంబునమధుమథనుండు క్షీరపారావారంబునుంబోలె నిర్మథించి సమరవిజయలక్ష్మిం జేకొని వీరచరితుండై యిప్పుడిటువంటిసకలమునిజనశ్లాఘనీయమైన యుపశమ మెట్లుపొందెను?

సూత్రి—ఓసీ! బ్రహ్మక్ష్యత్రి యెప్పుడును స్వభావముచేత సౌమ్యమయినదే. అయినను, అదియేదోకారణముచేత వికారమును బొందినను మరల స్వభావమునందే నిలుచును. ఆ ప్రకారముగానే సకలభూపాలకులప్రళయకాలాగ్ని రుద్రుఁడైన చేదిపతిచేత నున్మూలింపఁబడిన చంద్రాన్వయపార్థివపృథివీరాజ్యమును స్థిరీకరించుటకయి యీ రాయనికీ సంరంభము కలిగినది. చూడుము—

గీ. ప్రళయకాల సముద్భూతవాయువశతఁ
పర్వతంబుల లంఘించు వారిరాశి
నిశ్చలంబయి స్వచ్ఛమై నిలువలేదె
యిపుడు మేరమీరక స్వభావేద్ధగరిమ?

అంతేకాక శ్రీమన్నారాయణాంశసంభూతులయిన యిటువంటి పౌరుషభూషణులగు పురుషులు భూతహితముకొరకు భూమియందవతరించి విహితకృత్యములను నిర్వహించి మరలశాంతినిఁ బొందుదురు. ఇప్పుడు పరశురాముని కథవినుము.—

మహాస్రగ్ధర.

ఎవఁడీ ధాత్రీస్థలిన్ మున్ నృపులఁ గెడపి మున్నేడుమాఱుల్ ద్విషన్మాం
సవసామస్తిష్క పంకాచ్ఛరుధిరనదులన్ స్నానముం జేసెఁ; జేదో
యి వధించె నిర్దయుండై యెవఁడు వనితలన్ వృద్ధులన్ బాలురన్ మా
నవపాలాంచద్భుజాఖండనచణగుణనందత్కుఠారోగ్రధారన్.

గీ. అట్టి జామదగ్న్యుఁడు స్వవీర్యమున భూమి
భారమునుడించి, నృపకులాన్వయముఁ ద్రుంచి,
కోపపావకు నాపయినాపడంచి!
తపముబలిమిని బరమశాంతతవహించె.

అలాగుననే యితండును గర్తవ్యమును దెలిపి యిప్పుడు పరమోపశమనిష్ఠుఁడయి యున్నవాఁడు.

గీ. పుడమిమైని వివేకంబు మోహజయముఁ
బడయునట్లుగఁ గర్తుని వడిజయించి
యాప్రబోధునకుంబలె నభ్యుదయము
నితఁడు శ్రీకీర్తివర్మభూపతికి నొసఁగె.

[తెరలో]

ఓరీ! పాపీ! నటాధమా! ఏమీ? నాదేహములోఁ బ్రాణములుండఁగానే మాస్వామియయిన మహామోహునకు వివేకునివలనఁ బరాజయము నుదాహరించుచున్నావు!

సూత్ర—(తొట్రుపాటుతోఁజూచి) ఓసీ! [illegible],

చ. మదనుఁడువచ్చెనిచ్చటికి నా[illegible]లపినకుచద్వయంబు పే
రెద ఘటియించుచున్ రతిరహిన్ బులకాంచితబాహువల్లులన్
గదిసి కవుంగిటంబొదువఁగా, మదఘూర్ణితనేత్రపద్ముఁడై
యదె నయనాభిరామసుభగాకృతి లోకము మోహపెట్టుచున్.

అతఁడు ఈ మాటలవలనఁబుట్టిన క్రోధము మూర్తీభవించివచ్చినట్లు కనఁబడుచున్నాఁడు. ఇక్కడనుండి మనమతనిని విడిచి పారిపోవుటయే శ్రేయము.

(ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన

—:o:—

[వెనుకఁ జెప్పినరీతిని కాముఁడును, రతీదేవియుఁ బ్రవేశించుచున్నారు.]

కాము—(కోపముతో) ఓరీ! పాపీ! నటాధమా! ఏమీ! నాబొందిలోఁ బ్రాణములుండఁగానే మాస్వామియైన మహామోహునకు వివేకునివలనఁ బరాజయము నుదాహరించుచున్నావు! ఛీ! భరతాధమా!

గీ. పృథివి నిందీవరాక్షుల దృష్టివిశిఖ
సంతతులు పర్వకుండెడు నంతదాక
మహితవిద్వాంసులకునైన మనసులందు
శాస్త్రజన్యవివేకంబు సంభవిల్లు.

ఉ. సుందరమందిరంబులును, సోయగపుం జవరాండ్రు, షట్పదా
మందరవోల్లసల్లతలు, మల్లెలతావుల నొప్పుగాడ్పులున్,
జందురుఁడున్న రేలు, నెటనాకు నమోఘబలంబులౌట గా
ల్పొందఁగ, నవ్వివేకుఁ డెటులుండుఁ? బ్రబోధుఁడు నెట్లు పుట్టెడున్?

రతి—ఓప్రాణేశ్వరా! మహామోహ మహారాజుగారి శత్రువయిన వివేకుఁడు సామాన్యుఁడు కాఁడని తలఁచుచున్నాను.

కాము—ఓప్రియురాలా! స్త్రీస్వభావముచేత వచ్చిన పిరికితనము బయలఁబడునట్లుగా, నీవావివేకున కేల భయపడెదవు? చూడు.

క. శరములు విల్లును నాకో
సరసిజముఖి! పూవులైన, క్షణమున నసురా
సురమగు సర్వజగంబును
దెరలక నాయాజ్ఞమీటి ధృతినిల్చెడునే?

చ. సురపతి జారతన్ మునుమిన్న యహల్యను, బ్రహ్మదేవుఁడున్
వరతనయన్ వరించె, గురుపత్నిని గూడి రమించెఁ జంద్రుఁడున్;
బరుఁడిఁకఁ గానిమాగళమును బట్టనివాఁడెవఁ డస్మదాజ్ఞచే?
నరయ మహావిమచ్చరములట్లు భ్రమింపఁగఁజేయు లోకమున్?

రతి—ఓ ప్రాణేశ్వరా! అదియంతయు సత్యమే కాని, శత్రుఁడు సహాయసంప

న్నాఁడు గనుక శంకింపవలసియున్నది. యమనియమ ప్రముఖులయిన యతని మంత్రులు మహాబలవంతులని వినుచున్నాను.

కాము—ఓప్రియురాలా! నీవొక్కబలహీనుఁడయిన యావివేక మహారాజు యొక్కయమాటి మంత్రులనే తలఁచుచు నిలుచుచున్నావుకాని మమ్ము విచారింపకున్నావు. మేము పూనికతోఁ దారసించినంతమాత్రముచేతనే వారందఱును నిమిషములోఁ జెల్లాచెదరగుదురుసుమా!

గీ. ఇచటి కోత్రిమునియెదుర సహింపరెంత?
బ్రహ్మతత్వాదులెంత నాపజ్జఁ జూడ?
వినుము సత్యాంబు వస్త్రయుఁడు నపరిగ్రి
హంబు నెంతవా రాలోభునొద్దఁ జెప్రుమ.

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధులు నిర్వికారచిత్తులకడనేకాని యుండదుగాన వారిని సులభముగానే నశింపఁ జేయవచ్చును. అంతేకాక వారిపాలిటి మృత్యుదేవతలైన స్త్రీలును నాకధీనురాండ్రయి మెలఁగుచున్నారు.

ఉ. వారివిలోకనంబులును వారిసుభాషణముల్ విలాసమున్
వారల కౌఁగిలింతలును వారలహాసముఁ గ్రీడలేలి? య
వ్వారలనామసంస్మరణభాగ్యము చాలు హృదంతరంబులం
దారయ నిర్వికారులకునైన వికారము పుట్టఁజేయఁగన్.

విశేషించి వీరు మనప్రభువారి యాప్తులయిన మద, మాత్సర్య, దంభాదులకు లోఁబడినవారయి మనరాజుగారి మంత్రియైన యధర్మునినే యాశ్రయింతురు.

రతి—ఓ హృదయేశ్వరా! మీకును శమ దమ వివేక ప్రభృతులకును జన్మస్థల మొక్కటియేయని విన్నదానను.

కాము—ఓహో! ప్రియురాలా! ఒక్కజన్మస్థలమే యేకమని చెప్పనేల? మాకు జనకుఁడును నొక్కఁడేసుమా! ఎట్లన—

చ. ఈశ్వరసంగమంబునను నెంతయుఁ దొల్తను మాయయందు నీ
విశ్వములో మనస్సనెడు విశ్రుతుఁడౌ సుతుఁ డుద్భవిల్లె; నా
యీశ్వరమూర్తియే మొదట నెల్లజగమ్ములుఁ జేసి మీఁదటన్
శాశ్వతకర్త యయ్యెను బొసంగఁ గులంబులుమావి రెంటికిన్.

అతనికిఁ బ్రవృత్తియు, నివృత్తియు, నని యిద్దఱు ధర్మపత్నులుగలరు. వారిలోఁ బ్రవృత్తి వలన మహామోహుఁడు మూలపురుషుఁడుగాఁగల మావంశము పుట్టినది. నివృత్తి వలన వివేకుఁడు మూలపురుషుఁడుగాఁగల యారెండవవంశము పుట్టినది.

రతి—ఓప్రాణనాయకా! అట్లయిన సహోదరులయ్యును మీకు మోహవివేకులకిట్టి పరస్పరవిరోధ మేలకో?

కామ—మ. ఇల నేకామిషసంభవత్వముననే యెందున్ మహావైరముల్
పెలుచన్సర్ధులు సన్నదమ్ములకుఁ ; బృథ్వీనిమిత్తరోయీగతుల్
కలుగన్ లేదె జనక్షయంబయిన సంగ్రామంబు మున్నీమహీ
స్థలిపైఁ బాండవకౌరవోత్తములకున్ ధాత్రీనిమిత్తంబునన్?

ఈజగత్తు సర్వమును మాపితృార్జితము. జనకునకు మాయందుఁ బక్షముగుటచేత జగత్తంతయు మే మాక్రమించుకొనఁగా, నిలువలేక యథాయథమైన తనవారితో వివేకుఁ డందందుఁ దిరుగుచు నెక్కడనో యడఁగియున్నాఁడు. ఇప్పుడా పాపాత్ములందఱు చేతఁ దండ్రిని మమ్మునుగూడ నిర్మూలముచేయుట కుద్యోగించుకొనియున్నారు.

రతి—పాపము శాంతించునుగాక! పాపము శాంతించునుగాక! ఓప్రాణేశ్వరా! విద్వేషమాత్రముచేతనే వారిప్పుడీపాపవ్యవసాయమునకుఁ బూనినారా? లేకయిప్పుడు వారాలోచించినయుపాయ మేదియైనఁగలదా?

కామ—దీనికిఁ గొంచెము గూఢకారణమున్నది.

రతి—ఓప్రాణేశ్వరా! అది నాకేల చెప్పవు?

కామ—నీవు స్త్రీస్వభావముచేతఁ బిఱికిదానవని నీకాపాపాత్ముల దారుణ ప్రయత్నమును జెప్పఁజాలకున్నాను.

రతి—ప్రాణనాథా అదియెటువంటిది?

కామ—ఓప్రియురాలా! భయపడఁబోకుము. వారివి కేవల హతాశులయినవారి కోరికలేసుమా! ఇప్పుడు కాళికాశక్తితో సమానురాలయిన విద్య యనురాక్షసి యొక్కతె మనవంశమునందుఁ బుట్టునని లోకప్రవాద మొకటి పుట్టినది.

రతి—(భయముతో) ఏమిగతి? మనకులమునందు రాక్షసి యెట్లుపుట్టునాయని నాహృదయము కంపమెత్తుచున్నది.

కామ—ప్రియురాలా! జడియకుము జడియకుము. ఇది వట్టి కింవదంతియేసుమా!

రతి—తరువాత నారాక్షసి చేయఁగల పనియేమి?

కామ—ప్రియురాలా! బ్రహ్మదేవునిభార్య సరస్వతియనియొకతె యున్నది కదా! ఆమె యీప్రకారము చెప్పినదఁట.

స్రగ్ధర. సంగంబుల్ లేని యాయీశ్వరునివలన సంసర్గముల్ లేకయే లీ
లం గాంచెన్ భార్యమాయాలలన మనసనన్ శ్లాఘ్యపుత్రున్ జగంబుల్
పొంగారన్; వీరివంశంబునను బొడమెడున్ బుత్రియున్విద్యనాఁగన్;
మ్రింగుం దద్విద్య తండ్రిన్ బ్రియజననిని భ్రాతృవ్రజంబున్ గులంబున్.

రతి — (భయోత్కంపముతో) ఓప్రాణవల్లభా! రక్షింపుము. రక్షింపుము.
(అని భర్తను గౌఁగిలించుకొనుచున్నది.)

కామ — (స్పర్శసుఖమనుభవించినవాఁడై)

చ. పులకలు గూడఁ, జూపులను బోల్పుగఁ దారకలాడఁ, బైపయిన్
పలుచనుచన్నయంబు భయభావమునన్ వడఁకాడఁ, గింకలా
పలి చిఱుపాటపాడ, భుజములు నీరజాక్షి కౌఁగిటన్
జెలువుగఁజేర్చి సొంపలరఁ జేసి, నను న్వివశాత్ముఁజేసెడున్.

(గాఢాలింగనము చేసికొని ప్రకాశముగా) ప్రియురాలా! బెదరకు బెదరకు. మేము జీవించియున్నంతవరకును విద్యయెక్కడఁబుట్టును?

రతి — ఆరాక్షసి పుట్టుట మా ప్రతిపక్షమునకు సమ్మతమా యేమి?

కామ — అవును సమ్మతమే. ఆ విద్య వివేకున కుపనిషద్దేవియందుఁ బ్రబోధచంద్రుఁడను సోదరునితోడఁగూడఁ బుట్టఁబోవుచున్నది. శమదమాదులందఱునందులకు మహాప్రయత్నము చేయుచున్నారు.

రతి — ఓహృదయేశ్వరా! ఆత్మవినాశహేతు వయిన విద్యయొక్కయుత్పత్తికా దుర్వినీతు లెట్లు సంతోషించుచున్నారు?

కామ — ఓప్రియురాలా! కులక్షయప్రవృత్తులయియున్న పాపకర్ములు ప్రత్యపాయము నెట్లుగణింతురు? చూడుము.

చ. అరయ స్వభావదుష్టకుటిలాత్ములు సంభవ మెల్లయప్పుడున్
గరము వినాశహేతువగుఁ గాతమయుం దముఁ గన్నవారికిన్?
ధరణిని ధూమసంచయము తా నలమేఘపదంబు నొంది స
త్వరముగ నగ్నినార్చి తరువాతను దనును నాశమొందదే?

[తెరలో]

ఆ! పాపీ! దురాత్మా, ఏమిరా! పాపకర్ములమని మమ్మాక్షేపించుచున్నావు! ఔరా!

గీ. "గర్వితుండైన, దుర్మార్గగామియైనఁ,
దా నొకింత కార్యాకార్యదక్షబుద్ధి
కానివాఁడైన, గురు నేని కార్యమెంచి
వసుధలోపలఁద్యజియింపవలయుఁ జుమ్మ."

అను పౌరాణికగాథను బురాణవేత్త లుదాహరించియున్నారు. అదిగాక యీ మా జనకుఁడే యహంకారునితోఁ జేరి తన తండ్రి యయిన జగత్పితను బంధించియున్నాఁడు. అతనిని మోహాదులుకూడ దృఢపాశబద్ధుని జేసియున్నారు.

కామ — ఓప్రియురాలా, అది మాకులవృద్ధుఁడయిన వివేకుఁడు భార్యయగు

మతిదేవితోఁగూడ నిక్కడకే వచ్చుచున్నాఁడు.

మ. వనితా! చూడుము చిక్కు మానధనుఁ డావంక న్వివేకుండు తె
ల్వొని గన్పట్టెడుఁ గాంతి సొల్పడి, కడున్ స్వేచ్ఛానుసంచారులౌ
ఘనరాగాదులచేఁ గలంగినమతిష్మత్భృత్యవర్గంబుఁ గూడి, కా
ఱ్ఱొకను పెస్సంచునఁ గాంచివానినశకాంతుంబోలి భీతాత్ముఁడై.

ఇఁక మనమిక్కడ నిలువఁగూడదు. (అని నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

[అప్పుడు వివేకమహారాజును, మతిదేవియుఁ, బ్రవేశించుచున్నారు.]

వివే—(ఆలోచించి) ఓప్రియురాలా! దుర్వినీతుఁడయినయాబ్రహ్మచారియొక్క గర్వయుక్తమయిన మాటలు నీవు విన్నావుగదా? వీఁడు పాపాత్ములమని మనలనే యాక్షేపించుచున్నాఁడు!

మతి—ప్రాణేశ్వరా! లోకులు తమదోషముల నేల యెఱుఁగఁజాలరు?

వివే—ప్రియురాలా! చూడు.

శా. ఆహా! పావనుల న్నిరంజనుని జ్ఞానానందు నయ్యీశ్వరున్
మోహాంభోనిధిలోఁ జిరంబుగఁ గరంబు న్ముంచి బంధించి గా
ఢాహంకారపరుల్ దురాత్మకులు నాయాదుర్మదాదుల్ మహో
త్సాహంబొప్పఁగ నీశు దీనదశ నొందంజేసి రత్యంతమున్.

అట్టివారు పుణ్యాత్ములఁట! ఆదురాత్ములచేతఁ బరాభవింపఁబడినయీశ్వరునివిముక్తుని జేయుటకయి ప్రవర్తించుచున్నమనమేమో పాపకారులమఁట!

మతి—ఓప్రాణేశ్వరా! పరమేశ్వరుఁడు సహజానందసుందరస్వభావుఁడనియు నిత్యప్రకాశుఁడనియు సకలభువనప్రభుఁడనియు వినుచుందుము. అట్టివాఁడేల యీదుర్వినీతులచే బంధింపఁబడి మహామోహసాగరమునందు మునిఁగిపోయినాఁడు?

వివే—ఓప్రియురాలా!

సీ. సతతమహోన్నతధృతిమంతుఁడయ్యును సదమలసంపూర్ణశాంతుఁడయ్యుఁ
బరిబలతరైశ్వర్యభాసమానుండయ్యు సుహితసంతతనీతిమంతుఁడయ్యు
నసమానఘననిశ్చలాంతఃకరణుఁడయ్యు సమయానుగుణ ధీవిశాలుఁడయ్యుఁ
దరుణులమాయలఁ దగులొందిపురుషుండు త్యజియింపఁడే తనధైర్యగరిమ?
నట్లె యీమహాపురుషుండు నరయ నిపుడు
వఱలుమాయామహాదేవివలలఁ దగిలి

చిరతరానూన సంబంధ గరిమకతన
దన్నుఁడా సిలుంగఁగఁ జాలకున్నవాఁడు.

మతి—ఓప్రాణేశ్వరా, అట్లు సంభవింపదు. సహస్రకిరణుఁడైన సూర్యుఁడంధకారరేఖచేతఁ గప్పఁబడుట సంభవించునేని, అప్పుడు దేదీప్యమానప్రకాశసాగరుఁడైన యాదేవుఁడును మాయచేత నడఁగియుండుట తటస్థింపవచ్చును.

వివే—ఓప్రియురాలా! ఆమెజాడ యిట్టిదని యూహించుట మనకు శక్యము కాదు. వారకాంతవలెనే యామాయాదేవి యసత్యములయిన భావములను గనఁబఱచుచుఁ దా నాపరమపురుషుని వంచించుచున్నది. చూడు చూడు.

చ. స్ఫటికముభంగి స్వచ్ఛరుచి భాసిలుదేవు స్వయంప్రకాశునిన్
గటకట! యల్పురాలయి వికారవిధేయునిఁ జేసె మాయ; ప్రా
కటమగు దానిసంగతిని కాంతినొకింతయుఁ గోలుపోఁ డతం
డటులయియున్, ఘటించెడును నాతనికామె యధీరతం గడున్.

మతి—దుర్విదగ్ధురాలయిన యామె యేకారణముచేత నుదారచరితుఁడయిన యామహామహుని వంచించుచున్నది?

వివే—ప్రయోజనమును గాని కారణమును గాని విచారించి మాయ వర్తించుచుంట లేదు. స్త్రీపిశాచముల కది స్వభావమే. చూడు.

చ. నరులదయార్ద్ర కోమలమనంబులు లోఁగొని వామలోచనల్
సరగున నేమిచేయుంటకుఁ జాలరు వారు ధరాతలంబునన్?
పురుషులమోహపెట్టుదురు, బుద్ధిగలంతురు, విషాదపెట్టుదుర్.
మరి వరపింతు, రాసలఁ గరంతురు, చేయుదు రాత్మదాసులన్.

మఱియొక కారణముఁగూడ గలదు.

మతి—ప్రాణేశ్వరా! అదియేది?

వివే—దురాచారురాలయిన యామె "నేనిప్పుడు యౌవనముపోయి యేండ్లు చెల్లినదాననయి యున్నాను. ఇతఁడును బురాణపురుషుఁడు; స్వభావముచేత నేవిషయసుఖ విముఖుఁడు. కాఁబట్టి నాతనయుని నే పరమేశ్వరపదమునందు నిలిపెదను." అని యాలోచించినది. తల్లియభిప్రాయము తెలిసి భేదమేమియు లేక యామె నేపోలి మనస్సును నవద్వారములు గలపురములను నిర్మించెను.

గీ. ఒక్కఁడయ్యును వహించి పెక్కురూపు
లలశరీరపురంబుల నతఁడు చొచ్చి,
స్ఫటికమణిఁబోలి యాత్మచేష్టలను దాను
వానివానికిఁ దగ నలవఱ్చుకొనియె.

మతి—(అలోచించి) ఓప్రాణేశ్వరా! తల్లియెటువంటిదో పుత్రుఁడునటువంటి వాఁడే పుట్టునుగదా!

వివే—అప్పుడు మనస్సుయొక్క జ్యేష్ఠపుత్రుఁడును దనమున్మత్తునిఁ జేయునయిన యహంకారుఁడువచ్చి తన్నుఁ గౌఁగిలించుకొనఁగాఁ బరమాత్ముఁడు—

చ. భ్రమసి, యవిద్యచేఁ గొనిదురంబడి, యీశ్వరుఁ డామనస్సుచే
యు మహితకల్పనం బగిలి, 'యీభవమందితి; వీరు నాపితల్;
విమతులుఁ బుత్రమిత్రులును వీరె; కులంబు బలంబు విద్యదా
వ్యయమిదె; భార్య యీమెయని స్వప్నములీగతి పెక్కులొందెడున్.

మతి—ఓప్రాణేశ్వరా! ఈప్రకారముగా నతిదీర్ఘతరమయిన నిద్రచేతఁ బ్రబోధము చెందియున్న పరమేశ్వరునియందుఁ బ్రబోధ సంభవ మెట్లు గలుగును?

వివే—(లజ్జతో నధోముఖుఁడయి యున్నాఁడు)

మతి—ప్రాణేశ్వరా! గురుతరలజ్జాభరముచేత శిరస్సువంచుకొని యూరకున్నారేమి?

వివే—ప్రియురాలా! స్త్రీలహృదయములు తఱచుగా నీర్ష్యను బొందును. అందుచేత నేను సాపరాధుఁడ నగుదునుగదా యని శంకించుచున్నాను.

మతి—ప్రాణేశ్వరా! అన్యాశ గనిన స్త్రీమాత్రమే తనకనరక్షుఁడయి ధర్మార్జనవ్యాపారమునందుఁ దగిలియున్న భర్తయొక్క మనోభీష్టములకు విఘ్నములు చేయుదురు.

వివే—ఓ, ప్రియురాలా!

శా. ఉగ్రోద్యద్వ్రతహోత్రయా నుపనిషద్యోషిన్మణీయోగ మ్మ
య్యగ్రశ్లాఘ్యల శాంతిముఖ్యల సుసాహాయ్యస్థి నాకబ్బినన్,
జాగ్రత్తన్ క్షణకాలమీవు విషయేచ్ఛల్ మాని వర్తించినన్,
జాగ్రత్స్వప్నసుషుప్తిధామవిరతిన్ గల్గుం బ్రబోధుండిలన్.

మతి—ఓప్రాణవల్లభా! అహంకారాభిమానియయినను గులప్రభువగు బంధమోక్షము కలిగెనేపక్షమున, అప్పుడు దేవరవారి కామెతోడి నిత్యానుబంధము కలుగునుగాక యనియే నాకోరిక.

వివే—అలాగున నయినపక్షమున, నామనోరథములచిరముగాఁ బ్రసన్నములును సిద్ధములు నగునట్టే. అట్లెకదా—

సీ. జగములకాదియు శాశ్వతుండునుఁ బ్రభువునై వెలుఁగొందు మహానుభావు
బహువిధంబులఁ దాము భాగించి, దేహనివేశంబులందుఁ బ్రవేశపెట్టి,

బద్ధునిగాఁ జేసి, పరమ మృత్యుపదంబు ప్రాపింపకుండఁగఁ బదిలపఱిచి,
యహహా బ్రహ్మరుద్రోపములైన యవ్వారికి మరణాంతికంబయి మఱియు శాస్త్ర
విహితమైన ప్రాయశ్చిత్తవిధిని నేను
మహితవిజ్ఞాన మహిమచే మహినొనర్చి,
మరలస్థాపింపవాఁడఁ బోఁ స్థిరముగాను
బూని బ్రహ్మలోకభావంబుఁ బుడమిమీఁద.

అట్టగునుగాక! ప్రస్తుతకార్యసిద్ధికొఱకుఁ బ్రబోధోత్పత్తి నిమిత్తము శమాదులను సమకూర్తము.

(ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

## ద్వితీయాంకము.

[అంతట దంభుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

దంభు— "వత్సా! దంభా! అమాత్యసహితుఁడయి వివేకుఁడు ప్రబోధోదయార్థము గా శమదమాదుల నాయాతీర్థములకుఁ బంపియున్నాఁడని విన్నాఁడను. ఆసన్నమగుచున్నమన యీకులక్షయమును మాన్పుటకయి మీరు శ్రద్ధవహించి ప్రతిక్రియ చేయవలెను. భూమండలములోఁ బరమముక్తిక్షేత్రమయి వారణాశీనగరమున్నది. నీవందుఁ బోయి నాలుగాశ్రమములవారియొక్కయు మోక్షకార్యవిఘ్నమునిమిత్త మతిప్రయత్నము చేయవలెను." అని మహామోహ మహారాజుగారు నాకాజ్ఞాపించియున్నారు. కాఁబట్టి నా విశ్వాసులయినవారితో నిండియున్న యీవారణాశీపురమునందు నేనిప్పుడుమా ప్రభువువారు సెలవిచ్చినట్లుగా వారియాజ్ఞలను నిర్వహించితిని. ఇప్పుడిక్కడ నాయాశ్రితులు (దాంభికులు)

చ. గణికలయిండ్లఁ గంపాపవుకాంతల యాననసీధు వానుచున్,
బ్రణుతిరతోత్సవంబులును రాత్రులు వెన్నెలలోనఁ బుచ్చి, బ్రా
హ్మణులమటంచు దీక్షితులమంచుఁ దపస్వులమంచుఁ బండితా
గ్రణులమటంచు ధూర్తులు జగంబును మోసమొనర్తు రెంతయున్.

(చూచి) భాగీరథినిదాటి యిప్పుడీవంకనే వచ్చుచున్నాఁడు. ఈపాంథుఁ డెవఁడయి యుండును?

గీ. ఒకట నభిమానమున మండుచున్నయట్లు,
మించి లోకత్రయంబును మ్రింగునట్లు,

పృథులవాగ్జాలమున బెదరించునట్లు,
ప్రశ్నచే నవ్వునట్లుఁ, గన్పడెను నితఁడు.

ఇతఁడు దక్షిణరాఢాదేశమునుండి వచ్చియుండునని నేనూహించెదను. కాఁబట్టి నేనితని వలనఁ బూజ్యుఁడయిన యహంకారుని వృత్తాంతమును దెలిసికొనెదను.

[అప్పుడు పయిని చెప్పినట్లహంకారుఁడు ప్రవేశించుచున్నాఁడు]

అహం—ఓహో! ఈజగత్తంతయు మూర్ఖమయ మయియున్నది. ఎట్లన—

చ. గురుమతము న్వినంగనరు; గోప్యకుమారిల శాస్త్రరీతిఁగా
నరు; విన రాప్రభాకరుఁడొనర్చినబోధ; యుఁకేల దేవతా
గురుకథ? శేషభాగ్యమునుగోరరు; సూక్ష్మపదార్థతత్వముల్
నరపశువుల్ గ్రహింపరు; తలంపరు పాశుపతంబు స్వప్నమై.

(చూచి) వీరర్థజ్ఞానశూన్యులు; కేవలస్వాధ్యాయపరులు; వేదములను నీటఁ గలుపుచున్నారు. (మరలి మఱియొక చోటికి నడచి) వీరుభిక్షుకులకొరకే యతివేషమునుఁ గ్రహించినారు; శిరోముండనములు చేసికొన్న యీపండితంమన్యులు వేదాంతశాస్త్రము పాఠముచేయుచున్నారు. (నవ్వి)—

గీ. మహిని బ్రత్యక్షముఖ్యప్రమాణసిద్ధ
ఘనవిరుద్ధార్థములు వీరె జనములకును
బోధచేయుచునుండంగఁ, బుడమిమీఁద
బౌద్ధవాదులకడఁ గలపాపమేమి?

ఇట్టివీరి సంభాషణలు విన్నను మహాపాతకము సంభవించును. (మరలమఱియొకచోటికి నడచి) వీరు కష్టపడి తర్కమతము నభ్యసించిన శైవపాశుపతాదులు. ఈపాషండులు కేవల పశువులే. వీరితో సంభాషించినవారు సహితము నరకములపాలగుదురు. అందుచేత వీరిని దృష్టిపథమునుండి దూరముగాఁ బరిహరింపవలయును. (మరలమఱియొక చోటికి నడచి)—

ఉ. అల్లదె గంగయొడ్డు శిలలందుఁ గుశాస్తరణోపవిష్టులై,
యల్లన దర్భముష్టియుతహస్తము లొప్పఁగఁ, బూజపెట్టెల
ల్లల్లన నిల్పి, పూసలెగయం గొనవ్రేళుల నక్షమాలికల్
త్రిల్లుగఁ ద్రిప్పుచున్, ధనికవిత్తములన్ హరియింతురి దాంభికుల్.

(మరల మఱియొకచోటికి నడచి) వీరు త్రిదండివేషములచేత జీవనముచేసెదరు ద్వైతాద్వైతమార్గపరిభ్రష్టులు. (మరలవేఱొకచోటికి నడచిచూచి). ఓహో! ద్వారసమీపమునందు నాటిన నిడుదలగు వెదురుగడలకుఁ గట్టియున్న తెల్లని సూక్ష్మవస్త్రసహస్ర

ములు పచ్చని దాండవమాడుచుండఁగా, క్రిందనందందుఁ గృష్ణాజినములును సన్నకడ్డు
ను యజ్ఞపాత్రములును జపమాలములును ఆరోళ్ళును రోకళ్ళును ప్రకాశింపఁగా, నిరంత
రహుతాజ్యవాసనతో నిండిన ధూమముచేత గగనమండల మంతయు నల్లపడఁగా గం
గా సమీపమునందుఁ బ్రకాశించుచున్న యీయాశ్రమపద మెవ్వరిదయి యుండును? ఇది
నిశ్చయముగా నెవ్వరిదో యొక దొడ్డ గృహస్థుని గృహమై యుండును. కానిమ్ము. అతిపవి
త్రమయిన యిది నేను రెండుమూడు దినములు వాసము చేయుటకు యోగ్యమయినదిగాఁగ
నపడుచున్నది. అని పరివేశించి చూచి అహా!

చ. ఉదరమునన్ భుజంబులను నూరువులన్ గళమందు ఱొమ్మునన్
బెదవులఁ జెక్కులన్ నుదుట వీపున గర్ణములందు జానులన్
బదునుగ బొట్లుపెట్టి, కటిఁ బాణులఁ గణ్ఠములందు జొట్టుగం
దముమటంగ దిద్దుకొంచి, యితఁడొప్పెడు దంభమురూప మొందెనాన్.

మంచిది. నేనతని సమీపమునకుఁబోయెదను. (సమీపమునకుఁబోయి) నీకుశుభమగును గాక!

దంభు—(హుంకారముచేత నాతని నదలించుచున్నాఁడు.)

వటుఁడు—(ప్రవేశించి తొట్రుపాటుతో) ఓ బ్రాహ్మణుఁడా! దూరముగా నిలుచుండుము. పాదప్రక్షాళనము చేయక యీయాశ్రమపదమును ద్రొక్కఁగూడదు.

అహం—అయ్యో! నే నిక్కడనో పాపతుచ్ఛ దేశమునకు వచ్చినాఁడను. ఇక్కడ శ్రోత్రియులయిన యతిసులను గృహస్థులాసన పాద్యాదులచేతనయిన నాదుర్కొనకున్నారు.

దంభు—(చేసైగచేత నూరడించుచున్నాఁడు.)

వటు—దూరదేశమునుండివచ్చిన మీకులశీలాదికమును జక్కఁగా విచారింపుమని మాగురువులవారాజ్ఞాపించుచున్నారు.

అహం—ఏమీ! ఇప్పుడు మాకులశీలాదికమును గూడఁ బరీక్షింపవలయునుగా? వినుము—

చ. ఉత్తమమయుర్వి గౌడమహి; యుత్తమమందును రాధికాపురం;
బుత్తమమందు శ్రేష్ఠికుల; ముత్తముఁ డందును నాదుతండ్రి; స
ర్వోత్తము లెన్నఁ దత్తనుజు; లుత్తముఁడం గడు నేను వారిలో
నుత్తమబుద్ధిధైర్య వినయోరువివేక సుశీలతాదులన్.

దంభు—(వటునివంకఁ జూచుచున్నాఁడు.)

వటు—(తామ్రకలశమును బట్టుకొనివచ్చి) దేవా! పాదశౌచమును జేసికొండు

అహం—(తనలో) కానిమ్ము. ఇట్లు చేసికొనుటవలన దోషమేమున్నది? (అలాగునఁజేసి దాపునకు వచ్చుచున్నాఁడు.)

దంభు—(పంక్తికొలఁదికి) నీవు దూరముగా నిలుచుండుము. గాలితోఁగలిసి చెమటబిందువులు మామీఁదికివచ్చును.

అహం—ఓహో! ఈబ్రాహ్మణ్య మపూర్వమయినదిగానున్నదే!

వటు—ఓబ్రాహ్మణా? అందుకు సందేహమేమి? వీరిసన్నిధిని—

గీ. పూజ్యపాదాబ్జయుగళంబు ముట్టుకొనక,
భక్తిఁ బీఠాంతభూతలభాగమునకె
స్వీయచూడామణిమరీచివితతిచేత
నృపతివరులు నీరాజనం బిడుదు రెపుడు.

అహం—(తనలో) ఈదేశము కేవలదాంభికుల కనుకూలమయినది. కానిమ్ము. ఈపీఠముమీఁద గూరుచుండెదను. (అనికూరుచుండఁ బోవుచున్నాఁడు.)

వటు—ఆరాధ్యపాదులవారి యీపీఠము నన్యులాక్రమింపఁగూడదు.

అహం—ఓరిపాపాత్ముఁడా! దక్షిణరాఢాదేశమున ప్రసిద్ధులయినమావంటి పరిశుద్ధులుసహితము మీపీఠము నెక్కఁదగరా? ఓరిమూర్ఖా! మాకులశీలములు వినుము—

ఉ. మాత మహాకులీన ; మఱి మత్సతి శ్రోత్రియపుత్రి ; యొకటనేఁ
బూతుఁడఁదండ్రికంటె; విను పూర్వము మత్సతియన్న మిత్రుస
న్మాతులపుత్రిమీఁద నణుమాత్ర మబద్ధపునింద రా, నప
ఖ్యాతపుబాంధవం బని పరిత్యాగంగనఁ బోనిడి నైతి శుద్ధుఁడన్.

దంభు—ఓబ్రాహ్మణా! అదియంతయు నట్లేయయియుండును. అయినను నీకో మావృత్తాంతము తెలియదు.

చ. మును పాకసా బ్రహ్మపురముం గనివచ్చుట కేను బోవఁగా,
మునివరులాత్మపీఠచయముం డిగి రెల్లరు నన్నుఁజూచి; యా
వనజభవుండు నన్నుఁ బ్రియభాషలఁదేటిచి, శుద్ధిగాఁగ ది
గ్గన నుపవిష్టుఁజేసె నవగోమయలిప్తనిజోరుపీఠికన్.

అహం—(తనలో) ఆహా! ఏమి యీదాంభికబ్రాహ్మణుని యత్యుక్తి! (ఆలోచించి) ఇతఁడొకవేళ దంభుఁడే యేమో? అయినంగానిమ్ము. (కోపముతో బిగ్గరగా) ఓరీ! నీవేలగర్వపడెదవు?

చ. శతమఖుఁ డెంతవాఁడు? మఱి సారసగర్భుఁ డనంగ నెంత ? యీ
క్షితిపయి నేమిలెక్క మునిసింహులు? లెఱుంగవు నీవుమత్ప

స్తితమహిమంబు; వాసవశతంబును బ్రహ్మశతంబు మానిరా
ట్పాశమును గూలలేదె వినఁజన్ గతిగానక నేను జూడఁగన్.

దంభు—(చూచి సంతోషముతో) ఓహో! అయ్యా! మీరు నాపితామహులైన యహంకారులు దేవా! లోభుని యాత్మజుఁడ నయినదంభుఁడను నేనుమీకు నమస్కారము చేయుచున్నాను.

అహం—వత్సా! దీర్ఘాయుష్మంతుఁడవుకమ్ము. నేను ద్వాపరాంతమునందుఁజూచినప్పుడు నీవుబాలుఁడవు. చిరకాలమెడఁబాసియుంటచేతను వార్ధక్యగ్రస్తుఁడనగుటచేతను నిన్నిప్పుడుతిన్నఁగా గుఱుతుపట్టలేక పోయినాఁడను. మఱి నీకుమారుఁడయిన యాసత్యునకుఁ గుశలమా?

దంభు—అతఁడు క్షేమముతోనున్నాఁడు. అతఁడును మహామోహమహారాజుగారి యాజ్ఞ ననువర్తించుచు నిక్కడనే యున్నాఁడు. అతనిని విడిచి నేనొక్కముహూర్తకాలమయినను బ్రాణములు నిలుపఁగలుగుదునా?

అహం—నీతల్లిదండ్రులయిన తృష్ణయు లోభుఁడును గుశలులయియున్నారా?

దంభు—వారును నిక్కడనే యున్నారు. వారులేక నేను క్షణమయినను నిలువలేను. పూజ్యులయిన తమరిక్కడ కేపనిమీఁద దయచేసినారు?

అహం—వత్సా! వివేకునివలన మహామోహునకేమోయుపద్రవము కలుగనున్నదని విని యాతనివృత్తాంతమును దెలసికొనవలెనని వచ్చినాను.

దంభు—తమరాక మేలయినది. మహామోహమహారాజుగారిం ద్రలోకమునుండి నేటరేపట నిచ్చటికే వచ్చుచున్నారని విన్నాను. ఆయన యీవారణాసీ నగరమునే రాజధానిగాఁ జేసికొందురనియు నొకలోకప్రవాదము పుట్టినది.

అహం—సమస్తాత్మలయందును వాసముచేసెడుమహామోహుఁడీవారణాసియందుండఁగోరుటకుఁ గారణమేమి?

దంభు—మఱియేమున్నది? వివేకుని నడ్డగింపవలయుననియే.

గీ. శాశ్వతబ్రహ్మపురి కాశి, జన్మభూమి
యవని విద్యాప్రబోధోదయముల కరయఁ;
గులవినాశనవిధి కెత్తుకొన్న యావి
వేకుఁడిందుండఁ గోరెడు విమువ కొఱుడు.

అహం—(భయముతో) అట్లయినపక్షమున దీనికిఁ బ్రతీకార మవశ్యమైనదే.

ఎట్లనిన—

క. పురహరుఁడు హరుఁడు కరుణం
బరమపదజ్ఞాన శూన్యమానవతతి కి
ప్పురి భవభయహరతారక
మురవుగ నవసానవేళ నుపదేశించున్.

దంభ—అది సత్యమే. అయినను గామక్రోధాద్యభిభూతుల కది లభింపదు. దానినిబట్టియే తైర్థికులిట్లు చెప్పుచున్నారు—

క. విద్యా తపో యశస్సుల
హృద్యముగఁ గరంబు లంఘ్రు లెవయు నెవనిక
య్యాద్యుని శివుఁజేరునో యన
వద్యత నాతండె తీర్థఫలమును బొందున్.

[తెరలో]

ఓహో! జనులారా! ఇదె మహామోహమహారాజు గారు వచ్చుచున్నారు.

చ. స్ఫటికమణీవితర్దికలఁ జల్లుఁడు చందనగంధతోయముల్;
పటుగతి యంత్రమార్గములు పన్నుఁడు వారిగృహాంతరంబులన్;
స్ఫుటముగఁ గట్టుఁ డెల్లెడల భూరిలసన్మణితోరణావళుల్;
చిటుకున నింద్రచాపసమచిత్రపతాకల నెత్తుఁ డంతటన్.

దంభ—అయ్యా! మహారాజుగారు సమీపమునకు వచ్చినారు. కాఁబట్టి మీరాయన కెదురుగాఁబోయి గౌరవింపవలయును.

అహం—అలాగుననే చేయుదము. (ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రవేశకము.

—:o:—

[అప్పుడు మహామోహమహారాజు గారు మహావైభవముతోఁ బరివార సహితముగాఁ బ్రవేశించుచున్నారు.]

మహామోహుఁడు—(నవ్వి) ఓహో! మూఢులు నిరంకుశులుగాదా?

చ. కలదఁట! యాత్మయొకఁడఁట జగంబున దేహముకంటె వేఱుగా?
ఫలమది మీఁదగాంచునట, భద్రముగాఁ బరలోకమందహో!
వలవని యీగురాశయము నభ స్తరురాజము పూచి స్వాదుస
త్ఫలముల నిచ్చునన్న భ్రమవంటిది కాదె తలంచిచూడఁగన్?

ఇటువంటి స్వకపోలకల్పనము చేత లేనిపదార్థము నొకదానిని నిర్మించి దుష్పాండిత్యము గల ప్రబుద్ధులీప్రపంచమును వంచించుచున్నారు.

శా. ఆహా! లేనిపదార్థము న్నదని మిథ్యల్ పల్కునయ్యాస్తిక
ద్రోహుల్ నాస్తికులంచు దూష్యులనుచున్ దూషింతురి సత్యార్థ్యులన్
మహోత్కృష్టస్థితిఁ బంచభూతపరిణామంబౌను చైతన్య సం
దోహం; బెవ్వరు దేహభిన్నునిఁగ నెందుం జూచిరే జీవునిన్?

వీరు తమ్ముమాత్రమే కాక లోకమునంతను వంచించుచున్నారు.

మ. తనువుల్ వక్త్రిముఖాంగ సంచయముచేతన్ దుల్యముల్ కాఁగ, వే
ఱన నేలా కులముల్? పరాంగన యి దన్యార్థంబం బిడన్ భేదముల్
గనరా వింతయునాకు! హింస బరకాంతా స్వాపతేయాక్రమం
బును దోషంబని కల్పనల్ సలిపి రింపుల్ పుట్ట నిష్పౌరుషుల్.

(ఆలోచించి శ్లాఘనతో) ప్రత్యక్షమే ప్రమాణమగుటనుబట్టి సర్వవిధములచేతనులోకాయత శాస్త్రమే శాస్త్రము. "పృథివ్యాపస్తేజో వాయువులు తత్త్వములు; అర్థకామములు; పురుషార్థములు; భూతములే జ్ఞానజనకములు; పరలోకము లేదు; మృత్యువే మోక్షము" అని యీశాస్త్రమున నస్మదీయాభిప్రాయానుసారముగా వాచస్పతి రచియించి చార్వాకునికి సమర్పించెను. అతఁడు శిష్యోపశిష్యమార్గమున దానినిలోకమునవ్యాపింపఁజేసెను.

[అంతటఁ జార్వాకుఁడును శిష్యుఁడును బ్రవేశించుచున్నారు.]

చార్వా—వత్సా—నీ వెఱుఁగుదువు. దండనీతియే విద్య; దానిలోనంతర్భూతమయినదే వార్త. త్రివేదములును ధూర్తప్రలాపములు. చూడుము—

గీ. యజ్వలకు ద్రవ్యనాశ క్రియాదికంబు
వలన స్వర్గఫలంబది వచ్చునేని,
ధరణిలో దావవహ్ని దగ్ధంబులైన
పాదపంబులవలనను ఫలములొదవు.

మఱియును,

గీ. పుడమిలో యజ్ఞమునఁ జంపఁబడెడునట్టి
పశువునకు స్వర్గసౌఖ్యంబు వచ్చునేని,
యజ్ఞపశువునుగాఁ జేసి యజ్ఞకర్త
స్వర్గసుఖమందఁ దనతండ్రిఁ బనుపరాదె?

క. మరణము నొందిననరులకుఁ
గరమును శ్రాద్ధంబు తృప్తిగలిగించెడుచో
ధగ నాఱిన దీపంబున
కురుకాంతిని దైలదాన ముత్పాదించున్.

శిష్యు—ఆచార్యా! ఈప్రకారముగాఁ బురుషులకుఁ దినుటయుఁ ద్రాగుటయు నే పరమార్థములయినపక్షమున, తైర్థికులు సంసారసుఖమును విడిచియేల తామ ఘోరతరములయిన పరాకసాంతపనకృచ్ఛ్రకాలాదు లగుదుఃఖములచేత శ్రమపడుచున్నారు?

చార్వా—వంచకప్రణీతములయిన యాగములచే మోసపోయిన యీమూర్ఖుల కాశామోదకములచేతనే యిట్టితృప్తి కలుగుచున్నది. చూడు—

గీ. భుజనిపీడిత ఘనబాహుమూల భుగ్న
కుచయుగాభోగసంశోపగూహ మేడ?
భ్రష్టబుద్ధుల భిక్షోపవాసనియమ
సూర్యకరతాపమున దేహశోష మేడ?

శిష్యు—ఆచార్యా! దుఃఖమిశ్రితమయిన సంసారసుఖము పరిహరింపఁదగినదని యీవిధముగాఁ దైర్థికులు చెప్పుదురుగదా?

చార్వా—(నవ్వి) ఇది యీనరపశువులయొక్క దుర్బుద్ధివిలసనము.

చ. అవనిని దుఃఖమిశ్రితములౌటను నింద్రియజన్యసౌఖ్యముల్
తివిరి త్యజింపఁబోలు ననుధీరులు మూర్ఖులె కాతలంపఁగన్
జవిగల తెల్లబియ్యమున సారతరంబగు శాలిధాన్యముల్
దవులఁ ద్యజించు నెయ్యముకఁ దాల్చునటంచు వివేకి యెవ్వఁడున్?

మహామోహు—ఓహో! చిరకాలమునకుఁ బ్రామాణికములయిన వచనములు కర్ణసుఖమును గలిగించుచున్నవిగదా! (చూచి యానందముతో) ఇతఁడు నాప్రియసఖుఁడయిన చార్వాకుఁడా?

చార్వా—(చూచి) ఇతఁడు మహామోహమహారాజు. (సమీపమునకుఁబోయి) జయమగుఁగాక! జయమగుఁగాక! ఓమహారాజా! ఇదిగో చార్వాకుఁడు ప్రణామము చేయుచున్నాఁడు.

మహా—చార్వాకా! నీకు స్వాగతము. ఇక్కడఁ గూరుచుండుము.

చార్వా—(కూరుచుండి) ఇది కలియొక్క సాష్టాంగప్రణామము.

మహా—అచ్చటఁ గలి కవ్యాహతకుశలమా?

చార్వా—దేవరవారి ప్రసాదమువలన సర్వత్ర కుశలమే. అతఁడు కార్యశేషమును గూడఁ దీర్చి మఱి దేవరపాదములను సందర్శింపఁగోరుచున్నాఁడు.

చ. ఎవఁడు, మహత్తరంబయిన యేలికయాజ్ఞనుబూని దాని శా
త్రవహననంబున న్నెఱపి, తత్క్షణలబ్ధసుఖప్రసాదుఁడై,

యావిరళహాసపూర్ణహృదయంబున దర్శనమిచ్చు స్వామి పా
దవనజవందనం బిదె, నతం డతిధన్యుఁడు మర్త్యకోటిలోన్.

మహా— ఇప్పు డాకలి యేమేమి చేసియున్నాఁడు?

చార్వా—దేవా! చిత్తగింపుము—

చ. శ్రుతివిహితార్థమార్గము లుపేక్ష తొలంగి మహాజనుల్ యథే
ష్టతఁ జరియింపువారయిరి జంతునుగోరుగ నింకెంత లేక; యీ
గతికిని హేతు వాకలియె గాదు, మదీయబలంబుఁ గాదు; వి
శ్రుతముగఁ బౌరుషంబుఁ బెనుచుం బ్రభ మన్న నయే భటాళికిన్.

అక్కడ నుత్తరపథికులును బాహ్యాత్యులును వేదములనే త్యజించినప్పు డిఁక శమదమాదులకథ యేల? ఇతర స్థలములయందు సహితము వేదములు తఱుమిగా జీవికామాత్రఫలము లేయాయినవి.

గీ. అగ్నిహోత్రంబు, వేదత్రికంబు, మఱి త్రి
దండమును, దేహమున భస్మధారణంబుఁ,
బ్రజ్ఞయును బౌరుషము లేనివారలకును
జీవిక లని బృహస్పతి చెప్పె మున్ను.

కాఁబట్టి కురుక్షేత్రాదులయందు విద్యా ప్రబోధచంద్రోదయమగునని దేవరవారు స్వప్నావస్థయందును శంకింపవలదు.

మహా—చక్కఁగా సాధించినారు. ఆతీర్థము నవ్యర్థమయిన దానినిగాఁ జేయుట గొప్పపని కదా?

చార్వా—దేవా! దేవరవారికి విన్నవింపవలసినది మఱియొకటి యున్నది.

మహా—అది యేది?

చార్వా—విష్ణుభక్తి యను పేరుగల మహానుభావురాలయిన యోగిని యొకతె యున్నది. ఆమె సర్వత్ర సంచారము చేయకుండఁ గలిచేత నిలుపఁబడిన దయ్యును, తదనుగృహీతులయినవారిని దేఁటిచూచుటకును మేము శక్తులము కాకున్నాము. కాఁబట్టి దానికిఁ బ్రతీకారమును దేవరవారే సావధానముగా నాలోచింపవలయును.

మహా—(భయముతోఁ దనలో) అక్కటా! ప్రసిద్ధమహాప్రభావ యయినయా యోగిని మాకుస్వభావవిద్వేషిణి. దుస్సాధ్యురాలు. కానిమ్ము. (ప్రకాశముగా) ఓయీ! మనకీశంకతోఁ బనిలేదు. కామక్రోధాదులగు శత్రువులముందఱ దానిపని యెక్కడ సాగును?

చార్వా—అల్పయ్యనుశత్రుఁడల్పుఁడని జిగీషుఁడైనవాఁడేమఱియుండఁగూడదు.

క. అరి యల్పుఁడయ్యె, మర్మము
లరసి మహాబాధఁ దెచ్చు నవనీశునకున్;
గర మల్ప మయ్యె, ముల్లది
చరణమున కపారమైనశ్రమ మొనరించున్.

మహా—(తెరవంకఁజూచి) ఓరీ. ఎవఁడక్కడ?

[దౌవారికుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

దౌవా—స్వామీ! ఏమియాజ్ఞ?

మహా—ఓరీ! అసత్సంగా! "ఏమఱియుండకయోగినియయిన విష్ణుభక్తినిమీరే నాశము చేయవలెను." అని కామ క్రోధ మద మాన మాత్సర్యాదులతో నేనాజ్ఞాపించి నట్లు చెప్పుము.

దౌవా—దేవర సెలవిచ్చినట్లు చేసెదను. (అని నిష్క్రమించుచున్నాఁడు)

[అప్పుడు పత్రహస్తుఁడై యొకపురుషుఁడు ప్రవేశించుచున్నాఁడు]

పురు—(తనలో) సముద్రతీరమునందలి పురుషోత్తమసంజ్ఞగల దేవాలయమునం దున్న మద మాన నామధేయులగు ప్రభువులు మహారాజసన్నిధానమునకుఁ బంపఁగా నేనిప్పు డుత్కలదేశమునుండి వచ్చినాఁడను. (చూచి) ఇది వారణాశి; ఇది రాజమందిరము. ఇందుఁ బ్రవేశించెదను. (ప్రవేశించి) ఈప్రభువువారు చార్వాకునితో నేదో మంత్రాలోచన చేయుచుఁ గూరుచున్నారు. వీరిసమీపమునకుఁ బోయెదను. (సమీపమునకుఁబోయి ప్రకాశముగా) దేవా! జయమగుఁగాక! జయమగుఁగాక! తమకుఁ బంపఁబడిన యీపత్రికను దేవరవారు చిత్తగింపవలయును.

మహా—(పత్రికనుపుచ్చుకొని) నీవెక్కడనుండి వచ్చినావు?

పురు—పురుషోత్తమాలయమునుండి వచ్చినాఁడను.

మహా—(తనలో) ఇదియేదో ప్రాణాంతికమయినకార్యమయి యుండును. (ప్రకాశముగా) చార్వాకా! ఇప్పుడు నీవు పొమ్ము. కర్తవ్యమునందు నీవవహితుఁడ వయి యుండవలెను.

చార్వా—దేవరవారాజ్ఞాపించినట్లు చేసెదను. (అనినిష్క్రమించుచున్నాఁడు.)

మహా—(పత్రికను జదువుచున్నాఁడు)—"స్వస్తి! శ్రీవారణాసీపురవరాధీశ్వరు లయిన మహారాజాధిరాజరాజపరమేశ్వర మహామోహమహారాజులవారి పాదపద్మములకు శ్రీపురుషోత్తమాలయమునుండి మదమానులు సాష్టాంగప్రణామములుచేసి చేయఁగల విన్నపము. ఇక్కడ మేము నిరంతర క్షేమముతో నున్నాము. తరువాత శాంతిదేవి

తనతల్లియయిన శ్రద్ధతోఁగూడవిష్ణుభక్తిదౌత్యమునుబూని యుపనిషద్దేవిని వివేకునితోడి సంగమముకొఱకు హర్నిశమును బ్రబోధించుచున్నది. మఱియు ధర్ముఁడు కామసహచరుఁడయ్యును వైరాగ్యాదులచే వేఱుపఱుపఁబడినవానివలెఁ గానఁబడుచున్నాఁడు. అందుచేత నతఁడు కామునినుండి విడిపోయి యొకానొకప్పుడు నిగూఢముగాఁ దిరుగుచున్నాఁడు. కాఁబట్టి యీసంగతిని దేవరదివ్యచిత్తమునకుఁ దెలిపెను.'' — (క్రోధముతో) ఆహా! ఏ మిది? ఈయతిముగ్ధులు శాంతికిసహితము భయపడుచున్నారు! ఈశాంతి యెక్కడనుండి పుట్టినది?

చ. అజుఁడగు సృష్టిమాత్రనిరతాత్ముఁడు; దక్షమఖాంతకుండు శై
లజనిబిడోపగూహనములన్ సుఖియించు విఘూర్ణితాత్ముఁడై;
ఋజావృగ శ్రీకపోలమకరీదళలాంఛితవక్షుఁడై యధో
క్షజుఁడు వసించునంబుధి; నిఁకన్ బెఱవారికి శాంతియబ్బునే?

(పురుషునిగూర్చి) ఓజాల్మా! నీవు సత్వరముగాఁ గామునియొద్దకుఁబోయి, "ధర్ముఁడు దురాత్ముఁడని మేమిప్పుడు దెలిసికొన్నారము. అతఁడు మహాశకాలయుఁడగుటను నమ్మఁదగినవాఁడుకాఁడు. కాఁబట్టినీవాతనిని దృఢముగాబంధించి కట్టివేయుము'' అని మాయాజ్ఞను జెప్పుము.

పురు—దేవర సెలవిచ్చినట్లుచేసెదను. (అనినిష్క్రమించుచున్నాఁడు.)

మహా—(ఆలోచించి తనలో) శాంతిని సాధించుట కేమి యుపాయమున్నది? ఉపాయాంతరముతోఁబనిలేదు. ఈపనికిక్కడిక్రోధలోభులేసమర్థులు. (ప్రకాశముగా) ఎవరక్కడ?

దౌవా—(ప్రవేశించి) దేవా! ఏమి యాజ్ఞ?

మహా—ఇప్పుడే క్రోధునిని లోభునిని బిలుచుకొనిరా.

దౌవా—దేవర సెలవిచ్చినట్లు చేసెదను. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

[అంతట క్రోధుఁడును లోభుఁడును బ్రవేశించుచున్నారు.]

క్రోధు—శాంతి శ్రద్ధా విష్ణుభక్తులు మహారాజుగారితో వైరమును వహించినారని విన్నాఁడను. నేను జీవించి యుండఁగానే తమప్రాణములమీఁదికి వచ్చెడి యీపని యేల?

ఉ. చేయుదు లోక మంధముగఁ; జేయుదు ధీరుల శ్రోత్రహీనులన్;
జేయుదుఁ జేతనంబుల నచేతనరీతిని; నాదు శక్తిచే
జేయొడఁ గృత్యముల్ గన రొకింత, హితంబు వినంగఁజాల, రా
మ్నాయము లభ్యసించి మతిమంతులు తాము స్మరింప రర్థమున్;

లోభు—ఓయీ! నన్నాశ్రయించువారు మనోరథనదీపరంపరలనే తరింపఁజాలరు. అట్టివారు శాంత్యాదుల నెట్లు చింతింపఁగలుగుదురు? మిత్రుఁడా! చూడుము—

చ. మదజలసిక్తగండ గజమండలియున్, ఘనవాయువేగమున్
గొదవయొనర్చి పర్వఁగల గుఱ్ఱములున్, గలవెన్నొ మాకు; సం
పద యిఁదిచాలదంచు, మఱివచ్చిన నింకనునింకఁగోరుచున్
బొదలుదురాశ పృష్ఠిమఁ బొందెడువారికి శాంతిగల్గునే?

క్రోధు—ఓమిత్రుఁడా! నాప్రభావము నీకుఁ దెలియునుగదా?

చ. చదిపెను వృత్రుఁద్వష్టసుతు శక్రుఁడు; త్రుంచె విరించిమూర్ధమున్
మదనవిరోధి కౌశికుఁడు నాదు పడంచె వసిష్టపుత్రులన్;
మదసమశక్తి పండితుల మాన్యయశస్కుల సచ్చరిత్రులన్
సదముల పౌరుషాఢ్యుల వెసన్ గులనాశమొనర్చు క్రేళ్మిడిన్.

లోభు—ప్రియురాలా! తృష్ణా! ఇటురమ్ము.

[తృష్ణాదేవి ప్రవేశించుచున్నది.]

తృష్ణ—ప్రాణేశ్వరా! ఏమి యాజ్ఞ!

లోభు—ఓప్రియురాలా! వినుము.

చ. పొలమునుగ్రామమున్ వనము భూధ్రముఁ బట్టణముం బురంబు దీ
వులు మహీమండలం బనెను ప్రార్థితవాంఛితమాత్రబద్ధబు
ద్ధుల కతికాంక్ష నంగములు, తోరముగాఁగ భవత్ప్రసన్నతన్
బలిసినఁ, బుట్టునే శమము ప్రాణులయాశ కజాండలక్షలన్?

తృష్ణ—ఓప్రాణనాయకా! స్వయముగానే నిత్యమును నేనీపనియం దభియుక్తురాలనయి యున్నదానను. అందుమీఁద నిప్పుడు తమ యాజ్ఞచేత బ్రహ్మాండకోటులచేతనయినను నాయుదరమునిండదు.

క్రోధు—ఓహింసా! ప్రియురాలా! ఇటురమ్ము.

[హింసాదేవి ప్రవేశించుచున్నది.]

హింస—ఇదిగో వచ్చినదానను. భర్తగారిసెలవేమి?

క్రోధు—ప్రియురాలా! నీవు సహధర్మచారిణి వగుటచేత నాకుఁ బితృవధసహితము సుకరమయినది. నాకు—

ఉ. ఎంత పిశాచి మాత? పిత యెంత? సహోదరుఁడెంత కీటకుఁడ్?
వంతుగ సర్వబంధువులు వధ్యులు వక్రవిటాభసౌహృదు

(చేతులు పిసికికొనుచు)

శాంతిని బొందవీ యెడల సంతతకోపశిఖిస్ఫులింగముల్,
సంతతితోడఁ బూర్ణముగ జ్ఞాతికులంబు నడంచునంతకున్.

(చూచి) వీరెమనప్రభువువారు. వారిదర్శనము చేసికొందము.

ఆనం — (సమీపమునకుఁబోయి) దేవా! జయముగుఁగాక! జయముగుఁగాక!

మహా — మాకు శత్రురాలయినశ్రద్ధకూఁతునుశాంతిని మీరు నిగ్రహింపవలెను.

అంద — దేవరయాజ్ఞాప్రకారము చేసెదము. (అని నిష్క్రమించుచున్నారు.)

మహా — శ్రద్ధకూఁతురని పలుకుటచేత నామనస్సున కొక్క యుపాయాంతర ముసహితము పొడకట్టుచున్నది. శాంతితనతల్లినై నంగ్రద్ధకుఁ బరతంత్రురాలు. కాఁబట్టి యిప్పుడుమన మేయుపాయముచేతనైనను శ్రద్ధనుపనిషద్దేవిసమీపమునుండి యాకర్షించి బంధించివేయవలెను. అప్పుడందువలన మాతృవియోగ దుఃఖముచేత నత్యంతమృదుస్వభావ యయినశాంతి బలముడిగినదయి కృశించి నశించును. శ్రద్ధనాకర్షించి యెడఁబాటు చేయుటకు నాస్తికతావిలాసినియే పరమసమర్థురాలు. కాఁబట్టి యామెనే యీపనికి నియోగింపవలెను. (ప్రక్కనుజూచి) విభ్రమావతీ! నీవు సత్వరముగా నాస్తికతాదేవిని బిలుచుకొనిరా.

విభ్ర — ఏలినవారి సెలవుప్రకారము చేసెదను. (అని నిష్క్రమించి నాస్తికతా సహితయై మరలఁ బ్రవేశించుచున్నది.)

నాస్తి — సఖీ! చిరకాలమునుండి చూడకున్న మహారాజు ముఖమును నేనిప్పుడెట్లు చూతును? అతఁడు నన్నెగ్గులాడునేమో!

విభ్ర — సఖీ నీముఖదర్శనముచేత మహారాజు తనదేహమే తానెఱుఁగకుండును. అట్టిస్థితిలో నిన్నెట్లెగ్గులాడఁ గలుగును?

నాస్తి — సఖీ! నామిథ్యాసౌభాగ్యము నెంచి పరిహసించుచున్నావా?

విభ్ర — సఖీ! నీసౌభాగ్యముయొక్క మిథ్యాత్వమును నీ విప్పుడే తెలిసికొనఁగలవు. సఖీ! నీకన్నులు నిద్రచాలక కలఁతనొందినట్లు కానఁబడుచున్నవి. ఇట్లు నాప్రియసఖినేత్రములకు నిద్రతక్కువగుటకుఁ గారణమేమో.

నాస్తి — సఖీ! ఏకవల్లభయైన స్త్రీకిసహితము నిద్ర దుర్లభమగుచుండఁగా, బహువల్లభనైన నాకెట్లుండును?

విభ్ర — నాప్రియసఖికి వల్లభులెవరెవరో?

నాస్తి — ఈమహారాజొకఁడు, ఆపయిని గామక్రోధలోభాహంకారులు. అతివిస్తారము చెప్పఁబనిలేదు. ఈవంశమునందుఁ బుట్టినపురుషుఁడు పసివాఁడైనను ముసలివాఁడయినను బడుచువాఁడయినను రాత్రిందివములొక్కఁడును హృదయనివాసినినైన

నన్ను విడిచియుండఁడు.

విభ్ర—సఖీ! కామునకు రతియుం, క్రోధునకు హింసయు, లోభునకుఁ దృష్ణయుం, పరమప్రియురాండ్రని విందుము. తమ ప్రియతములతో నిత్యమును రమించుచుండెడు నీపయిని వారి కీర్ష్య యెట్లు కలుగకున్నది?

నాస్తి—సఖీ! ఈర్ష్యయని యేలపలికెదవు? వారుసహితము నన్ను విడిచి ముహూర్తకాలమయినను నిలువలేరు.

విభ్ర—సఖీ! నీసౌభాగ్యమువలన మనోవ్యాకులత నొందవలసినసవతులు సహితము నీయనుగ్రహమును గోరుచుండుటచేతనే భూమిమీఁద నీవంటిసౌభాగ్యవతిలేదని చెప్పుచున్నారు. సఖీ! ఇంకొకమాట చెప్పెదను. ఈవిధముగా నీవు నిద్రాకులహృదయవయి త్రోటిలుకాళ్ళనుండి యందియలుజారి గల్లుగల్లుమని మ్రోఁగఁగా నడుచుచు మహారాజును గౌరవించినప్పుడతఁడు మనస్సులో శంకపడునేమోయని నేనూహించెదను.

నాస్థి—ఇక్కడ శంకింపవలసినపని యేమున్నది? మహారాజుగారి నియోగానుసారముగానే నేనీవేషమును ధరించితిని. సఖీ! అంతేకాక దర్శనమాత్రముననే ప్రసన్నులగుపురుషులకు భయపడనేల?

మహా—(చూచి) ఇదిగో నాప్రియురాలు నాస్థికత సమీపించినది!

చ. ఒడలు నితంబగౌరవమునన్ జడసొందఁగఁ, గొప్పపూసరం
బెడయఁగఁ జెక్కువేడ్కఁ గరమెత్తనురోజనఖాంకముల్ బయ
ల్పడఁ, గనునల్లగల్వసరుల న్నగుచూపు లెసం గలంపఁగా,
నడవఁగ నూఁగుకంకణఝుణత్కృతితో నిదె కాంత వచ్చెడున్.

విభ్ర—అదిగో మహారాజు. ప్రియసఖీ! ఆయనసన్నిధానమునకుఁబొమ్ము.

నాస్తి—(దగ్గరకుబోయి) మహారాజా! జయమగుఁగాక! జయమగుఁగాక!

మహా—ఓప్రియురాలా!

క. అంకమునఁ జేరి, ప్రకటన
ఖాంకస్థనముల నొసంగు మాలింగనమున్
శంకరునొడిలో నుండిన
శాంకరిశోభావిలాససంపదఁ గనుచున్

నాస్థి—(చిఱునవ్వుతోఁ గౌగిలించుకొనుచున్నది.)

మహా—(ఆలింగనసుఖము నభినయించి) ఓహో! ఈమె [illegible]టసాదరించుట వలన నాకిప్పుడు మరల నవయౌవనము కలుగుచున్నది! ఓవిలాసినీ!

ఉ. వాదు వయోనవభ్రమమునన్ మును ఎప్పుడో కల్గి, మానసో
ద్యాత్రక మొనర్చి, యిందిరియకదంబ సుఖైకరసాత్మఁజేసి, ప్రే
మాదరమున్ బెనంచిన యనంగవికారము నేఁడు నీవు నన్
గాదిలిఁ గౌఁగిలించుటనుగ్రహమ్మునఁ బుట్టి, మదాత్మ నీడ్చెడున్.

నాస్తి—ఓ మహారాజా! నేనిప్పుడు నవయౌవనదశలోనున్నను, నామనస్సులో నాటియున్న నీమీఁది ప్రేమము కాలము గడచుటచేత సహితము పోలేదు సుమా? ఏ నిమిత్తముచేత దేవరవారు నన్నుఁ దలంచితిరో సెలవిండు.

మహా—ప్రియురాలా!

క. పడఁతీ! తలఁపఁగఁ జను మది
కడముగ నున్నట్టివారి నెంతదెనను; నీ
వెడఁబాయకుందు వెప్పుడు
నెడ కన్మచ్చిత్తభిత్తిచిత్రము పోలెన్.

నాస్తి—నాకిది మహాప్రసాదము. ఓ మహారాజా! నాపనియేమో యాజ్ఞాపింపుఁడు.

మహా—ఈపరికారముగాఁ బ్రకాశితమువైన యంగములతో నీవు సర్వత్ర సంచరింపవలయును. ఇదిగాక తొత్తుకూఁతురు శ్రద్ధాకాంత వివేకునితో నుపనిషద్దేవిని గూర్చుటకయి దూతికాభావమును వహించినది.

గీ. మనసుఁ బ్రతికూల; పాపుల మైత్రిఁ దిరుగు;
నకులజ; కరంబుఁ బాపాత్మురాలు శ్రద్ధ;
యిపుడె గలపట్టి యారండ నీడ్చి తెచ్చి
కినుకఁ బాషండులకు నొప్పగింపుమీవు.

నాస్తి—ఇంతమాత్రపుఁబనికిఁ బ్రభువువారికి శ్రమయక్కఱలేదు. వచనమాత్రముచేతనే దేవరవారి సేవకురాలగు శ్రద్ధ తమయాజ్ఞను చెల్లించును. "ధర్మము మిథ్య; మోక్షము మిథ్య; వేదమార్గము మిథ్య, సుఖభంగకరము లయిన శాస్త్రప్రలాపములు మిథ్యలు; స్వర్గఫలవిద్య మిథ్య." అని నాచేత బోధింపఁబడి యామె శీఘ్రకాలములో వేదమార్గమును పరిహరింపఁగలదు. ఇఁక నుపనిషత్తుమాట చెప్ప నేటికి? అంతేకాక విషయానంద విముక్తమని మోక్షవిషయమున దోషములు చూపి యచిరకాలములోనే శ్రద్ధను నేనుపనిషత్తునుండి విరక్తయగునట్లు చేసెదను.

మహా—ఇదియంతయు నిట్లు చక్కఁబడినపక్షమునఁ బ్రియురాలు నాకుగొప్ప ప్రియము చేసినదగును. (అని మరల నాలింగనముచేసి ముద్దు పెట్టుకొనుచున్నాఁడు)

నాస్తి—అయ్యో! భర్తగారిట్లు బహిరంగముగాఁ బ్రవర్తించుటచేత నేనుసిగ్గు పడుచున్నాను.

మహా—కానిమ్ము. మనము నివాసగృహమునకే పోవుదమురమ్ము.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

## తృతీయాంకము.

[అప్పుడు శాంతిదేవి కరుణతోడఁగూడఁ బ్రవేశించుచున్నది.]

శాంతి—(కన్నీరు విడుచుచు) హా! మాతా! శ్రద్ధా! నీవెక్కడ నున్నావు? నాకొకసారి నీప్రియదర్శనమిమ్ము.

మ. మృగముల్ భీతిఁ గొలంకియుండుపనులన్, హర్మ్యప్రవంతీలస
న్నగరాజంబుల, దేవతాగృహములన్, సన్మౌనిసద్మంబులన్,
జగతిన్వాసముచేయునీ వెటులికన్, జండాలవేశ్మస్థవై
వగలంబొందెదుగో వుమాడ్కి, మనెదే పాపండగేహంబులన్?

నాకామె జీవముతో నున్నదన్నయాశలేదు.

క. నను( జూడక తా స్నానం
బొనరింపదు భుజింపదు దుదకముత్రాగన్
జన దట్టిశ్రద్ధ కటకట!
మనియుండదు నన్బాసి మహినిమిషంబున్.

అందుచేత శ్రద్ధలేక శాంతియొక్క జీవనము ముహూర్తకాలమయినను నిరర్థకమైనదే యగును. కాఁబట్టి, ఓసఖీ! కరుణా నీవు నానిమిత్తమయి సాద పేర్చుము. అగ్నిహోత్రప్రవేశముచేత నేనచిరకాలములోనే యామె సహచరినయ్యెదను,

కరుణ—(కన్నీటితో) ఓసఖీ!భయంకరాగ్ని జ్వాలలవంటి కర్ణకఠోరములయిన దుస్సహవాక్యములు పలుకుచు సర్వవిధములఁ నీతెను నాప్రాణములుపోవునట్లు చేయుచున్నావు. ఓప్రియసఖీ! కొంతశాంతతవహించి ముహూర్తకాలము జీవము నిలుపుకొమ్ము. ఇంతలో నేనక్కడక్కడ మునిజనసమాజములయిన పుణ్యాశ్రమములయందును భాగరథీతీరములయందును నిపుణముగా వెదకెదను. ఒకవేళ మహామోహునివలన భీతిచేతఁ బ్రచ్ఛన్నయయి యామె యెక్కడనయిన దాఁగియుండును.

శాంతి—సఖీ! నీవేల వెదకెదవు?

శా. నీవారాంకితసైకతంబులు, పరివంతీవారితకూలంబులున్,
శ్రీవైఖానసవాసముల్, చమసబర్హిర్వ్యాప్త యజ్ఞస్థలుల్,
నే వీక్షించితి; నాలుగాశ్రమములన్ వేర్వేర శోధించితిన్;
దేవిన్ శ్రద్ధను గాన నెందును; వినన్ లేదెందుఁ దన్నామమున్.

కరు—సఖీ! నేను జెప్పెడిదానిని వినుము. ఆశ్రద్ధాదేవి సాత్వికురాలేయయిన పక్షమున, ఆమె కిటువంటిదుర్గతి పట్టునని నేను భావింపను. ఆమెవంటి పుణ్యాత్ము రాండ్రి ట్లుంటి సంభావింపఁ గనివిపత్తు ననుభవించువారు కారుగదా?

శాం—ఓచెలీ! విధి ప్రతికూలుఁడయినప్పుడేది సంభావింపఁదగని దగును?

మ. జనకేంద్రాత్మజ యాదశాస్యకడ సాక్షాల్లక్ష్మి యున్నుండదే?
దనుజాల్ తొల్లియుఁ గంకలేదె బలిసద్మంబందు వేదత్రయిన్?
ఘనగాంధర్వ మదాలసం గొనఁడె మున్ బాతాళకేతుండు నాఁ
జను దైత్యేంద్రుఁడు మోసపుచ్చి? విధిచేష్టల్ తద్దయున్ వక్రముల్.

కానిమ్ము. మనమిప్పుడు పాషండగృహముల నే యనుసరించిపోదము.

కరు—సఖీ! అలాగున నే చేయుదము.

ఇద్దఱు—(నడుచుచున్నారు.)

కరు—(భయముతో) సఖీ! రాక్షసుఁడు.

శాంతి—ఏఁడీ రాక్షసుఁడు?

కరు—సఖీ! చూడుము. కాఱుచున్నమలపంకముచేత దట్టమయి రోతపుట్టించు చున్న చూచుట సహ్యముకాని శరీరముతోను, ఉత్పాటితములైన కేశములతోను, దిసమొల యగుటచేఁ జూడఁగూడని రూపముతోను, చేత నొకపెమిలిపింఛము పట్టుకొని వాఁ డిట కే వచ్చుచున్నాఁడు.

శాంతి—సఖీ! వీఁడు రాక్షసుఁడు గాఁడు. మిక్కిలి బలహీనుఁడుగా నున్నాఁడు.

కరు—వీఁ డెవఁడయి యుండును.

శాంతి—సఖీ! పిశాచమని శంకించెదను.

కరు—దేదీప్యమానమయిన కిరణసముదాయముతో మార్తాండమండల మాకాశ మధ్యమునఁ బ్రచండముగా వెలుగుచుండఁగాఁ బిశాచముల కవకాశ మెట్లు కలుగును?

శాంతి—అట్లయిన నెవఁడల నీతఁ డిప్పుడే నరకబిలమునుండి వెడలివచ్చిన యెవ్వఁడో నరకలోకవాసి యయి యుండును. (చూచి యాలోచించి) ఆహా! ఇప్పుడు తెలిసినది. వీఁడు మహామోహునిచేతఁ బంపఁబడినదిగంబరసిద్ధాంతుఁడు. కాఁబట్టి వీని

రూపమును సర్వవిధములచేతను దూరములందే పరిహరింపవలయును. (అని మోము త్రిప్పి కొని నిలుచున్నది.)

కరు—సఖీ! ముహూర్తమాత్రము నిలువుము. ఇప్పుడిక్కడ నేను శ్రద్ధను వెదకెదను.

[అట్లిద్దఱును నిలువబడి యుండఁగా వెనుకఁ జైన్వేషిణిని దిగంబర సిద్ధాంతుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

దిగంబరు—నమోర్హద్భ్యో నమోర్హద్భ్యః.

గీ. మహి నవద్వారయుత గృహమధ్యమందుఁ
ప్రజ్వలించును దీపంబుపగిది నాత్మ;
యీ జినవరసుభాషితమే పరమార్థ
మధికతరమోక్ష సౌఖ్యదాయకముసుమ్ము.

(అని కొంచెము నడుచుచున్నాఁడు.)

(ఆకాశమునందు) ఓశ్రావకులారా! వినుండు.

క. మలమయశరీరపిండము
కలజలములనెల్లఁ గడుగఁ గాంచునె శుద్ధిన్?
దెలియఁగఁదగు ఋషిసేవా
ఫలమున నాత్మ విమలస్వభావం బనుచున్-

ఏమనుచున్నారు? ఋషిపరిచర్య యెట్టిదనుచున్నారా? చెప్పెదను వినుండి.

క. కనికాళ్ళ కెరఁగి దవులన్,
దనుపఁగఁదగు నిష్టభోజనంబుల వారిన్;
చన నీర్ష్యామల మొందఁగ
ఘనులౌ ఋషివరులు తమదు కాంతలఁ బొందన్.

(తెరవంకఁ జూచి) ఓశ్రద్ధా! ఇటురమ్ము.

శాంతియుఁ గరుణయు—(భయముతోఁ జూచుచున్నారు.)

[అప్పుడు తదనురూపవేషముతో శ్రద్ధ ప్రవేశించుచున్నది.]

శ్రద్ధ—ఓరాజబాంధవా! ఏమి సెలవు?

శాంతి—(మూర్ఛపోవుచున్నది.)

దిగంబ—శ్రావక సముదాయమును నీవొక్క ముహూర్తమయినను విడిచియుండఁగూడదు.

శ్రద్ధ—దేవరవారాజ్ఞాపించినట్లు చేసెదను. (అని నిష్క్రమించుచున్నది.)

కరుణ—ఓప్రియసఖీ! ఊరడిల్లుము నామమాత్రముచేతనే నీవిట్లు భయపడఁగూడదు. పాషండులయొద్ద సహితము తమస్సుయొక్క కూఁతురైనశ్రద్ధయొక్క తే యున్నదని యూహించుటవలన నేను మున్ను విన్నదానను. కాఁబట్టియిది యాతామసీ శ్రద్ధయయి యుండును.

శాంతి—(ఊరడిల్లి) సఖీ! అవును. ఇది యదే. ఎట్లన—

క. భూరిదురాచార సదా
చారనుగాఁగను, గురూప స్వరూపనుగా,
నారక గ్రిమపడి దీనిన్
[illegible]ఁగ దుశ్శీలగొంటిని జుమీ.
[illegible] బౌద్ధులకడనే శ్రద్ధను వదలుదము.

(అని శాంతికరుణలు ముందుకు నడుచుచున్నారు.)

[అప్పుడు పుస్తకహస్తుఁడయి బుద్ధాగముఁడు భిక్షురూపమునఁ ప్రవేశించుచున్నారు.]

బుద్ధా—(ఆలోచించి) ఓయుపాసకులారా!

ఉ. ఇప్పుడు వాసనాసమితి యేమిగానంటుమి, ధీపరంపరల్
తప్పక వెగ్గెడున్ విషయతత్త్వనురాగ విపర్జితంబులై;
యప్పటిబుద్ధికల్పితము లయ్యును, బాహ్యములట్లు తోఁచుఁగ
న్గప్పి నిరాత్మకంబులు క్షణక్షయశీలములౌ పదార్థముల్.

(కొంచమునడిచి మరల శ్లాఘనపూర్వకముగా) ఓహో! భోగమును మోక్షమును జేరి యున్న యీబౌద్ధధర్మ మెంత మేలయినది!

చ. చెలువగు మందిరంబుల వసింపఁగవచ్చు; విలాసినీతతిన్
గలయఁగవచ్చు; భోజనమొనర్పఁగవచ్చు నభీష్టవేళలన్;
దెలిమృదుశయ్యలందు శయనింపఁగవచ్చుఁ; గృతాంగరాగలై
వలచుప్రియాళితోఁ గడపవచ్చును రాత్రులు పండువెన్నెలన్.

కరుణ—సఖీ! కాషాయవస్త్రము మీఁదినుండి దిగవ్రేలఁగా, అంటగొరిగిన తలకాయమీఁది జుట్టుపిలక యల్లలలాడఁగా, పొడుగుగాఁ ద్రాటిచెట్టువలె నెవ్వఁడో తరుణవయస్కుఁడీవంకను వచ్చుచున్నాఁడు. అతఁడెవఁడు?

శాంతి—సఖీ! వాఁడు బుద్ధాగముఁడు.

బుద్ధా—(ఆకాశమునందు) ఓయుపాసకులారా! ఓభిక్షులారా! భగవంతుఁడైన బుద్ధునియొక్క వాక్యామృతమును వినుఁడు. (పుస్తకమును జూచి చదువు

చున్నాఁడు.) "నేనిప్పుడు లోకములోని సుగతియు దుర్గతియు దివ్యచక్షుస్సుచేతఁ జూచుచున్నాఁను. సమస్తసంస్కారములును క్షణికములు; ఆత్మనిత్యముకాదు. కాఁబట్టి మీ భార్యల నాక్రమించెడు భిక్షువుయెడ మీరీర్ష్యను బొందఁగూడదు. ఈర్ష్యయే చిత్తమాలిన్యము." (ఒకవంకఁ జూచి) ఓశ్రద్ధా! ఇటురమ్ము.

శ్రద్ధ—(ప్రవేశించి) రాజబంధువులవారియాజ్ఞ యేమి?

బుద్ధా—ఉపాసకులను భిక్షులను నీవుకోడవుగ నాలింగనముచేసికొనుచుండుము.

శ్రద్ధ—దేవరయాజ్ఞాపించినట్లు చేసెదను. (అని నిష్క్రమించుచున్నది.)

శాంతి—సఖీ! ఈమెయుఁ దామసీశ్రద్ధయే,

కరు—అవును. అట్టిదే.

దిగంబ—(బౌద్ధునిజూచి పెద్దగొంతుతో) ఓరీ! భిక్షుకా! ఇటురమ్ము. నిన్ను నేనొక్కప్రశ్న యడుగవలెను.

బుద్ధా—(కోపముతో) ఓరీ! పాపపిశాచా! అట్లరచెద వేమిరా?

దిగం—ఓరీ! కోపముమానుము. నేనొక్క శాస్త్రవిషయము నడిగెదను.

బుద్ధా—ఓక్షపణకా! నీవు శాస్త్రకథాహితమెఱుఁగుదువా? కానిమ్ము. (సమీపమునకుఁబోయి) ఏమి యడిగెదవు?

దిగం—క్షణవినాశియైన నీవెవరినిమిత్త మీవ్రతమును బూనితివో నాకుఁ జెప్పుము.

బుద్ధా—ఓరీ! వినుము. మాసిద్ధాంతము ననుసరించినవాఁ డొకానొకఁడు క్షణిక విజ్ఞానమొంది వాసనాబంధములను దగఁగోసి ముక్తుఁడగును.

దిగం—ఓరిమూర్ఖా! ఏదో మన్వంతరమునం దెవ్వఁడో ముక్తుఁడగునట్టి పుణ్యము, ఇప్పుడే నశించెడు నీకెందువలన నేమియుపకారము కాఁగలదు? ఇంకొకప్రశ్న మడిగెదను. నీకిటువంటిధర్మము నుపదేశించినవాఁ డెవ్వఁడు?

బుద్ధా—నాకీధర్మము సర్వజ్ఞుఁడయిన బుద్ధదేవునిచే నుపదేశింపఁబడినది.

దిగం—ఓరీ! బుద్ధుఁడు సర్వజ్ఞుఁడని నీకెట్లు తెలిసినది?

బుద్ధా—ఓయీ! బుద్ధుఁడు సర్వజ్ఞుఁడని మాబుద్ధాగములవలననే ప్రసిద్ధము.

దిగం—ఓరిబుద్ధిహీనుఁడా! అతని కాతనిమాటలవలననే సర్వజ్ఞత్వము సిద్ధించెడుపక్షమున, అప్పుడు నేనును సర్వజ్ఞుఁడనే. నీపితృపితామహాప్రభృతి త్రిసప్తపురుషులతోడఁ గూడ నీవు నాకు దాసుఁడవని నాకును దెలిసినది.

బుద్ధా—ఓరి పాపపిశాచమా! మలపంకధరా! నేనెట్లునీకు దాసుఁడనురా!

దిగం—ఓరి వేశ్యాభుజంగా! ఓదుష్టభిక్షుకా! ఇదినీకొక దృష్టాంతముగాఁ జూపినానురా. ఇఁక నీకు విశ్వసింపఁ దగినప్రియవాక్యమొకటిచెప్పెదను. ఇఁకనీవు నీబుద్ధ

షితము విడిచి మాయార్హతశాసనము నవలంబించి దిగంబరవ్రతమును ధరింపుము.

బుద్ధా—ఓరిపాపుఁడా! నీవుపాడగుటయేకాక యితరులనుగూడఁ బాడుచేయఁ జూచుచున్నావా?

క. పావనసత్సౌఖ్యద్రవ్యాము
భావింప ననింద్య మద్ది వర్జించి వెసన్
నీవలెను బిశాచత్వము
నీవసుధను లోకనింద్య మెవ్వఁడు కోరున్?

మీయార్హతమతధర్మ మెవ్వఁ డవలంబించును?

దిగం—గ్రహనక్షత్రవారచందసూర్యోపరాగశుక్రరాహుపరమార్థజ్ఞానసంవాదశాస్త్రము చేతనే భగవంతుఁడయిన మాయార్హతుని సర్వజ్ఞత్వము నిరూపితమైనది.

బుద్ధా—(నవ్వి) అనాదిసిద్ధమయిన జ్యోతిశ్శాస్త్రమువలని యింద్రియాగోచరజ్ఞానముచేత మోసపోయి నీవీయతికష్టవ్రతము నాశ్రయించుచున్నావు.

చ. పరిమితమైన దేహమునఁ బోయక లోపలనుండు జీవుఁడే
సరణి నెఱుంగనేరుచు నసంగతిమై భువనత్రయంబొగిన్?
కరము జ్వలించుచున్న, ఘటగర్భమునందిడినట్టిదీప మే
కరణిని జూపనోపు గృహగర్భమునం గలవస్తుసంతతిన్?

కాఁబట్టి లోకన్యాయవిరుద్ధమయిన యార్హతమతమునకంటె బుద్ధమతమే శ్రేష్ఠమయినదిగాను, కేవలసుఖావహమయినదిగాను, మిక్కిలి రమణీయమయినదిగాను, నాదృష్టికి గోచరమగుచున్నది.

శాంతి—సఖీ! మనము మఱియొకచోటికిఁ బోవుదము.

కరుణ—ఆలాగుననే చేయుదము. (అని ముందుకు నడుచుచున్నారు.)

శాంతి—(ముందువంకఁ జూచి) మనముందున్న యీపురుషుఁడు సోమసిద్ధాంతుఁడు. కానిమ్ము. మనము కడకుఁగూడఁ బోవుదము.

[అప్పుడు కాపాలికరూపధారియయిన సోమసిద్ధాంతుఁడు
ప్రవేశించుచున్నాఁడు.]

సోమ—(ముందుకు నడిచి)

మ. సముదారోగ్రనరాస్థిమాలికలు భూషల్గా, శ్మశానంబె వి
శ్రమవాసస్థలిగాఁగ భోజనపుఁబాత్రల్ పుర్రెలై యొప్ప, ను
త్తమయోగాంజనశుద్ధదృష్టిమెయి నేదర్శింతు నన్యోన్యభి
న్నములీలోకము, లీశుకంటె నవిభిన్నంబుల్గదా యంచెడన్.

దిగం...ఓహో! ఈపురుషుఁడు కాపాలికవ్రతమును ధరించుచున్నాఁడు, ఈతనినిగూడ నొకప్రశ్న యడిగెదను. (సమీపించి) ఓరీ! కాపాలికా! నరాస్థికపాలధారీ! నీధర్మ మెటువంటిది? నీమోక్ష మెటువంటిది?

సోమ—ఓరీ! క్షపణకా! ఇప్పుడు నాధర్మమును శ్రద్ధతో వినుము.

శా. మస్తిష్కాంత్రవసాభిపూరితమహామాంసంబు వేల్తున్ శిఖిన్;
శస్త్రబ్రహ్మకపాలపూరితసురన్ సద్భక్తి సేవింపుదున్;
ప్రస్తుత్యర్హనికృత్తకంఠవిగళద్రక్తోగ్రధారాతతిక్
హాస్తద్వంద్వకృతోపహార మిడి నేనర్చింతు నాభైరవున్.

బుద్ధా—(చెవులుమూసుకొని) కటకటా! ఈదర్మచర్యమహాదారుణముకదా!

దిగం—అర్హత! అర్హత! ఘోరపాపకారియెవ్వఁడో యీబుద్ధిహీనుని వంచించెను.

సోమ—(కోపముతో) ఓరీ! పాపాత్మా! పాషండాధమా! బోడీ! చండాలా! కేశోల్లుంచకా! చతుర్దశ భువనోత్పత్తి స్థితిప్రళయ ప్రవర్తకుండును వేదాంతసిద్ధాంత ప్రసిద్ధప్రభావుండును భగవంతుండునునగు భవానీవల్లభుండు వంచకుఁడురా? ఆయన ధర్మమహిమను నేనిప్పుడు కనఁబఱచెదను.

చ. హరిసురదానవాది నిర్జరసమూహం బెల్ల రావించెదన్;
సరిగా మింటజరించు తారకలసంచారంబు నేనిల్పెదన్;
బురశైలావృతతోడ నిమ్మహి పయఃపూర్ణంబు గావించి యా
వరతోయంబును ద్రావెదన్ క్షణములో భాండంబుల న్సర్వమున్.

దిగం—ఓరీ! కాపాలికా! నేనిందు చేత నే నిన్నెవ్వఁడో యైంద్రజాలికుఁడు మాయలు చూపి మోసముచేసెనని చెప్పియున్నాఁను.

సోమ—ఓరిపాపీ! పరమేశ్వరుఁడైంద్రజాలికుఁడని యింకను నాక్షేపించుచున్నావా? వీనిదుష్టస్వభావము కోపోద్రేకము కలిగించుచున్నది. (కత్తి యొరనుండి తీసి)

ఉ. ఈనిశితోగ్రఖడ్గవినికృత్తభవద్గళనాళికోచ్ఛలత్
ఫేనిలబుద్బుదాంకుయుతభీకరశోణితభూరిధారలన్
నే నిదె తృప్తిచేసెద వినిశ్చలభక్తిని దుర్గ కిప్డు క్రీ
డానినదోల్లసడ్డమరుఢాంకరణాగతభూతవర్గమున్.

(అని కత్తి పైకెత్తుచున్నాఁడు.)

దిగం—(భయముతో) ఓమహానుభావా! అహింస పరమధర్మముసుమా. (అని బుద్ధాగముని మఱుఁగు చొచ్చుచున్నాఁడు.)

బుద్ధా—(సోమసిద్ధాంతుని వారించుచు) ఓమహానుభావా! విమూఢార్థముగా జరపఁబడిన యీవాక్కులతామసుబట్టి యీతాపసుని గొట్టుట యుక్తముకాదు.

సోమ—(ఖడ్గము నొరలో వేసియుచున్నాఁడు.)

దిగం—(ఊఱటనొంది) ఓమహానుభావా! ఇప్పుడు మీకుద్భవిల్లిన ఘోరరోషము శాంతిపొందినపక్షమున, నేను మిమ్ముఁగొన్నిప్రశ్న లడుగఁదలఁచి యున్నాను.

సోమ—అడుగు. అడుగు.

దిగం—మీయుత్తమధర్మమును నేను విన్నాఁడను. ఇఁక మీమోక్షమెట్టిదో చెప్పఁడు.

సోమ—వినుము—

మ. తమి నేరేన్ విషయానుభోగములచేఁ దక్కుక్ సుఖంబందిరే?
యమలానందవిమోఘజీవదశయే యామోక్షమౌ నేని, ధీ
భ్రమలే కవ్వఁడు కోరి వేఁడుకొనుఁ దత్పాషాణముక్తిం గనన్?
ప్రమదాలిన్ సతిఁగాఁగఁ దన్నుశివుఁగా భావించి యాలింగనం
బమరం జేసి సుఖింప ముక్తియగుసం చాశర్వుఁడా డెంజుమీ.

శాంతి—పాపము శాంతిల్లును గాక! పాపము శాంతిల్లును గాక! భగవంతుఁడయినభవానీపతి యిటువంటిశాస్త్రమునకుఁ దా నెప్పుడయినను గర్తయగునా? ఇది యెవ్వరో దురాత్ములు కల్పించిరి.

బుద్ధా—ఓమహానుభావా! రాగరహితులు కానివారికి ముక్తికలుగునన్నయీ మాట యాదరణీయము కాదు.

దిగం—ఓయీ! కాపాలికా! నీకుఁ గోపమురానిపక్షమున నేనొక్కమాట చెప్పెదను. రాగయుక్తుఁడయిన దేహధారి ముక్తుఁడగుననుట వేదవిరుద్ధము.

సోమ—(తనలో)అయ్యో! వీరిమనస్సులు శ్రద్ధారాహిత్యముచేతఁ జెడియున్నవి. కానిమ్ము. (తెరవంకఁ జూచి ప్రకాశముగా) ఓశ్రద్ధా! ఇటురమ్ము.

[అప్పుడు కాపాలినీరూప ధారిణియైన శ్రద్ధ ప్రవేశించుచున్నది.]

కరుణ—సఖీ! చూడు. రజస్సుయొక్కకూఁతురైన యీశ్రద్ధనుజూడు. ఈమె—

చ. విరిసినవల్లగల్వలను వీఁకయడంచువిలోల నేత్రముల్,
నరవిమలాస్థినిర్మితకనత్కమనీ యవిభూషణావళుల్,
గురుజఘన స్థనాతిభరకుంఠితకోమల మందయానముల్,
సురుచిర పూర్ణచంద్రనిభసుందరవక్త్రము నొప్ప నొప్పెడున్.

శ్రద్ధ—(ముందుకువచ్చి) ఇదిగోవచ్చినదానను. స్వామీ! ఏమియాజ్ఞ?

సోమ — ప్రియురాలా! దురభిమానియయిన యీభిక్షుని ముందుగాఁ గౌఁగిలించు కొమ్మ.

శ్రద్ధ — (బుద్ధాగముని నాలింగనము చేసికొనుచున్నది.)

బుద్ధా — (సంతోషముతో నాలింగనము చేసికొని యొడలు గగుర్పొడువఁగా జనాంతికముగా) ఓహో! ఏమి యీకాపాలినీసుఖస్పర్శ!

చ. చండతరానురాగమునఁ జన్నులు పాణుల నెత్తి పల్వురన్
రండలఁ గౌఁగిలించితి ఘనస్తనభారలఁ బొల్తి; యెందు నీ
చండికచోపగూహభవసౌఖ్యముతో సరిగాన నందు నే
దండిగ నూఱుసాఱ్లు శపథంబులు చేసెద బుద్ధుతోడుగన్.

ఓహో! కాపాలికచరిత మెంత పుణ్యప్రదమయినది! ఓహో! సోమసిద్ధాంత మెంత శ్లాఘ్యమయినది! ఈధర్మ మాశ్చర్యకరమయినది. ఓమహానుభావా! సర్వవిధములచేతను నేను బుద్ధానుశాసనమును విడిచి నీపరమేశ్వరసిద్ధాంతమునందుఁ బ్రవేశించెదను. ఇప్పుడు నీవాచార్యుఁడవు; నేను శిష్యుఁడను. కాఁబట్టి నన్నిప్పుడే పారమేశ్వరదీక్షయందుఁ బ్రవేశపెట్టుము.

దిగం — ఓరీ! భిక్షుకా! నీవు కాపాలినీస్పర్శనముచేత మయిలపడినాఁడవు. కాఁబట్టి దూరముగా నుండుము.

బుద్ధా — ఓరిపాపాత్మా! కాపాలినియొక్క పరిరంభణ మహోత్సవమునకు నేనింతవఱకును వంచితుఁడనయితిని.

సోమ — ఓప్రియురాలా! నీవిప్పు డీక్షపణకునిఁగూడ నాలింగనము చేసికొమ్మ.

శ్రద్ధ — (దిగంబరసిద్ధాంతునిఁ గౌఁగిలించుకొనుచున్నది.)

దిగం — (గగుర్పాటుతో) ఓహో! అర్హంత! అర్హంత! ఓహో! ఏమి యీ కాపాలినీసుఖస్పర్శనము! ఓసుందరీ! నీవింకొకసారి నన్ను మరలఁ గౌఁగిటఁ జేర్పుము. (తనలో) ఔరా! నే నిప్పుడు మహత్తరమయిన యొక యింద్రియవికారమునకు లోఁబడినాఁడను! ఇఁక నేమి యుపాయము? ఇప్పు డేది యుక్తము? కానిమ్ము. ఇప్పుడీ నెమిలిపింఛము కప్పుకొనెదను. (అని యట్లు చేయుచున్నాఁడు.)

క. ఓపీనఘనస్తని! ఓ
కాపాలిని! భీతహరిణకమనీయాక్షీ!
మాపటి కీవు రమించిన,
నాపయిఁ జేయఁగలదేది యాశ్రావకిచేన్?

ఓహో! కాపాలికశాస్త్ర మొక్కటియే భోగమోక్షసాధనము! ఓయాచార్యా! నే

నిప్పుడు నీదాసుఁడ నయినాఁడను. నన్నుఁ గూడ శ్రీమహాభైరవానుశాసనమునందు దీక్షితుని జేయుము.

సోమ—కూరుచుండుము.

ఇద్దఱు—(కూరుచున్నారు.)

సోమ—(పాత్రము చేతఁబట్టుకొని ధ్యానము నభినయించుచున్నాఁడు.)

శ్రద్ధ—ఓదేవా! ఈపాత్రము సురాపూరితమయినది.

సోమ—(మూచితానుగొంతతాగి మిగిలినదానిని బుద్ధాగమ దిగంబర సిద్ధాంతుల కిచ్చుచున్నాఁడు.)

క. ఇదిపావన మిది యమృతం
బిది యసురలోకౌషధమిది యీశ్వరఘటితం
బిది భవపాశచ్ఛేదక
మిది యాస్వాదింపుఁ డిప్పుడు తృప్తిగ మీరల్.

ఇద్దఱు—(ఆలోచించుకొనుచున్నారు.)

దిగం—మాకార్హతశాసనమునుబట్టి మద్యపానము కూడదు.

బుద్ధా—కాపాలినిఁ డెంగిలిచేసిన కల్లు నేనెట్లు త్రాగఁగలను.

సోమ—(ఆలోచించి జనాంతికముగా) ఓశ్రద్ధా! నీవాలోచించుచున్నావేమి? పశుత్వ మిప్పటికిని వీరిని విడువలేదు. నాయధర సంస్పర్శదోషమువలన సుర యపవిత్రమయినదని వీరెంచుకొనుచున్నారు. కాఁబట్టి, ఓపూజ్యురాలా! నీవక్త్రాసవముచేత దీనిని శుద్ధిచేసి వీరికిమ్ము. స్త్రీలనోరు సదా శుచియని వైదికులు సహితము చెప్పుచున్నారు.

శ్రద్ధ—దేవరవారాజ్ఞాపించినట్లు చేసెదను. (అని పానపాత్రము పుచ్చుకొని తాను గొంతతాగి మిగిలినదానిని వారిదాపునఁ బెట్టుచున్నది.)

బుద్ధా—ఇది మహాప్రసాదము. అనిపానపాత్రమందుకొని త్రాగుచున్నాఁడు. ఆహా! ఏమి యీసురయొక్క సువాసన!

చ. సకియలపొత్తునన్ వెనుకఁ జక్కఁగ నెన్నియొసార్లు క్రోలఁబే
వకుళసువాసనా మధురవారసతీవదనాసవంబు? ని
య్యకలుషసుందరీముఖమహాసవ మానరుగాక దేవతల్,
ప్రకటసుధారసంబుపయి వాంఛ యొనర్తురె దీనిఁ గ్రోలినన్?

దిగం—ఓరీ! భిక్షుకా! అంతయు నీవే త్రాగకు. కాపాలినీ వదనోచ్ఛిష్టఁ బయిన యీమద్యమును నాకుఁగూడఁ గొంతయిమ్ము.

బుద్ధా—(పానపాత్రము దిగంబర సిద్ధాంతుని ముందుంచుచున్నాఁడు.)

దిగం—(త్రాగి) ఓహో! ఏమి యీమద్యముయొక్క మాధుర్యము! ఏమి రుచి! ఏమిగంధము! ఏమి పరిమళము! అర్హదనుశాసనములోఁబడి చిరకాల మిటువంటి సురారసములేక మోసపోతిని. ఓభిక్షుకా! నాయంగములు తిరుగుచున్నవి. నేను శయనించెదను.

బుద్ధా—అటుచేయుము. (ఇద్దఱును బరున్నారు.)

సోమ—ఓప్రియురాలా! మనకిప్పుడు వెలలేక యిద్దఱుదాసులు లభించినారు. కాఁబట్టిమనము నృత్యము చేయుదము. (ఇద్దఱు నృత్యము చేయుచున్నారు.)

దిగం—ఓభిక్షుకా! ఈకాపాలికుఁడు—కాదు కాదు—ఈయాచార్యుఁడు కాపాలికునితోఁగూడ మంగళనృత్యము చేయుచున్నాఁడు. కాఁబట్టి వీరితో మనము కూడ నృత్యముచేయుదము.

బుద్ధా—అలాగుననే చేయుదము. (అని మదముచేతసోలుచు నృత్యము చేయుచున్నారు.)

దిగం—క. "ఓపీనఘనస్తని! ఓ
కాపాలిని! భీతహరిణకమనీయాక్షీ!
మాపటి నీవు రమించిన,
నాపయిఁ జేయఁగలదేది యాశ్రీనకిచ్చేన్ ?"

(అని పాడుచున్నాఁడు.)

బుద్ధా—ఆచార్యా! ఈశాస్త్రమత్యద్భుతమయినది! ఇక్కడఁ గష్టపడనక్కఱలేకయే యభిమతార్థసిద్ధులు సంపాద్యములగుచున్నవి.

సోమ—ఇది యెంత యాశ్చర్యము! చూడు—

మ. తనియంబొందుదు రిప్సితార్థ విషయత్యాగంబు లేకీమతం
బున మోక్షప్రియు లష్టసిద్ధులఁ గరంబున్; యోగవిఘ్నంబులై
యునికిం బ్రాకృతమంత్రసిద్ధులను వశ్యోచ్చాటనాకర్షణమో
హనవిక్షోభణమారణాదులఁ దృణంబల్లెంతు రత్యంతమున్.

దిగం—ఓయీ! కాపాలికా! (ఆలోచించి) ఓరియాచార్యా! [illegible]
(అని తూలుచుఁ దిరుగుచున్నాఁడు.)

బుద్ధా—మున్నలవాటుపడినవాఁడగుటచేత నీతపస్వి మధుపానాధిక్యమువలన నెక్కుడు మత్తెక్కియున్నాఁడు. కాఁబట్టి యిప్పుడితనిమత్తు పోవుపని చేయవలెను.

సోమ—అలాగుననే చేయుదము. (అనితననోటిలోనితమ్మిదిగంబరసిద్ధాంతుని

నోటలోఁ బెట్టుచున్నాఁడు.)

దిగం—(స్పష్టుఁడయి) ఓయాచార్యా! నిన్నొక్కటి యడిగెదను. నీకిప్పుడు సురనాకర్షింపుమటయందున్న శక్తి స్త్రీపురుషుల నాకర్షించుటలోఁగూడఁగలదా?

సోమ—ఇది యేమిగొప్పయని యడుగుచున్నావు? చూడు—

మ. వరవిద్యాధరకాంతలన్! సురసతీవారంబు, నాగేంద్ర సుం
దరులన్, యక్షవిలాసినీమణుల, మద్వాంఛానుసారంబుగా
మరి యెవ్వారిగలనైన, నుజ్జగములన్ మద్గోప్యసంశ్లాఘ్యమ
త్పరవిద్యాబల గౌరవంబున సమాకర్షింపఁగాఁ జాలుదున్.

దిగం—ఓయీ! మనమందరమును మహామోహుని కింకరుల మని యిప్పుడు నేను గణితముచేతఁ దెలిసికొన్నాఁడను.

బౌద్ధు—నీవు తెలిసికొన్నదంతయు సత్యమే.

దిగం—అట్లయిన యిపుడల మనమిప్పుడు రాజకార్యమొకటియాలోచింపవలెను.

సోమ—అది యేమి?

దిగం—సత్త్వపుత్రియైన శ్రద్ధను రాజుగారి యాజ్ఞాప్రకారముగా మనము పట్టి తేవలెను.

సోమ—అతోత్తుకూఁతు రెక్కడనున్నదో నాకుఁ జెప్పుము. నేను వెంటనే దానిని నావిద్యాబలముచేత నాకర్షించి తెప్పించెదను.

దిగం—నేనిప్పుడు లెక్కవేసి నీకుఁజూపెదను. (అని బలపము పుచ్చుకొని భూమిమీఁద స్థానములువేసి గణించుచున్నాఁడు.)

శాంతి—సఖీ! ఇప్పుడు హతాశులయినవీరిమాటలు మాతల్లి నిగూఢమైనట్లు వినఁబడుచున్నవి. మనము సావధానముగా విందము.

కరుణ—సఖీ! ఆలాగుననే చేయుదము. (అని యిద్దఱు నాలకించుచున్నారు.)

దిగం—గీ. జలములను లేదు; లే దెందు స్థలమునందు!
శైలములలేదు; లేదు పాతాళమందు;
శ్రద్ధ యయ్యది హరిభక్తిసహితయగుచు
నున్న దిపుడు మహాత్ముల యుల్లములను.

కరుణ—(ఆనందముతో)సఖీ! నీవు భాగ్యశాలినివి. శ్రద్ధవిష్ణుభక్తిదేవియొక్క పార్శ్వవర్తినియయియున్నది.

శాంతి—(హర్షము నటించుచున్నది.)

బుద్ధ—మతి కాముని విడిపోయిన ధర్ముఁడెక్కడనున్నాఁడు?

దిగం—(మరల నంశాలు గణించి)

గీ. జలమునను లేఁడు; లేఁడారు స్థలమునందు;
శైలముల లేఁడు; లేఁడు పాతాళమందు;
విష్ణుభక్తితో ధర్ముండు వేడ్కఁగూడి;
యున్నవాఁడు మహాత్ముల యుల్లములను.

సోమ—(విషాదముతో) అక్కటా! మనమహారాజునకు గొప్పకష్టము వచ్చినది.

చ. తలఁపఁగ విష్ణుభక్తియె నిదానము శాశ్వతమోక్షసిద్ధికిన్;
గలసెను దానితో నపుడు కన్నన సత్త్వమూర్తిశ్రద్ధయున్;
జెలియగు కాముని న్విడిచి చేరెను ధర్ముఁడుఁగూడ నచ్చటన్;
దలఁతు వివేకుకార్యమిఁకఁ దప్పరు సిద్ధిఁబొందినట్లుగన్.

అయినను మనము ప్రాణాంతోపద్రవము వచ్చినను వెనుకతీయక స్వామికార్యమును జేయవలెను. ఇప్పుడు ధర్మశ్రద్ధలను బట్టి తెచ్చుటకయి మహాభైరవీవిద్యను బంపు చేసెదను. (అని ముగ్గురును నిష్క్రమించుచున్నారు.)

శాంతి—సఖీ! ఇప్పుడు మనమును పాతాళ మయినవీరి దుర్వ్యవసాయమును దేవి యైనవిష్ణుభక్తికి నివేదింతము. రమ్ము.

(అని నిష్క్రమించుచున్నారు.)

## చతుర్థాంకము.

[అప్పుడు మైత్రి ప్రవేశించుచున్నది.]

మైత్రి—మహాభైరవియొక్క పాతఁబడకుండ ధర్మునితోఁగూడ నాప్రియసఖి యైనశ్రద్ధను విష్ణుభక్తి కాపాడెనని ముదితవలన నేను విన్నదానను. కాఁబట్టి యీ తహతహ పడుచున్న మనస్సుతో నాప్రియసఖి నెక్కడఁ జూడఁగలుగుదును?

(అని ముందుకు నడుచుచున్నది.)

[అంతట శ్రద్ధ ప్రవేశించుచున్నది.]

శ్రద్ధ—(నాలుగు దిక్కులను జూచి భయోత్కంపముతో)

మ. వెనుకన్, మర్త్యకపాలకుండలవతిన్, విద్యుచ్ఛటావిక్షిప
ద్ఘనవద్దృష్టిన్, శిఖికీలికాకణకచాత్యంతోగ్ర, భాలేందుర
శ్మినిభోద్యత్క్షురదంష్ట్రికాంతరచలజ్జిహ్వాన్, మహాభైరవిన్
గనుచున్నట్లు వడంకుఁ జిత్తమిపుడున్ రంభాదళప్రక్రియన్.

మైత్రి—(తనలో) అయ్యో! నాప్రియసఖియైనశ్రద్ధాదేవి భయసంభ్రమో ద్భ్రాంతహృదయయయి గాలి వేగఁదలుచున్న కదళీతరుప్రకాండమువలెఁ గంపమొందు చున్నయంగములతోఁ దనలోఁ దానేదో యాలోచించుకొనుచు, దాపునకు వచ్చి నను నన్నుఁ జూడకున్నది. కాఁబట్టి నేనే యామెను బలుకరించెదను. (ప్రకాశము గా) ఓప్రియసఖీ! శ్రద్ధా! ఇదేమి? నీవు మనస్తాపముచేత నన్ను సహితము చూడకు న్నావు?

శ్రద్ధ—(చూచి నిట్టూర్పుతో) ఓప్రియసఖీ! మైత్రి!

క. చెలి? కాళరాత్రినోటను
బలుకోలలనదుమఁ జిక్కి ప్రాణముతోడన్
వెలువడుము నేను గనుఁగొనఁ
గలిగితి నీజన్మమందె క్రమ్మఱ నిన్నున్.

కాఁబట్టి నీవు దగ్గఱగా వచ్చి నన్నుఁ గౌఁగిలించుకొమ్ము.

మైత్రి—(ఆలింగనము చేసికొని) సఖీ! అట్లు విష్ణుభక్తి మహాభైరవియొక్క పరిభావము నడఁచివేసినను, నీయంగము లింకను గంపమొందుచున్న వేమి?

శ్రద్ధ—మ. వెనుకన్, మస్త్యకపాలకుండలవతిన్, విద్యుచ్ఛటావిక్షిప
ద్ఘనవిస్ఫూర్తిన్, శిఖికీలికారుణకచాత్యంతోగ్ర, బాలేందుర
శ్మ్యాభోగ్రనఖోగ్రదంష్ట్రికాంతరచలజ్జిహ్వాన్, మహాభైరవిన్
గనుచున్నట్లు వడంకుఁ జిత్తమిపుడున్ రంభాదళప్రక్రియన్.

(అని మరలఁ బతించుచున్నది.)

మైత్రి—(భయముతో) హా! హతాశురాలయిన యామె ఘోరరూపము కలది గదా? ఆప్రకారముగా వచ్చి యామె యేమి చేసినది?

శ్రద్ధ—సఖీ! వినుము—

చ. ధరణికి వేగడిగ్గనతివిధంబున భైరవి డిగ్గి, నన్ను దు
ర్భరచరణద్వయిం బొడెవి, వామకరంబున ధమ్మిల్లఁ బట్టి, యం
బరమున కేగవేగఁ, బెనుమాంసపుముద్దలు రెండు గృధ్రభీ
కరనఖరాగ్రకోటినిడి క్రక్కున నింగికిఁ బాఱు కైకొనన్.

మైత్రి—అయ్యో! అయ్యో! (అని మూర్ఛిల్లుచున్నది.)

శ్రద్ధ—సఖీ! ఊఱడిల్లుము.

మైత్రి—(తెలివి తెచ్చుకొని) తరువాత. తరువాత.

శ్రద్ధ—తరువాత నాయార్తనాదమువలన దయార్ద్రహృదయుఁ డయి—

మ. పొరిగర్జింపుము విష్ణుభక్తి యచటన్ భ్రూభంగకౌటిల్యభీ
కరమున్ నిర్భరకోపపాటలము నౌ కంటన్విలోకింపఁగా,
ధరణిం గూలెను, వజ్రపాతహతిచేతన్ భూమిపైఁ ద్రెళ్ళు సు
స్థిరభూభృచ్ఛిఖయట్లు, భైరవి శిరోస్థిప్రాంతముల్ నుగ్గుగాన్.

మైత్రి—ప్రియసఖీ! దైవవశముచేతఁ బులినోటఁ బడి వెలువడినకురంగాంగన వలెనే నీవును నీభాగ్యముచేతఁ బ్రతుకఁగంటివి. తరువాత. తరువాత.

శ్రద్ధ—తరువాత విష్ణుభక్తిదేవి "నన్నుసహిత మవమానింపఁ బ్రవర్తించుచున్న దురాత్ముఁ డయినయీమహామోహప్రేతమును నేను సమూలముగా నిర్మూలము చేసెదను" అని కోపావేశముతోఁ బలికి, నావంకఁ జూచి "ఓశ్రద్ధా! నీవుపోయి వివేకునితో నిట్లుచెప్పుము.—నీవు కామక్రోధాదులను నిగ్రహించుటకయి ప్రయత్నింపుము. అప్పుడు వైరాగ్యోదయము తప్పక కలుగును. నేనును సమయమువేచి ప్రాణాయామాదుల కుత్సాహము పుట్టించి నీసైన్యము ననుగ్రహించెదను. ఋతంభరాది దేవులు శాంత్యాదులకౌశలముచేత నుపనిషద్దేవీసంగమమువలనఁ బూజ్యుఁడవయిన నీకుఁ బ్రబోధచంద్రుఁ డుదయించు సాధనమును జేయుదును. అని సెలవిచ్చినది. కాఁబట్టి నేనిప్పుడు వివేకుని సన్నిధికిఁబోవుచున్నాను. ఇప్పుడు నీవేపనిమీఁద దినములు పుచ్చుచున్నావు?

మైత్రి—అక్కచెల్లెండ్రము మేము నలువురమును విష్ణుభక్తియొక్కయాజ్ఞచేత వివేకుని కార్యసిద్ధికొఱకు మహాత్ములయాత్మలయందు నివసించెదము.

చ. నను సుఖజీవులందుఁ, గరుణన్ ఘనదుఃఖితులందుఁ, బుణ్యకా
ర్యనిరతులందు సమ్మదిత, భ్రష్టకుబుద్ధులయందుపేక్ష, వా
రనుపఁదలంత్రు; మేమచటనుండుట నాత్మలు రాగలోభము
ఖ్యాఖిలదోషదూషితము లయ్యును గాంచును నిర్మలత్వమున్.

కాఁబట్టి యీవిధముగాఁ దోబుట్టువులమైన మేము నలువురమును వివేకాభ్యుదయమును కొఱకైనవ్యాపారముచేత వాసరములు గడపుచున్నాము. ఓప్రియసఖీ! నీవిప్పుడెక్కడ వివేకమహారాజును గనుఁగొనఁగలవు?

శ్రద్ధ—"రాఢాదేశమని యొకటియున్నది. అక్కడ భాగీరథీసమీపప్రదేశమున కలంకారభూతమయిన చక్రతీర్థమునందు మీమాంసానుగతయైన మతిదేవితోడఁ గూడ నెట్లో ప్రాణములు నిలుపుకొని వ్యాకులహృదయముతో నుపనిషద్దేవీసంగమార్థముగా వివేకుఁ డహర్నిశమును దపస్సుజేయుచున్నాఁడు." అనిదేవియైన విష్ణుభక్తియె నాతో సెలవిచ్చినది.

మైత్రి—ఓప్రియసఖీ! నీవన్చోటికిఁబొమ్ము. నేనును నాపనికిఁబోయెదను.

శ్రద్ధ—అట్లు చేయుము.

(ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

---

[అప్పుడు వివేకమహారాజును బ్రతీహారియుఁ బ్రవేశించుచున్నారు.]

వివే—ఓరి మహామోహా! ఓరిదోసకారిపీనుఁగా! ఈమహాజనులెల్ల నీవల్ల సర్వవిధములచేతను జెడిపోయిరి.

శా. జ్ఞానానందము నిస్తరంగము మహాశాంతంబు పొద్రవ్యన్మహా
త్మానూనంబు మహాప్పృతాబ్ధిజల మహా! తాగ్రిగ గందుండియున్;
వే నిస్సారమరీచికాజలమునందే మున్గుచుం దేలుచున్
బానస్నానము లాచరించెదరు. విభ్రాంతి న్విమూఢాత్మకుల్.

సంసారచక్రవాహకుఁడై యున్నమహామోహున కజ్ఞానమేమూలము. ఆ యజ్ఞానము తత్త్వబోధమువలననే నివృత్తికాఁగలదు. ఎట్లన—

గీ. అవని నజ్ఞానమూలక మైనయట్టి
వృజినసంసారవృక్షంబు పెల్లగించి
పరముఁ జూర్ప విశ్వేశ్వరోపాసనాఖ్య
[illegible]న్యాప్రబోధంబె వెరవుసుమ్ము

తలఁపఁగా [illegible] పూనినకార్యములకు దేవతలు తోడుపడుదురని తత్త్వవేత్తలు చెప్పుదురు. అందువలననే విష్ణుభక్తిదేవియిప్పుడు "నీవు కామాదులను గెలుచుట కుద్యోగింపుము; నేనును [illegible] నవలంబించెదను" అని సందేశము పంపినది. అక్కడఁ బ్రధానవీరుఁడైయున్న కాముని వస్తువిచారుఁ డొక్కఁడే జయింపఁదగినవాఁడు. కానిమ్ము. వానిని నిర్జించుటకయి యిప్పుడతనినే నియమించెదను. ఓవేదవతీ! నీవు వస్తువిచారుని బిలుచుకొనిరమ్ము.

ప్రతి—దేవరవా రాజ్ఞాపించినట్లు చేసెదను.

(అని నిష్క్రమించి వస్తువిచారునితోడఁగూడఁ బ్రవేశించుచున్నది.)

వస్తు—అయ్యో! నిర్విచారసౌందర్యాభిమానవర్ధిష్ణుఁడైన కామపిశాచునిచేతను ముఖ్యముగా దురాత్ముఁడైనమహామోహునిచేతను లోకము చెడిపోవుచున్నది.

చ. కలికి యటంచునున్, గలువకంటి యటంచును, సుభ్రువంచు, మం
జులసుముఖాబ్జ యంచు, గురుసుస్తని యంచు, బృహన్నితంబయం

చెలిమి నటించుచుఁ గాంచు భ్రమియించు రమించు బుధుండు నారి! చె
ల్వ లకుచిభ్రస్థలంబను వలంపఁడు మోహనవిచేష్టితంబులన్.

చక్కగా వస్తువిచారము చేయఁగల సూక్ష్మబుద్ధులకు సహితము మాంసాస్థిపంజరము లైన స్త్రీలు స్వభావదుర్గంధనిలయు లనియు బీభత్సవేష లనియు వైరాగ్యము కలుగకున్నది. అట్లయినప్పుడు వారియం దితరగుణారోపణము చేయుట స్పష్టమే.

మ. వరముక్తామణిహారముల్ మణిగణస్వర్ణాంగదంబుల్, నితాం
బరచిత్రోరు దుకూలవస్త్రముల్ ఘుసృణపుష్పస్రక్పరాగాదులున్ దానిపై
సరముల్ పైపయిఁ జూచి యల్పమతు లిచ్ఛం గాంక్షతు రమ్మోహమున్
దరనాశల్ నరకార్ధనామలనుచుం దర్కింతు రుజ్జ్వన్మతుల్.

(ఆకాశమువంకఁ జూచి) ఓపాపీ! చండాలా! సిరికామా! అనావలంబనముగా వచ్చి వీపీలాగున జనులను వ్యాకుల పెట్టుచున్నావేమిరా? ఓసరో! కామావిష్టుఁడు—

మ. తనుఁ గామించెను బాలయీమె, యొలమిన్ నన్నిప్పుడంగాంక్షచూ
చెను, నీయూర్పుల జేర్చి కౌఁగిటను జేర్చెన్ న, న్ననున్ గావిరా; యో
ఘనమూర్ఖా! నినుఁ గాంచెనెవ్వతె? నినుం గామించెనెవ్వర్తె యం
గన మాంసాస్థుల బుంగ; లోపలి నింకానుండె వీక్షించెదున్.

ప్రతీహారి—ఓమహానుభావా! ఇటురమ్మ.

ఇద్దఱు—(ముందుకు నడుచుచున్నారు.)

ప్రతి—అదె మహారాజాసీనుఁడయియున్నాఁడు. నీవాతనసన్నిధికిఁ బొమ్మ.

వస్తు—(దాపునకుఁ బోయి) దేవా! జయమగుఁగాక! జయముగుఁగాక! వీఁడె వస్తువిచారుఁడు దేవరకుఁ బ్రణమిల్లుచున్నాఁడు.

వివే—వస్తువిచారా! ఇక్కడఁ గూర్చుండుము.

వస్తు—(కూరుచుండి) దేవా! మీ సేవకుఁడు వీఁడి దేచ్చియున్నాఁడు. ఆజ్ఞ యేమో యనుగ్రహింపవలెను.

వివే—మహామోహునితో మనకు యుద్ధము సంప్రాప్తమయినది. అక్కడ బ్రధానవీరుఁడు కాముఁడు. వానికిఁ బ్రతివీరునిగా మేము నిన్ను నిరూపించినాము.

వస్తు—దేవరవారు నన్నిట్లు సంభావించుటచేత ధన్యుఁడనయినాఁడను.

వివే—ఇఁక నీవేయాయుధముచేత గాముని జయించెదవు?

వస్తు—ఓహో! వంచకుఁడా! వానిని వ్వవిచారయిదమ్మలు. పూవిల్లునిగా మూని జయించుటెంతపని? ఇక్కడఁ గూడ శస్త్రగ్రహణ మపేక్షింపవలెనా? దేవరవారు చిత్తగింపుఁడు—

ఉ. ఇంద్రియమార్గమందు మనసేగక యుండఁగ దారిమూసెదన్;
చంద్రనిభాస్యలం దలఁచినన్, ముఖపద్మ మావరించినన్,
సాంద్రవికారముల్ గలుగు; సాతులు కోఁతలకై యొనర్తు లందు, రా
జేంద్ర! పరీక్షణంబు మదినెంచుము మేఁ గామునియొప్పు మాపెదన్.

వివే—మేలు! మేలు!

వస్తు—అంతేకాక,

చ. లలితపులినస్రవంతుల, నితాంతపతజ్ఝరచిత్రశోభలాం
చితగిరులన్, సుసాంద్రసుగీతలపుణ్యవనవ్రజంబులన్,
యతిబుధసంగతిం దనరి, వ్యాసవినిర్మితశాంతివాక్యముల్
ధృతిఁ జదివింప నవ్విన, నిఁకెక్కడికాముఁ డిఁకేటికామినుల్?

శాంతివాణియే కామునికిఁ బ్రహ్మాస్త్రము. అట్టినారి యొక్కతె జయింపఁబడిన పక్షమున, తక్కినయోధులందఱును విఫలప్రయత్నులయి భంగమును బొందుదురు. ఎట్లన—

ఉ. గండనుఁ గాముఁ డీరీతిఁ, గర్వలరాయఁడు, బూవుఁదోఁటలం
దండఫుఁ బాటపాడు మధుపాళుల నొప్పవసంతకాలమున్,
మందకపంబవాయువులు, మంద్రపరాగ్రాలసద్దినంబులన్,
డింపనికామమిత్రములు; నిర్జితులింకను ద్రుంగఁగల్చినన్.

ఇఁకఁ గాలవిలంబము చాలును ఇప్పుడు దేవరయాజ్ఞ యేమి?)

క. ఉరుతరవిచారశరముల
నరిబలములఁ గూల్చి నేన యడఁచెదఁ గామున్;
గురుసేనఁ ద్రుంచి పార్థుఁడు
శరధారల సింధురాజుఁ జంపినకరణిన్.

వివే—(ప్రసాదపూర్వకముగా) మంచిది, నీవు శత్రువిజయముకొఱకు సన్నద్ధుఁడవు కమ్ము.

వస్తు—దేవరవా రాజ్ఞాపించినట్లు చేసెదను. (అని ప్రణమిల్లి నిష్క్రమించు చున్నాఁడు.)

వివే—వేదవతీ! నీవుపోయి క్రోధునిజయించుటకు నిమిత్తము క్షమను బిలుచుకొని రమ్ము.

ప్రతీ—దేవరయాజ్ఞాపించినట్లు చేసెదను. (అని నిష్క్రమించి క్షమతోఁగూడ ప్రవేశించుచున్నది.)

క్షమ—ఉ. క్రోధమహాంధకారఘనదుర్గ్రహకటభ్రుకుటీతరంగరౌ
ద్రోద్ధతి ఉగ్రసాంద్రకిరణారుణచక్షులు నా మహోపవ

క్రోధమహోష్ణతోయములు నల్గక శాంతుఁడు, వీతమోహనన్
స్థానులు నిశ్చలాత్మమలసాగరతుల్య గభీరులెంతయున్.

(క్షమాసపూర్వకముగాఁ దన్నుఁజూచుకొని)

ఉ. లేదు వచోఘకఠోరతయు; లేదు శిరఃపరిపీడనంబునున్;
లేదు మనఃపతాపమును; లేదు శరీరవిఘాతనంబునున్;
లే దలుహింస యాదిగ గణింపఁగఁగల్గు ననర్థయోగమున్;
క్రోధగ నేనె తద్ధయును క్రోధజయంబున [illegible].

(ఇద్దఱును ముందుకు నడుచుచున్నారు.)

ప్రతీ—అదె మహారాజుగారు. ప్రియసఖీ! [illegible]

క్షమ—(సంచరించి) దేవా! జయము గుఁగాక! జయమగుఁగాక! ఇదిగో దేవరవారి దాసురాలయిన క్షమ సాష్టాంగప్రణామము చేయుచున్నది.

వివే—ఓక్షమా! ఇక్కడఁ గూరుచుండుము.

క్షమ—(కూరుచుండి) దేవా! ఈసేవకురాలెందునిమిత్తము పిలిపింపఁబడినదో యాజ్ఞయిండు.

వివే—ఓక్షమా! మాకిప్పుడు సంప్రాప్తమయిన యుద్ధమునందు దారుణుఁడయిన క్రోధుని నీవు జయింపవలెను.

క్షమ—దేవరవారి యనుగ్రహమువలన నేను మహామోహునిసైన్యమును జయించుటకు సమర్థురాలనగుదును. ఇఁక నాతని యనుచరమాత్రుఁడైన క్రోధుఁ డెంత? నేనా పనిని శీఘ్రముగానే నిర్వహించెదను.

ఉ. అన్నట దేవయజ్ఞపితృయజ్ఞతపోధ్యయనక్రియాదు లె
న్నెన్ని యకారణంబ సమయించెడువానిని బాపకర్మునిన్
గన్నుల నిప్పుకల్ కురియఁ గ్రక్కెడువాని నధింతుఁ గ్రోధునిన్
మున్ను లలద్రకాళి యధముఁ మహిషాసురుఁ జంపినట్టుగన్.

వివే—ఓక్షమా! ఇప్పుడు క్రోధవిజయోపాయము నాకు వినిపింపుము.

క్షమ—దేవా! విన్నవించెదను వినుఁడు.

చ. పురుషుఁడు క్రుద్ధుఁడైనచోట నగుమోము, దురాగ్రహుఁడైనచోఁ బ్రసాదమున్,
పరుషవచస్కుఁడైనచోఁ గుశలవార్త, ప్రమోదము తోడనోర్చుచో
నెరపఁగఁ జెల్లుఁ; బొందుచు రసిర్జితచిత్తులు దైవికాపదు
త్కారము నైనఁ; గ్రోధభటు మెట్టుకల్గు దయారసాభాసంబులన్?

వివే—సాధు! సాధు!

క్షమా—దేవా! క్రోధుని జయించుటవలననే హింసాపారుష్యమానమాత్సర్యాదులు సహితము జయింపఁబడినవారగుదురు.

వివే—మంచిది. నీవు శత్రువిజయముకొఱకు సంసిద్ధురాలవు కమ్ము.

క్షమ—దేవరవారాజ్ఞాపించినట్లు చేసెదను. (అని నిష్క్రమించుచున్నది.)

వివే—వేదవతీ! లోభుని జయించుటకయి సంతోషుని పిలుచుకొని రమ్ము.

ప్రతీ—దేవర సెలవిచ్చినట్లు చేసెదను. (అని నిష్క్రమించి సంతోషునితోఁ గూడఁ బ్రవేశించుచున్నది.)

సంతో—(ఆలోచించి జాలితో)

చ. ప్రతివనమందు స్వేచ్ఛముగఁ బండ్లు లభించును భూరుహంబులన్;
హితవుగ నెల్లచో దొరకు నేర్లను జల్లని స్వాదుతోయముల్;
పరిమళయంపఁ జిగుర్చు పల్లవముల్ సుఖశయ్య కింపుగా;
నతికృపణాల్ శ్రితుంపకారు దక్కఁగుఁ దయున్ ధనికాంగణంబులన్.

(ఆకాశమువంకఁ జూచి) ఓరిమూర్ఖా! లుబ్ధా! నీయీ వ్యామోహము దురుచ్ఛేదము గదా?

చ. ధనమ్ము గన్నిక్షకాంక్షజ ధార స్పృహా దగగొన్న నీవు నా
ఘనుఁ గన, నెన్నిసార్లు చెడిపోవఁగలేవు ధనాప్తియత్నముల్?
మానుకొంటివా? యాశ నీవు మానవటయ్యెను; నేఁడునాఁడు గాఁ
దునుఁగను నీమనం బశనితో శిలతో నదిచేయఁగాఁబడెన్.

లోభాంధకారహతుఁడవయిన నీయీ చేష్టితము మనస్సునకాశ్చర్యము కలిగించుచున్నది.
ఎట్లనిన—

ఉ. ధనమార్జించెదనంచుఁ, బ్రాప్తమగు విత్తంబింక హెచ్చింతు నం
చును, లాభంబును వృద్ధిఁ జేరఁజెదనంచున్, సొమ్ము ధ్యానింతు వీ
వనిశంబున్; గన నన్నిటిందినెను యాయాశాపిశాచంబు క్ర
క్కున లోభాంధతమోవృతున్ నిను మెసంగున్ వెక్కసం బక్కటా!

మఱియును,

చ. ధనము గడించుటే మొదటఁ దద్దయుఁ గష్టము; కల్గ నాపయిన్
ధనమునకున్ క్షయంబును వినాశము రెండు వియోగమార్గముల్;
ధనము నశింపఁ గల్గును వ్యథల్; సిరిఁ గూర్చమిఁ గల్గ వావ్యథల్;
ధనమును గూర్చుచుండుటయొ దానినిఁ గూర్చుటొ మేలు చెప్పుమా.

అంతేకాక,

మ. అనయంబున్ నటియించు మృత్యువు శిరంబందున్; జరాపన్నగం
బును మ్రింగు న్నిను; విశ్వమున్ దినుఁ దమఃపుత్త్రాదులౌగ్ర్యగ్రహముల్;
ఘనబోధాంబులఁ బాపి లోభరజమున్ గాఢాజ్ఞతాజన్యమున్,
క్షణ మానందసుధాంబుధిన్ మునుఁగుమా శశ్వత్సుఖం బబ్బెడిన్.

ప్రతీ—వీరె ప్రభువారు. ఓ మహానుభావా! ఈయన సన్నిధానమునకుఁ బొమ్ము.

సంతో—(సమీపమునకుఁబోయి) స్వామీ! జయమగుఁగాక! జయమగుఁగాక! వీఁడె సంతోషుఁడు. (అని ప్రణమిల్లుచున్నాఁడు,)

వివే—ఇక్కడఁ గూర్చుండుము. అని సన్నిధానమునందుఁ గూరుచుండఁబెట్టుకొనుచున్నాఁడు.)

సంతో—(వినయముతోఁ గూరుచుండి) ఈభృత్యజనునిపని యేమో దేవర యాజ్ఞాపింపవలెను.

వివే—నీప్రభావము లోకవిదితమయినది. కావున యిప్పుడు బహుభాషలతోఁ బనిలేదు. నీవు లోభుని జయించుటకయి వారణాసికిఁ బోవలెను.

సంతో—దేవర యాజ్ఞాపించినట్లు చేసెదను.

చ. కలయ మెలంగుచున్ బహుముఖంబుల మ్రుగ్గఁగ మ్రుగ్గియుంచి లో
కులను, దేవభూసురమహావధబంధనలబ్ధవృద్ధియై,
వెలసినలోభునిన్ బరిభవించి జయించెదయున్నతధస్మరున్,
బలముని మున్ను దాశరథి పఙ్క్తిముఖున్ నుఱుమాడినట్లుగన్.

(అని నిష్క్రమించుచున్నాఁడు.)

[అప్పుడు వినీతవేషుఁడైనయొక పురుషుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

పురు—దేవా! విజయప్రయాణమంగళములు జరుపఁబడినవి. మహాహార్తికులు పెట్టిన విజయయాత్రానమస్కారమును సమీపించినది.

వివే—అట్లయిన మొదల సేనాపతులు సైన్యమును బయలుదేఱుటకు నియమింపవలెనని చెప్పు.

పురు—దేవరవారాజ్ఞాపించినట్లు చేసెదను. (అనినిష్క్రమించుచున్నాఁడు.)

[తెరలో]

చ. పటుకటదానమత్తమహపంబులఁ గూర్పుఁడు సద్ద్విపంబులన్;
బటిమ నిడుంకుతేజులకు వాయుజవంబుల వారువంబులన్;
భటులొనరింపుఁ డీటెల నభ మ్మసితాబ్జమహావనమ్మవన్;
జటులకృపాణులు వెసం జనుఁ డాశ్వికులార! శ్రేణులై.

వివే—మంచిది! మంగళస్నానము లాచరించి నేనును బ్రయాణమయ్యెదను. (పారిపార్శ్వకునితో) సంగ్రామోచితమయిన రథము నాయత్తపఱచి తీసుకొని రమ్మని సారథి కాజ్ఞాపింపుము.

పారి—దేవరవారాజ్ఞాపించినట్లు చేసెదను. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

[అప్పుడు యుద్ధరథమును సిద్ధముచేసికొని సారథి ప్రవేశించుచున్నాఁడు.]

సార—దేవా! ఇదిగో రథము సిద్ధముగా నున్నది. దేవరవారు రథారోహణము చేయవచ్చును.

వివే—(మంగళవిధులను నిర్వర్తించి రథారోహణము నభినయించుచున్నాఁడు)

సార—(రథవేగము నిరూపించి) దేవా! చిత్తగింపుఁడు చిత్తగింపుఁడు.

మ. ప్రదురోద్ధూతరజశ్ఛటానుమితశుంభద్యానధావత్ఖురా
గ్రదయేమత్స్వచుండితోర్వ్యపరిభాగంబుల్ మహావాహముల్
ప్రవలన్మంథరమధ్యమానజలధిధ్వానాగ్రఘోషంబుగా
నుపతప్రోషిని వ్యోమమార్గమున నోహో! తేరుఁ గొంపోయెడున్.

ఇదిగో సమీపమునఁ ద్రిభువనపావనమైన వారణాసీనగరము దృష్టిపథమునఁబడినది.

శా. భానూద్యన్ముత్రపతజ్జగోదితనితాంతధ్వానసంయుక్తముల్ ;
నీరేజారికరప్రభాధవళముల్, వెల్గొందు సౌధాగ్రముల్ ?
భూతిప్రేక్ష్యమునై శరద్ఘనజీమూతాంతరాజత్కటిన్
చిత్ప్రామ్యంబులవై పతాక లెసఁగున్ జిత్రమ్మువలె నిమ్మడలన్.

ప్రసూనఫలలగ్నమధుకరనికరఝంకారముఖరంబులును వికసితకుసుమవిసరవిగళన్మకరందవర్షాతిశయధురంధరంబులును నానాప్రసూనసుగంధబంధురంబులును శ్యామాయమాననిబిడచ్ఛదచ్ఛాయావనీరుహసమూహారంబులును నగుపురోద్యానప్రదేశంబులవిగో సమీపంబునఁ గానవచ్చుచున్నవి. ఈవాయువులు సహితమిక్కడఁ బాశుపతవ్రతమును గ్రహించినతాపసులవలెనే కానఁబడుచున్నవి. ఎట్లన—

చ. సురనదినీటఁ దేలి, సురజోభసితంబు కరంబుఁ దాల్చి, యీ
శ్వరునకు నర్చనల్ సలుపుచాన్వన మీఁదను బూలు రాల్చి, ని
ర్భరమధుపస్వనంబునను పాటలు చాలఁ జెలంగ, వాయువుల్
హరనుతు నృత్యముల్ సలుపుఁ గంపమునొందులతాభుజంబులన్.

వివే—(ఆనందముతోఁ జూచి)

మ. హృదయాకర్షకమయ్యెఁ జంద్రమకుటుం డింత నీకాశి, తాఁ
బదమై ముక్తికి విద్యయట్లు, గమమార్పన్ స్వప్రభానందమై ?

యిదె భూదేవికి శృంగారముక్తాసరమై యొప్పొందెడిన్ గంగి స్వ
ర్గదిఁ, బ్రక్కెంబునఁ గాశి కనఁగన్ నగుచు శ్వేతవ్యాజహాసంబునన్.

సారథి—ఓ దేవా ! చూచుచుండు, చూచుచుండు ఇది గంగాతీరమున కలంకార భూతమును త్రిభువనపావనము నైన శ్రీమత్త్రిలోకగురు విశ్వేశ్వరాఖ్యమహాదేవుని యాలయము.

వివే—(హర్షముతో) ఓహో !

క. మును చెప్పిరి యీ దేవుం
డనఘుఁడు క్షేత్రాధినాథుఁ డని శిష్టుల్ ?
తనువులిట విడిచినంతనె
ఘనపుణ్యాత్ములు ధన్యాత్ములు కలియుదు రతనిన్.

సార—దేవా చూచితివా. చూచితివా. అదిగో మనలను జూచినమాత్రముననే కామక్రోధలోభాదు లిక్కడనుండి దూరముగాఁ దొలఁగుచున్నారు.

వివే—వారట్లే యగుదురు. కానిమ్ము నేనీయాలయమునందుఁ బ్రవేశించి యభీష్టసిద్ధికొఱకు భగవంతునకు నమస్కరించెదను. (అని రథమునుండి దిగి గుడిచొచ్చి చూడ్కి నిగిడించి) ఓ మహాదేవా ! నమస్కారము నమస్కారము నన్ను దయఁ జూడుము.

క. కావింతు నమస్కృతులివె
సోమామలజ్ఞానదేహ ! సోమార్ధధరా !
సోమార్కత్రిలోచన !
వేడుకొన నొసంగు నాకు శ్రేయఃప్రాప్తిన్.

(అని నమస్కరించుచున్నాఁడు)

సార—దేవా ! ఇది త్రిభువనగురుఁడైన యాదికేశవస్వామి యాలయము.

వివే—అట్లే కానిమ్ము (అని వెళ్ళి యాదికేశవస్వామికిఁ బ్రదక్షిణము చేసి) ఓ భగవంతుఁడా ! జయమగుఁగాక ! జయమగుఁగాక !

దండకము. అసురనయచమూచక్రమౌళిమణిశ్రేణి నీరాజితోపాంతపాదద్వయాంభోజ ! రాజన్నఖద్యోతకిమ్మీరితస్వర్గపీఠా ! స్ఫురద్దైత్యతేజఃభ్రాంతిసంతానసంతప్తవందారుసంసారనిద్రాపహారైకదక్షా ! కుమామండలోద్ధారసంభారసంఘృష్టదంష్ట్రాగ్రకోటిస్ఫురచ్చైలచక్రా ! క్రమాక్రాంతలోకత్రయా ! బాహుబలప్రోద్ధతాభీలగోత్రాగ్నదగ్ధప్రతిన్యాగ్రితాఖండలోద్వేజితాకాండచండాంబువాహాతివర్ష ! తసన్నోభలత్రాణవిస్మారితాశేషవిశ్వా ! ప్రభూతాంశ ! దైతేయలక్ష్మీసముత్సీకసంకీర్ణపిండారసందోహసంయామికచ్ఛ

శేషాహీనోద్యానహర్మ్యాధిపా! త్రస్యద్గర్త్యోద్ఘనక్షుప్తటీపాటవాకుంఠభాస్వన్నఖశ్రేణి పక్వశ్రస్తనిస్తారకక్షాంకయుగ్మాలోకా! త్రిలోకదివ్యమృత్యుభోద్దండకంఠాస్థికా ఖచోన్నాత్రిక్షితోద్దామవిక్రమస్ఫురద్గర్జ్యద్ధూళ్లాసితోద్దామహర్షోద్దండమహోద్దండ! ఖండేందు సూనాహస్తప్రియా! ప్రాణనర్దండవిభ్రాంతమందారవలయస్ఫురద్గాంభీర్యప్రోత్ఫుల్లశ్రీభుజావల్లి సంశ్లేషసంక్రాంతపీనస్తనాభోగపత్రావళీవిలాంఛితోరస్థలా! స్థూలముక్తాఫలోదార హారప్రభామండలప్రసృతగాత్రకాంత! వైకుంఠ! సప్తభక్తసందోహసంసారమోహాబ్ధిపంకైవ భోగీదయాం జిష్ణు నాకో మహాదేవ! దేవా! నమస్తే నమస్తే నమః॥

(అని సాష్టాంగప్రణామము చేసి బహుళదేశి చూచి) మంచిది ఇదియే మనకు నివాసార్హమయిన ప్రదేశము. ఇక్కడనే మన సేనలను విడియించెదను.

(అని యిద్దరును నిష్క్రమించుచున్నారు)

# పంచమాంకము.

[అప్పుడు శ్రేష్ఠ ప్రవేశించుచున్నది]

శ్రేష్ఠ—(ఆలోచించి) హా! దైవమా! సుపరీక్షయుయిన దేవదేవా!

గీ. శాంతిసారంబునను సంభవిల్లు
క్రోధశిఖి నిర్దహించును గులము లెల్లఁ?
ఘనసమీరాహత మహీజఘట్టనమునఁ
గలుగు దహనంబు వనమెల్లఁ గాల్చునట్లు.

(కన్నీరు విడుచుచు) అక్కటా! దారుణమయిన సోదరమరణ దుఃఖానలము కలఁగినవారికి ఎలను దుర్వారమయినదిగా నున్నది. అది వివేకమేఘపాతముల చేత నయినను జల్లారదు. ఎట్లన—

చ. స్థిరగురువస్తువుల్ గిరులు నిరవములు సంద్రములున్ నశింపఁగా,
నరులననెంత, యాత్మలు కనత్ప్రణకల్పాలు మృత్యుదృష్టికిన్.
పొరిఁబొరి బంధుదుఃఖభవమోహ మొకేటికో వివేకమార్గ్పఁగా,
నిరిసు శోకవహ్ని దహియించెఁ జిత్తము నట్టులయ్యెనున్.

క్రూరస్వభావులయినను గాంధారోద్భవులగు సోదరులు కథాశేషులగుటవలన నాగ[illegible] ఉల్లయినది.

క. భీకరశోకాగ్నిశిఖా
నీకము శిథిలములొనర్చు నెఱుఁగుల నెల్లన్
పైకొలుపు దేహశోషముఁ?
ప్రాకటముగ నంతరాత్మ వడిగ దహించున్.

(ఆలోచించి) "బిడ్డా! శ్రద్ధా! నేనిక్కడనుండి హింసాప్రధానమయిన యుద్ధమును జూడలేను కాఁబట్టి నే నీకాశీపురమును విడిచి సాలగ్రామమను పేరుగల విష్ణుక్షేత్రమునందుఁ గొంతకాలము గడపెదను. నీ విక్కడకువచ్చి వృత్తాంతమును జరిగిన క్రమమున నాకు నివేదింపుము" అని విష్ణుభక్తిదేవి నాకాజ్ఞాపించినది కాఁబట్టి యాదేవిసన్నిధానమునకుఁ బోయి యీసమగ్రవృత్తాంతము సర్వమును నేనామెకు విన్నవించెదను (ముందునకు నడిచి చూచి) ఇది యా చక్రతీర్థము. ఇందు సంసారసాగరోత్తారకమయిన నావకుఁ గర్ణధారుఁడైన భగవంతుఁడగు శ్రీహరి ప్రత్యక్షముగా వాసము చేయుచున్నాఁడు (ప్రణమిల్లి) ఇదిగో మునులచే నుపాస్యమానురాలయిన విష్ణుభక్తిదేవి శాంతితో నేదో యాలోచించుచున్నది. నేనామెకు సమీపమునకుఁ బోయెదను (అని ముందుకు నడుచుచున్నది.)

[అంతట విష్ణుభక్తియు శాంతియుఁ బ్రవేశించుచున్నారు]

శాంతి—అమ్మా! మీరు ప్రబలచింతాసంతప్తహృదయ లయి యున్నట్లు కానఁబడుచున్నారు.

విష్ణు—బిడ్డా! మహావీరతుల్యాకారమయిన యీ ఘోరయుద్ధమునందు బలవంతుఁడైన మహామోహునితోఁ బ్రతిఘటించిన పుత్రప్రాయుఁడైన వివేకుని వృత్తాంత మేమయినదో తెలియకపోయెనని నామనస్సు వ్యగ్రమగుచున్నది.

శాంతి—దేవీ! ఇక్కడ విచారింప వలసినపని యేమున్నది? దేవిగారియనుగ్రహమున్నందున వివేకమహారాజునకు విజయము నిశ్చయమని నేనెఱుఁగుదును.

విష్ణు—బిడ్డా.

క. ఘనధర్మపక్షబలమున
ననివార్యంబుగ లభించు నభ్యుదయంబుల్?
విను మట్లయ్యును, సుహృదుల
మనసెపుడు నపాయశంక మతిమతిపూన్.

అంతేకాక శ్రద్ధ యింతతడవు రాకుండుట మనస్సునకు సందేహము పుట్టించుచున్నది.

శ్రద్ధ—(సమీపమునకుఁబోయి) భగవతీ! ప్రణమిల్లుచున్నాను.

విష్ణు—శ్రద్ధా! నీవు క్షేమముతో వచ్చితివా?

శ్రద్ధ—దేవిగారి యనుగ్రహమువలన.

శాంతి— అమ్మా! పరిహాసము చేయుచున్నాను.

శ్రద్ధ— పుత్రీ! నన్నాలింగనము చేసికొమ్ము.

శాంతి—(తల్లిని కౌఁగిలించుకొనుచున్నది)

శ్రద్ధ—బిడ్డా! విష్ణుభక్తి దేవిప్రసాదము చేత మునిజనమనోనివాసమును బొందుము.

విష్ణు—అక్కడ నేమి జరిగినది;

శ్రద్ధ—దేవిగారికిఁ బ్రతికూలముగాఁ బ్రవర్తించువారికిఁ దగినట్లు జరిగినది.

విష్ణు—అది సవిస్తరముగాఁ జెప్పుము.

శ్రద్ధ—దేవీ! అవధరింపుము దేవి యట్లాదికేశవాలయమునుండి వెడలఁగానే తనపాటలవర్ణమును గొంచెము విడిచి సూర్యుఁడు ప్రకాశించుచుండగా విజయఘోషాహూయమానానేక వరవీరబాహుళీసింహనాదబధిరితదిగంతంబును సతతోద్ధతతురగఖరతరఖురఖండితభూమండలోచ్చలద్విపులరజఃపటలాంతరితభాస్కరబింబంబును త్కటబలతరకర్ణతాళాస్ఫాలనోచ్చలితమదకరికుంభసిందూరసంధ్యాయమానదళదిశంబును బ్రళయజలధరధ్వానభీషణంబును నగు వారియొక్కయు మనయొక్కయు సైన్యసాగరము సన్నద్ధమయి యున్నప్పుడు వివేకమహారాజు మహామోహమహారాజునకు నైయాయిక దర్శనుని దూతనుగాఁ బంపెను. అతఁడు పోయి మహామోహునితో నిట్లనియె—

మ. చను, విష్ణ్వాలయపుణ్యకాననదీ సాన్నిధ్యభక్తాంతరం
గనివాసంబు త్యజించి, మ్లేచ్ఛమహి కేఁగవే భృత్యవర్గంబుతో ?
చనకున్నన్, గరవాలదారితభవత్సర్వాంగ ధారోత్కరత్
ఘనరక్తంబులు ద్రాగఁ గాంతు రిదె నక్రుల్ మ్రింగు మాంసముల్.

విష్ణు—తరువాత తరువాత.

శ్రద్ధ—దేవీ! తరువాతఁ గోపముచేత వికటలలాటతటతాండవితభ్రుకుటియై మహామోహుఁడు—"ఈదుర్నయపరిపాకఫలము వివేకప్రీత మనుభవించును గాక!" అని పలికి, తానే మొట్టమొదటఁ బాషండాగమబృందములను పాషండశాస్త్రసహితముగా యుద్ధమునకుఁ బురికొల్పెను. ఈలోపల మనసైన్యముఖమునందు,

గీ. వేదవేదాంగతతు లుపవేదసమితి
స్మృతిపురాణేతిహాసాదు లెలమిఁ గొలువఁ,
జంద్రనిభకాంతితో సరస్వతి, సరోజ
కర యగుచు నిల్చె నాకస్మికముగ వచ్చి.

విష్ణు—తదనంతరము.

శ్రద్ధ—దేవీ ! అప్పుడు వైష్ణవ శైవ సౌరాదులయిన సర్వాగమప్రబంధములును సరస్వతీదేవి సకాశమునకు వచ్చెను.

విష్ణు—అటుతరువాత.

శ్రద్ధ—తదనంతరమున—

శా. వేదమీమాంస, సరస్వతీసతిపురోవీధిన్ రణోత్సాహయై,
ప్రాముఖ్యస్థితి న్యాయకాపిలమహాభాష్యాదిసద్గ్రంథస
స్తోమంబు లోఁగొనుచుంగ ధర్మయుతియై, శుద్ధాద్యుతన్యాయకో
ర్భిమాకారిణి నిల్చె, దుర్గారణిన్, వేదత్రయీ నేత్రియై.

శాంతి—స్వభావప్రతిపక్షము లయినయాగము న్యాయశాస్త్రప్రబంధము లొక్కటిగాఁ గలియుట యెట్లు సంభవించినది ?

శ్రద్ధ—పుత్రీ !

క. ఇతరేతర వైరమునన్
సతము మెలఁగు నేకవంశజాతులు తమకున్
క్షితిలోపల నవమానం
బితరులచేఁ గల్గుచోట నేకముకారే ?

వేదప్రసూతము లయినతమకు లోలోపల విరోధమున్నను, వేదసంరక్షణముకొఱకును నాస్తికపక్షాధిక్షేపణముకొఱకును శాస్త్రసంఘముల కైకమత్యము కలుగును. ఆగమ సముదాయములో సహితము విరోధము తత్త్వవిచారములఁ గానరాదు. ఎట్లన—

శా. శాంతం బద్వయ మవ్యయం బజము శశ్వద్బ్రహ్మ, మాతత్త్వము
శ్రాంతం బాగమపంక్తిచే సగుణతన్ బ్రహ్మచ్యుతేశాఖ్యలన్
సంతోషప్పన్ బహుధా స్తుతింపఁగఁబడున్ ? నానాగమశ్రేణి సం
క్రాంతింబొందు నొకబ్రహ్మమందునె, సముద్రంబందు నేఱ్లున్ బలెన్.

విష్ణు—తరువాత ? తరువాత ?

శ్రద్ధ—దేవీ ! తరువాత నిరువాఁగునందును నిరంతరశరనికరధారాసంపాతోపద్రుతమ్మద్దిన లగుకరితురగరథపదాతులకును నుభయపక్షయోధజనులకును సంకులసమరంబు సంప్రాప్తమయ్యెను. అప్పుడు,

మ. ప్రవహించె న్నదులసృక్తోయములఁ, గ్రవ్యాస్ఫారపంకంబులున్,
వివిధోద్వృద్ధనకంకరంకనివహోభీలావకీర్ణాంబులున్,
నవనారాచవిభిన్నహస్తిగిరిశీర్ణభ్రష్టవేగోల్లస
ద్ధవళచ్ఛత్రసమూహహంసములు నైతద్వ్యూహతరంగంబుగన్.

ఆమహాదారుణసంగ్రామంబునందు బరాకరపత్నీక్రోధిత్వముచేతఁ బాషండాగమ బృందమును ముందుంచుకొని వచ్చినలోకాయతికతంత్రసముదాయము మాన్యాన్యసైన్య విమర్దనముచేత విధ్వస్తమయ్యెను; అనంతరము పాషండాగమజాలము నిర్మూలమగుట చేతసదాగమసాగరప్రవాహముచేతఁ గొట్టుకొనిపోయెను. తదనంతరము సౌగతాగమ సముదాయములు సింధుగాంధారమాగధాంగపారశీకవంగకళింగాది మ్లేచ్ఛప్రాయదేశము లఁ బ్రవేశించెను. పాషండదిగంబరకాపాలికాద్యాగమసంచయంబులు పామరబహుళంబు లైన పాంచాలమాళవాభీరావర్తసాగరానూపదేశములయందు నిగూఢముగా సంచరించు చున్నవి; న్యాయానుగతమయిన మీమాంసచేత గాఢప్రహారజర్జరీకృతములైన నాస్తికతర్కసమూహంబులు తమయాగమసందోహంబులు పోయినదారినే పోయినవి.

విష్ణు—అటుతరువాత,

శ్రద్ధ—అటుతరువాత వస్తువిచారునిచేతఁ గాముఁడు హతుఁడైనాఁడు; క్షమ చేతఁ గ్రోధపారుష్యహింసాదులు హింసింపఁబడినారు; సంతోషునిచేత లోభతృష్ణా దైన్యానృతవాద పైశున్యస్తేయపరిగ్రహులు నిగ్రహింపఁబడినారు; అనసూయచేత మత్సరుఁడు జయింపఁబడినాఁడు; పరోత్కర్షసంభావనునిచేత మదుఁడుసంహరింపఁ బడినాఁడు; పరగుణాధిక్యునిచేత మానుఁడు ఖండింపఁబడినాఁడు.

విష్ణు—(హర్షముతో) చక్కఁగా జరిగినది. ఇఁక మహామోహునికథ యేమయినది?

శ్రద్ధ—దేవీ! మహామోహుఁడు యోగవిఘ్నసహితుఁడయి యెక్కడనో యడఁగి యుండుటచేత నాతనిజాడ తెలియరాకున్నది.

విష్ణు—అట్లయినచో మహానర్థశేషమింకను నిలిచియేయున్నది. అతఁడు పరిహరణీయుఁడు. ఎట్లన—

క. పరమాదరపరుఁ డగుచున్,
శ్రీరసంపదఁ గోరుశేముషీమంతుం డీ
దరిశేష మగ్నిశేషము
గురుతరఋణశేష ముంచఁగూడదుసుమ్మీ.

ఇఁక మనస్సుయొక్క వృత్తాంతమేమి ?

శ్రద్ధ—దేవీ! పుత్రపౌత్రాదిమరణజాతశోకావేశముచేత నాతఁడు ప్రాణత్యాగము చేయనిశ్చయించుకొన్నాఁడు.

విష్ణు—(చిఱునవ్వునవ్వి) ఇదియంతయు నిట్లయ్యెనేని మనము కృతార్థతను బొందినారము; పురుషుఁడును బరమానందమును బొందును. అయిననదురాత్ముఁడయిన యతఁడు ప్రాణత్యాగ మేల చేసికొనును?

శ్రద్ధ—ఉపనిషద్దేవి ప్రబోధోదయముకొఱకు గృహీతసంకల్పురాలయి యున్నందున నతఁ డీవిధముగా శరీరముతోఁ జిరకాలముండఁడు.

విష్ణు—అగుఁగాక! వైరాగ్యోత్పత్తికొఱకు వైయాశకియైన సరస్వతిని నేనాతని కడకుఁ బంపెదను.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రవేశకము.

---

(అప్పుడు మనస్సును, సంకల్పుఁడును, ప్రవేశించుచున్నారు.)

మన—(కన్నీటితో) హా! పుత్రికలారా! ఎక్కడకుఁబోయినారు! ఒక్కసారి మీప్రియదర్శనమిండు. ఓశౌరి కుమారులారా! రాగద్వేష మద మాన మాత్సర్యులారా! నన్నుఁ గౌఁగిలించుకొండు. నాయంగములు నొచ్చుచున్నవి. అమ్మో! అనాథుఁడను వృద్ధుఁడను నయియున్న నన్నొక్కఁడయిన సావరింపఁడేమి? ఓయసూయాదులైన కన్యకలారా, మీరెందుఁబోయినారు, ఆశాహింసాతృష్ణాదులైన కోడండ్రారా! మంద భాగ్యుఁడనైన నాకొక్కరును దక్కకుండ దైవహతకుఁడుమిమ్మందఱి నేకకాలమునం దెట్లెత్తుకొనిపోయినాఁడు! (తడఁబాటుతో)

మ. తనువెల్లన్విషవహ్నియట్లులమెడున్; దాఁ గాల్చెను న్మర్మముల్;
పెనుపొందించెడుఁ దీవ్రవేదనల; నైపెంపెల్ల మర్దించెనన్;
ఘనమోహాంబ్ బెదఁగూర్చెడున్; వరవివేకంబెల్లఁ బోఁ గార్చెడున్;
మునుమున్ జీవితమున్ గ్రసించెడు, వెసన్ శోకజ్వరంబక్కటా!

(అని మూర్ఛిల్లుచున్నాఁడు)

సంక—ఓరాజా! తెప్పిఱిలుము.

మన—(తెప్పిఱిల్లి) ఇట్టియవస్థను బొందియున్న నన్ను జీవితమైన ప్రవృత్తి సహిత మోదార్పకున్న దేమి?

సం—(కన్నీరు విడుచుచు) దేవా! ఇంకను నీకుఁ బ్రవృత్తిదేవి యెక్కడిది? కుటుంబమరణసంజాతశోకానలతప్తహృదయ యయి యామె గుండెలుపగిలి మృతి నొందినదని విన్నాఁడను.

మన—హా! ప్రియురాలా! నాకొక్కప్రియమయిన ప్రతివచనమేలయియ్యవు? కటకటా!

ఉ. దేవిరో! నన్నుఁ బాసి మును త్రిమ్మరవెన్నఁడు స్వప్నమందునన్
నీ వెడఁబాసియుండుటను నేమృతకల్పుఁడనైతి నిత్తఱిన్;

దైవవిచేష్టితంబునను దక్కఁగ నుండిరాదు నీవు, నేఁ డహా !
జీవము పోవనుండెద ; నిసీ ! యసువుల్ కరమున్ దురంతముల్.

(అని మరల మూర్ఛపోవుచున్నాఁడు.)

సంక—ఓరాజా ! ఊఱడిల్లుము, ఊఱడిల్లుము.

మన—(తెలివి తెచ్చుకొని) ఇఁక నాకు జీవితాశ చాలును ఓసంకల్పా ! చితి పేర్పుము ఇప్పుడు నే నగ్నిప్రవేశముచేత శోకానలము నార్చుకొనియెదను.

(అని సన్నాహపడుచున్నాఁడు)

[అప్పుడు జ్ఞానసరస్వతి ప్రవేశించుచున్నది]

సర—"సఖీ ! సరస్వతీ ! అపత్యమరణఖిన్నుఁడయియున్న మనస్సుయొక్క ప్రబోధముకొఱకుఁ బొమ్ము. అతనికి వైరాగ్యోత్పత్తి యెట్లుకలుగునో యట్లుచేయుము" అని భగవతియైన విష్ణుభక్తిదేవి నన్నుఁ బంపినది కానిమ్ము. నేనిప్పు డాతని సన్నిధికే పోయెదను. (సమీపమునకుఁ బోయి) వత్సా ! ఈవిధముగా నీవతిసంతాపము నేల పొందెదవు ; పదార్థము లనిత్యములని నీకీపట్టునఁ దెలిసినదేకదా ! ఇతిహాసములును, ఉపాఖ్యానములును, నీవిదివరకుఁ జదివినవే.

చ. అరయ విరించి యాదిగఁ బ్రసిద్ధ సురాసురులున్ మునిముఖ్యులున్ నృపుల్
ధరణియు వార్ధు లద్రివనగుచ్ఛములు కల్పశతాయువు ల్తెగన్,
బొరసెద వేర శోకకర మోహము ! స్వీయులబుద్బుదోపమా
స్థిరతనుసంహతుల్ తెగి నశించినయప్పుడు దూఱను లేమనన్ ?

కాఁబట్టి పుట్టిన పదార్థములయనిత్యత్వమును భావించుకొనుము. నిత్యానిత్యవస్తువివేకి యగువానిని శోకమంటదు.

గీ. బ్రహ్మమొక్కటియే సత్యవస్తువగుచు
నితరమెల్ల వికల్పిత మెప్పుడగును,
యప్పు డేకత్వమును జూచు ? నట్టివాని
కెక్కడివి మోహశోకంబు లెంచిచూడ ;

మన—భగవతీ ! శోకావేగమూర్ఛితమయి యున్న నామనస్సునం దిప్పుడు వివేకమునకే యవకాశము లేదు.

సర—వత్సా ! ఇది స్నేహదోషము స్నేహము సర్వానర్థమూలకమన్న యర్థము సుప్రసిద్ధమేకదా !

మ. ప్రియనామంబునఁ గ్లేశదుర్విషలతాబీజంబుల న్నాఁటఁగాఁ!
బయికిన్ స్నేహమయాంకురంబు లడరున్ వజ్రాగ్నిగర్భంబులై ;

ఘనములం బ్రాఁకుచు శోకవృక్షములిటుల్ బహ్వగ్ర శాఖాళిఖల్
బయివారన్ శతముల్ తుషాగ్నిగతి మెల్లంగాల్చు దేహంబులన్.

మన — దేవీ ! ఇదియంతయు సత్యమే. అయినను శోకానలదగ్ధుఁడ నయిన నేను ప్రాణములు నిలుపుకొనుటకు శక్తుఁడను గాకున్నాను. అంత్యకాలమునందు మీ దర్శనమగుట మేలయినది.

సర — ఓయీ ! ఈ కాలిస్త్రీహత్యాప్రయత్నము మిక్కిలి యాశ్చర్యము. అంతే కాక యీయపకారములనిమిత్తము నీకీ వేగిరపాటేల ? ఆలోచించి చూడుము —

చ. ధరపయి వెన్క ముందిపుడు దారసుతాదిపరిగ్రహంబుచేఁ
బురుషసుఖార్థమై కలుగఁబోవదు మేలిది నీకు నేరికిన్ ?
మరణము నొంది వారిపుడు మర్త్యనిషేధమొనర్తు రార్తిచే ;
నను లటులయ్యెఁ గాంతువు ఘనశ్రమ వ్యర్థముగాఁ దదర్థమై.

చ. కటకట ! వారికై తనువు గాంచనికష్టము లేని యీభువిన్ ;
పటుగతి నెన్నికొండలెగఁ బ్రాఁకిరి ; వాఁకలదాఁట రెన్నికన్ ?
దటుకున నెన్ని ఘోరవిపినంబులు ద్రొక్కిరి ; చిత్తమత్తులన్
గుటిలవిదగ్ధవస్త్రిలను కుప్రసరేశులఁ జూడ రెంపటిన్ ?

మన — దేవీ ! ఇది నిశ్చయమే అయినను,

క. తనవలనఁ బుట్టి లాలన
మునయంబును గనుచు మనసునందే యెపుడున్
మనియెడువారలఁ బాయుట
తనప్రాణముపోకయట్లు తలకొల్పు వ్యథన్.

సర — వత్సా ! ఈవ్యామోహము మమకారవాసనామూలమయినది.

గీ. ఇంటికోడిని మార్జాల మీడ్చితెచ్చి
మ్రింగునప్పుడు కలిగెను మేటిశోక
మెలుకనో పిచ్చుకనో భుజియించునప్పు
డొదవమి తలంప మమత లేకునికిఁ గాదె ?

కాఁబట్టి సర్వవిధములచేతను సర్వానర్థబీజమయినమమత్వమును రూపుమాపు ప్రయత్నము చేయవలయును. చూడు —

చ. జననమునొందు. దేహమున జంతువులెన్నియొ మర్త్యకోటికిన్ !
తనువుననుండి యత్నమునఁ దాను వెలార్చునవందుఁ బెక్కిటిన్ ?
వినుమిఁక నందు బిడ్డలని పేరిడి కొన్నిటికిన్ , దదర్థమై
దినమును గష్టపెట్టు నిజదేహము ? లోకము మోహమేమనన్ ?

మన—దేవీ! అది యట్లే యగుగాక! అయినను మమత్వగ్రంథి దుశ్ఛేద్య మయినది. కాఁబట్టి యీసంగతిని దేవిగారు దృఢముగా మనసునం దుంచుకొనవలెను.

క. నిరతాభ్యాస దృఢీకృత
పరమస్నేహానుసూత్రి పరిగుంభిత నీ
స్ఫారమమతాపాశం బే
వెంవున నేబుద్ధిని నయములు విడిపింపఁగఁ గొనన్.

సర—వత్సా! పదార్థములయొక్క యనిత్యతాభావనమే మమత్వచ్ఛేదనమునకుఁ బ్రధానోపాయము.

మ. చనలేమిహాయనోర్మ్యు నీకెటు మహాసంసారవారాంనిధిన్
జనముల్ తెప్పలు తాత లాత్మభవులున్ జాయల్ పితృవ్యాదులున్ ?
వినుమన్యోన్యము, సుహృత్స్నేహాల్లముడమిన్ విభక్త్యప్రికాశాభజీ
వనుంగమయి బలవారిపాసి మనంగా భాస్వత్సుఖం బందుమా.

మన—భగవతీ! నీ ప్రసాదమువలన నావ్యామోహము పోయినది. కాని,

గీ. త్వన్ముఖాకాంక్ష దీర్ఘతాపభవమున
నిగమలోకపరేతాప్సున నిష్ఠగమున
త్రుంచికొం గయ్యె, మగల సాసాంత వారల!
మహిమమానన్యులకు శోకార్తుల్ లబమాకితన.

కాఁబట్టి భగవతీ! ఈచిత్తదోరనిశోకవ్యాధులు మానుట కేమైన మందుఁ గలదేమో? యానతిమ్ము.

సర—వత్సా! దాని నీ వంకకు మును లుపదేశించియే యున్నారు.

గీ. ప్రాణనాశంబు లేక యే ప్రభవమొంద
భిన్నగ్రంథిసుమైన మర్మభేదమ్మైన
గాఢశోకప్రహారసంఘాతములను
నరయుఁగ నచింతయే పరమౌషధంబు.

మన—భగవతీ! అదిసత్యమే. అయినను చిత్తము దుర్వారమయినది. ఎట్లన-

గీ. ఒక్కచింతను మరలింప, నోలిమదిని
గదసి చింతాపరంపరల్ కప్పివేయుఁ;
బల్లులను వాతధూతాభ్రపటల మాదరి
యిందుబింబంబుఁ గప్పి మాయించునట్లు.

సర—చిత్తమున కీవికార మున్నదే. అట్టిచోఁ జిత్తము నొకశాంతవిషయమున

నందుఁ బ్రవేశపెట్టవలయును.

మన—భగవతీ! ఆశాంతివిషయమేదో ప్రసాదింపుము.

సర—వత్సా—అది రహస్యమైనది. అయినను శోకార్తున కుపదేశించుటలో దోషములేదు,

చ. స్థిరమతి నీలనీరదసమానదేహుని శ్రీహరినొందరే, తామసం
హరువజాంతిఖండనకరు నాహమునొందదే పలంపు; లేనిచో,
నిరతిని బ్రష్టవేశ పరినీటికొలందనును బోలె నాత్మన
ప్పరము నింపు శోకమును బ్రహ్మనుఁ జొన్ని భజింపు నిర్వృతిన్.

మన—(ఆలోచించి నిట్టూర్పుతో) సర్వవిధములచేతను నేను దేవిగారిచేత రక్షింపఁబడినాఁడను. (అని పాదములపైఁ బడుచున్నాఁడు.)

సర—వత్సా! నీహృదయమిప్పటి కుపదేశయోగ్యమయినది. కాఁబట్టి నీకు మఱి యొకటికూడ నుపదేశించెదను.

మ. జనకుండో సుతుఁడో సఖుండో తనువుం జాలింప, ధీశూన్యు లి
మ్మున శోకాగ్ని దహించుకొంతయు నుఱుమ్ముల్ మ్రొదుకొం చొక్కటన్;
కన సంసార మసారమంచు శమసౌఖ్యంబుం గనం జేయుచున్
ఘనధీమంతుల కావిర్భవము మే కల్గించు వైరాగ్యమున్.

[అప్పుడు వైరాగ్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

వైరా—(ఆలోచించి)

మా. నవనీలోత్పల కోమలచ్ఛదముకన్నన్ సూక్ష్మపరాత్పరు— మా
నవదేహంబులపై విధాతృఁడిటు నింప న్మాంసకుఖన్, సదా
స్రవదసారివిమిశ్ర మాంసపిసర గాత్రసాగతధ్వాంక్షగ
ధ్వాంకళ్వానములన్ మరల్పఁగను సాధ్యంబౌనె యెవ్వారికిన్?

మఱియును,

మ. తటినీగోళలను కల్మజాలము; దుర్బోధవ్యగ్రేహము దేహముల్;
స్ఫుటసంభోగరిసఖ్య లంగవిరసంబుల్; లోకముల్ శోకముల్;
ఘటితాంచర్ధనము స్మహానిధనముల్; వాము ర్విపత్సీమ, ల
క్కట! యస్మరయ్యాఁ! జంతు రాత్మనిరతు గ్గాకీడుపంథన్ జనుల్.

సర—వత్సా! ఇదె వైరాగ్యుఁడు నీదగ్గఱకువచ్చుచున్నాఁడు. ఈతనిని గౌరవింపుము.

మన—నాపుత్రుఁడు వైరాగ్యుఁడా?

వైరా—(సమీపమునకుఁ బోయి) అయ్యా! నేను నమస్కారము చేయుచున్నాను.

మన—వత్సా! పుట్టగానే నీవు నన్ను విడచిపోతివి. నన్నుఁ గౌఁగిలించుకొమ్ము.

వైరా—(ఆలింగనము చేయుచున్నాఁడు.)

మన—పుత్రా! నిన్నుఁ జూచుటవలననే నా శోకావేశము ప్రశాంతమయినది.

వైరా—తండ్రీ! ఇక్కడ శోకావేశమునకు నవకాశమెక్కడనున్నది?

ఉ. దారిని బాంధు, లేటివరదన్ దమకాంతలు, లోకసనంబులన్
వారిదముల్. సముద్రమున నావికులున్! వడిఁ గూడిపోయిన
ట్లారయఁ దల్లిదండ్రులును నాత్మజులున్ సఖులున్ సహోదరుల్
చేరుదుఁ బాయుచుందు రిది సిద్ధము ప్రాజ్ఞుల కేల శోకముల్?

మన—(ఆనందముతో) దేవీ! నాకుమారుఁడు చెప్పినది యథార్థమే.

చ. అలసనయౌవనల్ లలన, లాయుళి నావలసత్కుజ్జ్వసజం,
బలనవమల్లికాసురభిశోభితకందళముల్, తలంప ని
ర్మలసువివేకమార్జితమంబగు మన్మతి కిప్డు డెందమా
వుల జలమట్లు మిథ్యలయి పొల్పతి తోఁచెనుఁ దొంటిదన్నియున్.

సర—నాథా! ఇదియంతయు సత్యమేయయినను గృహస్థాశ్రమధర్మమును విడిచి యుపహారోత్సకాలమయిన నుండఁగూడదు. కాఁబట్టి నేఁడు మొదలుకొని నివృత్తి దేవియే నీకు సహధర్మచారిణి కాఁగలదు.

మన—(లజ్జతో) దేవియాజ్ఞకు బద్ధుఁడను.

సర—శమదమసంతోషాదు లయిన పుత్రులు నీకుపచారములు చేయుదురు; యమనియమాదులు మంత్రులగుదురు; వివేకుఁడును నీయనుగ్రహమువలన నే యుపనిషద్దేవితోడఁ గూడ యౌవరాజ్యసుఖ మనుభవించును గాక! మైత్రి మొదలయినవీతోఁ బుట్టువులు నలువురును నీయనుగ్రహమునకొఱకు భగవతియైన విష్ణుభక్తిదేవిచేతఁ బంపఁబడినారు. వారిని బ్రసాదపూర్వకముగా నంగీకరింపుము.

మన—దేవి యాజ్ఞాపించినట్లు చేసెదను. మీ యాజ్ఞలన్నిఁటిని శిరసావహించినాఁడను. (అని హర్షముతోఁ బాదప్రణామము చేయుచున్నాఁడు.)

సర—ఈ యమనియమాసనప్రాణాయామాదులును. చిరంజీవివైన నీచే నాదరపూర్వకముగాఁ జూడఁదగినవారు. వీరితోఁ గూడి నీవు సామ్రాజ్య మధిష్ఠింపుము. నీవు ప్రావస్థ్యమును బొందినప్పుడు జీవాత్ముఁడును దన ప్రకృతిని బొందును.

మ. రవిబింబంబు పయోధివీచులబలెన్, బ్రహ్మం బొకం డయ్యు సం
భవనాశాదులు పొందితోఁచు బహుతన్ ద్వాస్సంగతిన్ వృత్తులన్;

దివుటన్ వృత్తు లడంచి నీవిఁక నివృత్తిం గూడితే, నాత్మయున్,
రవిబింబం బుదకప్రణంబునవలెన్, వాస్తైకతాచ్ఛం బగున్.

కానిమ్ము. జ్ఞాతుల కుదకప్రదానము చేయుటకొఱకు మనము నదికిఁ బోవుదము.

మన—దేవి సెలవిచ్చినట్లు చేయుదము.

[అందఱును నిష్క్రమించుచున్నారు.]

## షష్ఠాంకము.

[అప్పుడు శాంతి ప్రవేశించుచున్నది.]

శాంతి—(స్మృతి) ! నీకంతయుఁ దెలిసినదేకదా ?

చ. కొమరులు పంచశతంగనఁగ గూఢముగాఁ జని మోహుఁడేడనో
యడఁగుటచే విరక్తుఁడయి యల్లమనస్సు ప్రశాంతి నొందఁగా,
వడిగను క్లేశపంచకము పాయుటచేఁ బురుషుండు సొక్కుటన్
గడుకొని తత్త్వబోధమునఁ గాంతుఁ డొనర్చెడు నెల్లయప్పుడున్.

కాఁబట్టి నీవతిత్వరితముగా నుపనిషద్దేవి ననునయించి నాసమ్ముఖమునకుఁ దీసికొనిరమ్ము. అని వివేకమహారాజుగారు నాతో సెలవిచ్చినారు. (చూచి) ఇదిగో తనలోఁదా నేదో సంతోషముతో నాలోచించుకొనుచు నాతల్లి యీవంకనే వచ్చుచున్నది.

[అంతట శ్రద్ధ ప్రవేశించుచున్నది]

శ్రద్ధ—ఓహో ! రాజకుల మారోగ్యమును బొందఁగాఁ జూచి యిప్పుడుగదా చిరకాలమునకు నాకన్ను లమృతరసపూర్ణము లయినవి.

గీ. కలిగె ఖలనిగ్రహము రాజకులమునందుఁ;
బూజ్యులైరి శమాదిసద్గుణులెల్ల ?
జీవులెల్లను వశ్యులై సేవచేయ,
నెసఁగుచున్నారు సర్వలోకేశ్వరుండు.

శాంతి—(చేరఁబోయి)అమ్మా! నీవునిలుచుండి యేమియాలోచించుచున్నావు?

శ్రద్ధ—బిడ్డా! రాజకుల మారోగ్యమును బొందఁగా జూచి చిరకాలమునకిప్పు డుగదా నాకన్నులమృతరసపూర్ణము లయినవి.

క. కలిగె ఖలనిగ్రహము రాజకులమునందుఁ;
బ్రాజ్ఞులైరి శమాదిగుణాన్వితులెల్ల ;
జీవులెల్లను వశ్యులై సేవచేయఁ,
నెసఁగుచున్నాఁడు సర్వలోకేశ్వరుండు.

(అని మరలఁ బఠించుచున్నది.)

శాంతి—ఇప్పుడు మనస్సువిషయమున స్వామియైన పురుషుని ప్రవర్తనమెట్లున్నది?

శ్రద్ధ—పథ్యనివిషయమును నిగ్రాహ్యవిషయమును నెట్లుండవలయునో యట్లున్నది.

శాంతి—అట్లయిన, స్వామియే సామ్రాజ్యము నలంకరించునా యేమి ?

శ్రద్ధ—దానికి సందేహమేమి ? ఆత్మానుసంధానము చేసినయెడల, స్వామియే స్వారాట్టును సమ్రాట్టును నగును.

శాంతి—ఇఁక జీవేశ్వరునకు మాయయం దెట్టియనుగ్రహము గలదు ?

శ్రద్ధ—నిగ్రహమని చెప్పవలెను. అనుగ్రహమెట్లు శక్యమగును? పురుషుఁడిప్పుడు సర్వావస్థాబీజభూత యయినయీమాయను సర్వథా నిగ్రాహ్యురాలని తలఁచుచున్నాఁడు.

శాంతి—అట్లయినపక్షమున, రాజకులముయొక్క స్థితి యిప్పుడెట్లున్నది ;

శ్రద్ధ—వినుము. పురుషునకు—

శా. నిత్యానిత్యవిమర్శ యిష్టసతి ; సన్మిత్రుండు వైరాగ్యుఁ; డా
త్మైకాంతాగ్రహితుల్ యమాదులు ; సహోయాప్తుల్ శమాద్యుత్తముల్ ;
మైత్ర్యాదుల్ పరిచారికల్ ; సహచరీమాతల్లి మోక్షేచ్ఛ ; దు
ష్కృత్యల్ మోహముఖ్యవైరిపు లుచ్ఛేద్యుల్ బలాత్కారతన్.

శాంతి—మఱి ధర్మునియెడల స్వామి కెట్టి ప్రీతికలదు ?

శ్రద్ధ—పుత్రీ! వైరాగ్యసన్నికర్షమయినది మొదలుకొని స్వామి యిహపర ఫలభోగములయందు నితాంతమును విరక్తుఁడయియే యున్నాఁడు. అందుచేతనే యతఁడు

గీ. నరకహేతువౌ పాపంబునకును బోలె,
నశ్వరమని పుణ్యఫలంబునకును వెఱచు ;
శుద్ధనిష్కామతను జేయుసుకృతకర్మ
మునకు నెట్టులో తా నియ్యకొనుచు నుండు.

ఇట్లు స్వామి యాత్మైకనిష్ఠుఁడయి యుండుట కనిపెట్టి ధర్ముఁడు తాను గృతకృత్యుఁ డయినట్లెంచుకొని తనకుఁ దానే తనవ్యాపారమును వదలుకొన్నవాఁడయ్యెను.

శాంతి—అప్పుడు యోగవిఘ్నులను వెంటఁగొని మహామోహుఁ డదృశ్యుఁ డయ్యెనే, వారిప్పుడెంత మేమి ?

శ్రద్ధ—పుత్రి ! అట్టిదురవస్థను బొందినవాఁడయ్యును మహామోహమాతఁడు స్వామిని మోసపుచ్చుటకయి మధుమతి యనువిద్యతోఁ గూడ యోగవిఘ్నులను బంపెను. స్వామి వారియందుఁ దగులుకొన్నయెడల, వివేకుఁ డుపనిషచ్చింతనైనను జేయకుండునని వాని యభిప్రాయము.

శాంతి—ఔరా ! తరువాత ! తరువాత ?

శ్రద్ధ—తరువాత వారుపోయి స్వామికొక్కమైంద్రజాలికవిద్యను జూపిరి. పారలౌకయతాన్యైశ్వర్యాకారరూపమును జూపి సంభ్రమముతో నిట్లనిరి. ఓస్వామీ !

చ. అచిరముగా నితండు విను నబ్రిపడన్ శతయోజనధ్వనుల్ ;
ప్రచురము చేయు మున్వననిభారతి వినపురాణగాథలన్ ;
రచనయొనర్చు శుద్ధపదరమ్యత స్వేచ్ఛను గావ్యశాస్త్రముల్ ;
ఖచరగతిం జరించును జగంబుల ; మేరుమహీస్థలుల్గనున్.

అత్తఁడు మధుమతీవిద్యచేతఁ గల్పింపఁబడిన ప్రదేశమును జేరఁగా, స్థానాభిమానదేవతలాశపుట్టినట్లుగా నిట్లనిరి :—అయ్యా ! ఇందుఁగూరుచుండుము ; ఇక్కడ జననమరణములు లేవు ? ఈప్రదేశము సహజసుందరమయినది? వివిధవిలాసవేషలావణ్యవతులును బుణ్యమనుజులును మంగళాస్యాఖ్యగ్రిహాణులును ప్రణయకృత్యచతురలును నగువిద్యాధరకాంతలు వీరె నీయొద్దనున్నారు. కాఁబట్టి యిటురమ్ము.

గీ. కనకసికతాస్థలములు కలుగునదుల,
ఘనజనువలు వశోరులో కమలముఖులు,
మరకతదళవృక్షసాలిఁ, బొరయుము మీవు
పుణ్యసమువార్జితాఖిలభోగములను.

శాంతి—అటుపిమ్మట ?

శ్రద్ధ—పుత్రి ! ఆమాటలువిని మాయ యిది శ్లాఘ్యమయినదని చెప్పెను; మనస్సనుమోదించెను. సంకల్పుఁడును బ్రోత్సాహపఱిచెను. స్వామి యంగీకారమార్గమును బొందినవానివలె నుండెను.

శాంతి—(ఖేదముతో) అయ్యో ! స్వామి మరలసంసారవాగురలోఁ దగులుకొనుచున్నాఁడు.

శ్రద్ధ—లేదు. లేదు.

శాంతి—ఆవల నేమిజరిగినది ?

శ్రద్ధ—అప్పుడు పార్శ్వవర్తియైన తర్కుఁడు వారినందఱిని క్రోధావేశవశయితలోచనుఁడయి చూచి, స్వామినిగూర్చి యిట్లనియె:—"ఓస్వామీ! విషయామిషగార్ధ్రసాభిలాషులును సభాప్రతారణపూర్వకులును నైన వీరిట్లు నిన్నుమరల దుస్సహ విషయాగ్నిజ్వాలలయందుఁ బడఁద్రోయుచుండఁగాఁ దెలిసికోలేకున్నావేమి?

క. భవసాగరమును దాఁటఁగ
నవలీలం బ్రాప్తమైనయాలయోగతరిన్
దవుల విడనాడి వెస నిపు
డవగాహన మేల చేసె దంగారనదిన్?

శాంతి—అటుతరువాత?

శ్రద్ధ—అప్పుడాతనిమాటవిని, 'విషయసుఖములకు నమస్కార'మనిపలికి, పురుషుఁడు సాధుమతిని దిరస్కారము చేసెను.

శాంతి—మేలు! మేలు! నీవిప్పుడెక్కడకు బయలుదేరినావు?

శ్రద్ధ—"నేను వివేకునిఁ జూడఁగోరుచున్నాను. కాఁబట్టి నీవాతనిని శీఘ్రముగాఁ గొనిరమ్ము." అని స్వామి నాకాజ్ఞయిచ్చెను. కాఁబట్టి నేనిప్పుడు మహారాజా సన్నిధికి బయలుదేరినాను.

శాంతి—నాకును మహారాజాగా రుపనిషద్దేవిని దీసికొనిరమ్మని యాజ్ఞయిచ్చినారు. ఔఁగాక! మనము స్వామినియోగమును నెఱవేర్తము.

(అని యిద్దఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రవేశకము.

---

[అప్పుడు పురుషుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

పురు—(ఆలోచించి హర్షముతో) ఓహో! ఏమి యీవిష్ణుభక్తిదేవిమాహాత్మ్యము; ఆమె యనుగ్రహముచేత నేను—

మ. వడిఁగ్లేశోర్ము లతిక్రమించి, మమతావర్తంబులన్ దాఁటితిన్;
గడకున్ మిత్రకళత్రబంధుమకరగ్రాహంబులం దోలితిన్?
జెడఁగా నార్చితిఁ గ్రోధబాడబశిఖిన్; దృష్ణాలతల్ తెం
గడు సంసారసముద్రతీర మిపుడేఁ గంటిన్ సమీపింపఁగన్

[అంతట నుపనిషద్దేవియు శాంతియుఁ బ్రవేశించుచున్నా

ఉప—సఖీ! ఇట్లు నిర్దయుఁడయి యుండినభర్తయొక

చూడఁగలను ? అతనిచేత నేను చిరకాలము పరదారవలె విడిచిపెట్టఁబడి యేకాకిని నయి యుంటిని.

శాంతి—దేవీ ! ఆవిధముగా నాపదలపాలయినభర్తగారి నేలనిందించెదవు ?

ఉప—సఖీ ! ఇట్లు చెప్పెను నీ వప్పటినాకష్టదశను జూడలేదు వినుము—

చ. అకట ! వివేకుఁ డిట్లు విధియత్నమునన్ నను దవ్వొనర్చుటన్,
సకలఖలుల్ కుబుద్ధిమెయి నన్ దమదాసిగఁజేయ నీడ్వఁగా
శకలములై మణుల్సడల జంకిచెడెం గరకంకణావళుల్ ;
ప్రకట శిరోమణుల్గొనఁగ లాగుటచేఁ దెగెఁ గేశపాశముల్.

శాంతి—సఖీ ! ఇది యంతయు నామహామోహుని దుర్విలసితము. ఇందుభర్తగారి యపరాధ మేదియు లేదు. వానిచేతనే మనస్సు కామాదుల ద్వారమున మోహపెట్టఁబడుటచే వివేకుఁడు నిన్నుండి దూరము చేయఁబడినాఁడు. ఇట్లు విపన్నుఁడయిన నిజవల్లభునిసమయము ప్రతీక్షించి యుండుట కులస్త్రీలకు నైసర్గికశీలము కాఁబట్టి నీవువచ్చి దర్శనముచేతను బ్రియాలాపముచేతను భర్తను సంభావింపుము. ఇప్పుడు శత్రులు హతముచేయఁబడినారు. నీమనోరథములు సంపూర్ణములయినవి.

ఉప—సఖీ ! నేనిప్పుడిట వచ్చునప్పుడు నాకూఁతురైనగీతాదేవి రహస్యముగా "స్వామియైన పురుషుఁడును భర్తయు నిన్నడిగినప్రశ్నలకు నుత్తరములు చెప్పి నీవు వారిని సంభావింపవలయును ; తన్మూలమునఁ బ్రబోధోత్పత్తి కాఁగలదు." అనిచెప్పినది. నేనెట్లు గురుజనులముందు ప్రాగల్భ్యమును జూపఁగలను ?

శాంతి—దేవీ ! భగవతియైన గీతాదేవియొక్క యీవాక్యమునకు విచారింపఁబనిలేదు. ఈయర్థము నేభగవతియైనవిష్ణుభక్తిదేవి వివేకస్వామితోడఁ జెప్పినది. కాఁబట్టి వచ్చిభర్తను, ఆదిపురుషుని, నీదర్శనముచేత సన్మానింపుము.

ఉప—ప్రియసఖి చెప్పినట్లు చేసెదను. (అని ముందుకు నడుచుచున్నది.)

[అప్పుడు వివేకమహారాజును శ్రద్ధయుఁ బ్రవేశించుచున్నారు.]

వివే—ఓవత్సా! శ్రద్ధా! శాంతి నాప్రియురాలైనయుపనిషత్కాంతను జూచునా?

శ్రద్ధ—దేవా ! మీయాజ్ఞను దలఁదాల్చిపోయినశాంతి యామె నిట్లు చూడ
?

·ఎక్కడఁజూచును ?

ీవా ! మందరపర్వతమునందు మధుసూధనాలయములో నామెతక్క

ాదేవిమఱుఁగు చొచ్చియున్నదనియావఱకే విష్ణుభక్తి దేవి చెప్పినది

ల కేల భయపడవలెను ?

శ్రద్ధ—దేవా! ఈసంగతి మీకా మెయే వివరముగాఁ జెప్పగలదు. కాఁబట్టి దేవరవారు విచ్చేయుఁడు, ఇదె పురుషుఁడు మీయాగమనమునే తలఁచుకొనుచు నొంటిగా నున్నవాఁడు.

వివే—(చేరువకుఁబోయి) స్వామీ! అభివాదము చేయుచున్నాను.

పురు—వత్సా! ఈశిష్టాచారము ప్రక్రమవిరుద్ధమయినది. జ్ఞానవృద్ధుఁడవైననీవే నాకుపదేశదానముచేతఁ బితృభావమును బొందితివి ఎట్లన—

గీ. మున్ను ధర్మమార్గము తప్పి భూమిసురులు
తనయులను వేఁడుకొని రల్లదారి చూప ;
శిష్యులఁగ వారిజ్ఞానంబుచే గ్రహించి,
సుతులు 'సుతులార ! వినుఁ'డని పితల ననిరి.

కాఁబట్టి నీవును మాయెడలఁ బితృత్వముచేత వర్తింపవలయును. ఆదియేధర్మము.

శాంతి—దేవీ! ఇదె వివేకునితోడఁ బురుషుఁ డొంటిగా నున్నాఁడు. సన్నిధికిఁ బొమ్మ.

ఉప—(సమీపమునకుఁ బోవుచున్నది.)

శాంతి—స్వామీ! ఉపనిషద్దేవి యిదిగో మీపాదవందనము చేయవచ్చియున్నది.

పురు—అట్లుకాదు. అట్లుకాదు. తత్త్వావబోధోదయముచేత నీ మెయే నాకు మాత. కాఁబట్టి నేనే యీమెకు నమస్కరింపవలెను. అంతేకాక,

క. జనకీ దేవికిఁ గలది
ననుగ్రహముఁ జూపుటందునంతర మెంతో ;
జనని భవబంధములఁ గడుఁ
బెనఁచును ; బంధముల దేవి విడిపించుఁగదున్.

ఉప—(వివేకునిఁ జూచి నమస్కరించి దూరముగాఁ గూర్చున్నది.)

పురు—అమ్మా! నీవింతవఱకును దినము లెట్లుగడపితివో చెప్పుము.

ఉప—స్వామీ!

ఉ. పుచ్చితిఁ బెక్కునాళ్ళు ఘనమూర్ఖులతోడను నేమఠంబులన్,
రచ్చల, శూన్యదేవభవనంబుల, వ్యర్థవచఃప్రసంగతిన్.

పురు—మఱి వారు నీచేతఁ దత్త్వము నేమైనఁ దెలిసికొన్నారా?

ఉప—లేదు. లేదు. వారు—

మచ్చిక ద్రావిడాంగనలమాటలకట్లు గ్రహింపకర్థముల్,
జెచ్చెర నస్మదుక్తులకు స్వేచ్ఛ నొనర్చి రపార్థకల్పనల్.

వారికి సామ్రాజ్యాద్యభిలాషములని ప్రయోజన మంతయుఁ గేవలపరధనగ్రహణార్థమే.

పురు—తరువాత ? తరువాత ?

ఉప—తరువాత నేనొకచోట

మ. పరిపూర్ణాజ్యహవిర్హుతాన్యగ్రాజనవసమిద్వహ్నిప్రభావోపేతనై,
వరసోమేష్టిపశుప్రభృత్యురుమఖవ్రాతోల్లసత్పార్శ్వనై,
నిరతప్రాకృతకర్మకాండబహుధానిర్దిష్టమార్గాళినై,
సరసం గ్రుమ్మరుయజ్ఞవిద్యఁ బొడగాంచం గంటి మార్గంబునన్.

పురు—అటుతరువాత ?

ఉప—తరువాతఁ బుస్తకభారవాహిని యైనయామెకు నాతత్త్వమేమయినఁ దెలిసి యుండునని యెంచి నేనామెసన్నిధిని గొన్నిదినములు గడపవలెనని తలఁచితిని.

పురు—తదనంతరము ?

ఉప—తదనంతరము నేనామె సమీపమునకుఁబోఁగా, "ఓసుమంగళీ! నీకోరిక యేమి ?" అనియామె నన్నడిగెను. "అమ్మా ! నేనిప్పుడసాధనయి యున్నదానను. కాఁబట్టి నీయొద్దనుండఁగోరుచున్నాను." అని నేను జెప్పితిని.

పురు—అటుపిమ్మట ?

ఉప—అటుపిమ్మట "ఓసుమంగళీ ! నీవుచేయుపనియేమి ?" అనియామె నన్నడిగెను.

పురు—అటువెనుక ?

ఉప—అప్పుడు నేనిట్లంటిని—

చ. ఎవ్వనిచేత జగంబు జనియించి రమించి లయించు, నీజగం
బెవ్వనికాంతిచే వెలుఁగు, నెవ్వనితేజము సత్సుఖోజ్జ్వలం,
బెవ్వనిఁ గల్చి ద్వైతమువేగిఁ బునర్భవ మొందరెవ్వరున్
నెవ్వఁడు పుణ్యుఁ, డాపురుషు నిత్యుని శాంతు స్తుతింతు నక్రియున్

అంతట యజ్ఞవిద్య యాలోచించి యిట్లనియెను—

గీ. అక్రియుఁడగు వాఁ డీశ్వరుండగుట యెట్లు ?
సత్క్రియాలుగాని వస్తువిచారబుద్ధి
యరయ భవబంధనాశనకరము గాదు;
జనుఁడు భవనాశకరకర్మ లొనరఁ జేసి
వత్సరశతంబు శాంతుఁడై బ్రతుకఁగోరు.

కాఁబట్టి నేనిప్పుడు చేకొనఁదగిన ప్రయోజనము లేదని తలఁచెదను. అయినను నీవు కర్తయు భోక్తయునగు పురుషుఁడు బ్రహ్మాంశమునఁ గొంతకాలము ప్రకటింపఁగోరెదు. కావున నాకింత సందేహమేమియును లేదు"

శాంతి — ఆహా! ఏమి మహాంధకారశాస్త్రములిందున్న యాగాది యజ్ఞవిద్య (మొదలు) గుప్తోపనిషత్తు! ఈ మహాపరిహారము గాఁ గుత్సారముచేతఁ జెడిపోయినది.

ఉత్సాహ. సహజముగ నచేతనంబు జడమునైన లోహమి
మ్మహిని జుంబకోపలంబు మంచలించు జాలిమి న
ట్లహో హ! మాయయున్ సృజించు నఖిలలోకములను ని
శ్చాంత విశ్వసాక్షియైన యీశుదృష్టి ప్రేరణన్.

కాఁబట్టి తమోంధులయినవారికిదృష్టి యీవిధముగానే యుండును. అజ్ఞానసంభవములగు సంసారములను నిర్మలచేత నశింపఁ జేయఁ గోరెడు యజ్ఞవిద్య నిశ్చయముగా నా మూల సంసారమును సహిత మంధకారముచేతఁ బోఁగొట్టఁబూనును. ఎట్లన—

గీ. సత్త్వగుణులు నజ్ఞానజన్యములు నైన
చేతులోకంబులుఁ బ్రకాశ మొనఁగొనగ్ని
నటునిఁ బొందను విబుధాళి నాశని గెలిచి;
యితర మొట్టనేదు భవముక్తి హేతుసరణి.

పురు — తరువాత? తరువాత?

ఉప — తరువాత యజ్ఞవిద్య మంగళ మాలోచించి, "ఓ సఖీ! నీవిచ్చటనుండఁ దగిన యుపనిషద్విద్యలయిన నా శిష్యులు కర్మలయం దాదరము గల్గినవారగుదురు. కాఁబట్టి సఖీ! నీవు నాయందనుగ్రహించి నీయిచ్చవచ్చిన దేశమునకు విజయం చేయుము." అనెను

పురు — ఏమన్నట్లు?

ఉప — ఏమన్నట్లు నేనామెను విడిచి బయలుదేరితిని.

పురు — అటుతరువాత?

ఉప — తరువాత కర్మకాండసహచరియైన మీమాంస నాకుఁ గనబడినది.

మీమాంస—

చ. కరమధికారవైరాగ్యముగఁ గర్మముల న్విభజించి మించి, సు
స్థిరమగు గౌరవంబున శ్రుతిప్రముఖ ప్రబలప్రమాణముల్
వరుసగు వెంటనంటి కొలువన్, సువిచిత్రతరాంగయుక్తియై,
పరఁగెఁ గ్రతూపదేశమయి భాసిలు నయ్యతిదేశరాజితోన్.

పురు—అనంతరము,

ఉప—అనంతరము నేనామెను సహితము పూర్వమువలెనే యాశ్రయమును వేఁడితిని. అప్పు డామెయు "ఓసుమంగళీ! నీవుచేయుపనియేమి?" అని నన్నడిగెను. అంతట నేను దొంటివలెనే "ఎవ్వనిచేఁ జగంబు జనియించి రమించి లయించు" మొదలు గాఁగల వాక్యమును జెప్పితిని,

పురు—ఆవల?

ఉప—ఆవల మీమాంస పార్శ్వవర్తులముఖమును జూచి "లోకాంతరఫలోపభోగయోగ్యుఁడైన పురుషునిఁ బ్రతిపాదించుటచేత మనకీమెవలనఁ బ్రయోజనము గలదు. కాఁబట్టి కర్మోపయుక్తయైన యీమెను స్వీకరింపుఁడు." అనిపలికెను. అక్కడ వారిలో నొకశిష్యుఁడు దాని ననుమోదించెను. ప్రసిద్ధప్రతిష్ఠుఁడైన కుమారిల స్వామియను మతియొకఁడు మీమాంసాహృదయాధిదేవతయో యనునట్లుగా "దేవీ! ఈమె కర్మోపయుక్తుఁడయిన పురుషునిఁ బ్రసాదింపదు; కర్తయు భోక్తయుఁ గానియీశ్వరునిఁ బ్రతిపాదించును. ఈమె కర్మలకెందుకయు నుపయోగపడునది కాదు." అనెను. అప్పుడింకొకఁడు "లౌకికపురుషునికంటె వన్యుఁడయి యీశ్వరుఁడని యొకఁడున్నాఁడా?" అనియడిగెను. అంతనతఁడునవ్వి "ఉన్నాఁడు" అని మఱల నిట్లనియెను:—

చ. ఒకఁడుతనున్ జగత్క్రియల, నొక్కఁడు మోహమయాంధబుద్ధియై;
నొకఁడిడుఁ గర్మజాలఫల, మొక్కఁడు తత్ఫలవాంఛఁ జేయుఁ; దా
నొకఁడు శరీరుల న్నడుపు, నొక్కఁడు కర్మముల న్నియుక్తుఁడౌ;
నికను విసంగుఁడౌ పరము నెట్లుగఁ జెప్పఁగఁ గర్మభోక్తఁగన్?

వివే—(హర్షముతో) మేలు! కుమారిలస్వామీ! మేలు! నీవు మంచిప్రజ్ఞఁ గలవాఁడవు. నీవు దీర్ఘాయుష్మంతుఁడవుకమ్ము.

క. సహవాసులుఁ జెలులగను నౌ
విహగంబులు రెండు నేకవృక్షము చేరున్;
విహగ మొకటి తిను ఫలముల;
నహహా! రెండవది తినక యాలోకించున్.

పురు—తరువాత?

ఉప—తరువాత నేను మీమాంసవద్ద సెలవుగైకొని వెడలితిని.

పురు—అటుతరువాత?

ఉప—అటుతరువాత నేను శిష్యులు పలువుండ్రచేత నుపాస్యమానలైన తర్క
ఁ గాంచితిని. అంత.

మ. తెలుపు న్విశ్వవిశేష మోః ర్థోక తే వాదించుచున్ వితండావృతిన్
లలి జాతిచ్ఛలనిగ్రహాదికమహాన్యాయాళితో జల్పముల్ ;
పెలుచన్ వాణ్ణోరు బూనుచు ప్రకృతిసంక్షోదంబు లొక్కర్తు. సం
ఖ్యలచే నెన్నుదు దత్త్వముల్ మహదహంకారాదిసర్గంబులన్.

పురు—తరువాత ? తరువాత ?

ఉప—పూర్వోక్తిరీతినే నేనును వారి సమీపమునకుఁ బోయి, వారడిగినమీఁదట "ఎవ్వనిలో జగంబు జనియించి రమించి లయించు" ఇత్యాదివాక్యములచేత ముసుపటి యజ్ఞే నాకార్యమును జెప్పితిని. అప్పుడు వారు నన్నుఁ బ్రత్యక్షముగాఁ బరిహసించి "ఓవాచాలులారా! విశ్వము పరమాణువులవలనఁ గలుగుచున్నది ఈశ్వరుఁడు నిమిత్త కారణము" అనిపలికిరి. అందొకొక తె కోపముతో "ఓసిపాపాత్ముర్లారా! ఈశ్వరునే సవికారునిఁజేసి వినాశధర్మము నాపాదించుచున్నా వేమి?" అనెను మఱియొక తె "ఓసీ ! విశ్వోత్పత్తి ప్రకృతివలనఁ" గలిగెనని పలికెను.

వివే—ఓహో ! తర్కవిద్య లెంతదుర్మతులు ! ఘటాదికమువలెనే ప్రమేయ జాతము సర్వమును గార్యమనిసహిత మింతమాత్రము తెలిసికొనఁజాలకున్నారు. పర మాణువులును బ్రకృతియు నుపాదానకారణము లనుటయు నుపేక్షణీయమే.

మ. జలచంద్రుంబలె నంతరిక్షనగరస్వప్నేంద్రజాలంబు ల
ట్లలవిశ్వంబును మిథ్య, మేయమును గార్యంబౌట సాధ్యంబతన్ ;
కలుగున్ శుక్తిని వెండి యట్లు శివు గాఁగం దెల్పెఁ దన్మాయమిన్ ;
పోలికనున్ ప్రసక్తిని బన్నగభ్రమువలెన్ బోధోదయాప్రాప్తి చేన్.

ఇఁక వికారశంకయు ముగ్ధవధూమానస విలసితమే. ఎట్లన—

ఉ. శాంతము నిర్మలంబును నజంబు ననంతము నిష్కలంబు నౌ
సంతతతేజ మీభువనసంభవమందు వికార మొందునే ?
కాంతిని నల్లగల్వల నగంగలమబ్బులచాలు పుట్టుచో,
నింతయు నాకసంబు వహియించునె తాను వికారలేశమున్ ?

పురు—సాధు! సాధు ! ప్రజ్ఞావంతుఁడవయినయీనీవిమర్శనము నాకెంతేఁ నానందపెట్టుచున్నది. (ఉపనిషద్దేవినిగూర్చి) తదనంతరము ?

ఉప—తదనంతరము వారందఱును మండిపడి, "ఓహో ! విశ్వవిలయ ముక్తి కలుగునని ప్రేలుచు, నాస్తికమార్గము నవలంబించుచున్న దీనినిబట్టి వలెను" అని యందఱును ససంరంభముగా నన్ను నిగ్రహింపుట కుద్యుక్త

పురు—(భయముతో) అపయిని ?

ఉప—ఆపైని నేను మిక్కిలి త్వరితముగాఁ బఱచి దండకారణ్యములోఁ బ్రవేశించితిని. అంతట మందరగిరికి సమీపమునఁ గట్టఁబడిన మధుసూదనాలయము చేరఁగను—

ఉ. బాహువులందు కంకణములు భగ్నముచేసిరి రాలరత్నముల్ ;
దోర్హిమతన్ శిరోమణుల దొంగిలఁ దెంచిరి కేశపాశముల్ ;
దేహముఁ దారహారములు త్రెంచి, హరించిరి కట్టుబట్టలున్ ;

పురు—తరువాత ? తరువాత ?

ఉప—అప్పుడు దేవాలయములోనుండి వెడలివచ్చి గదాపాణులైన పురుషులు వారి నతినిర్దయముగా మోఁదఁగా భీతులై యందఱును దిగంతములకుఁ బాఱిపోయిరి.

వివే—(హర్షముతో) పూజ్యురాలవయిన నిన్నతిక్రమించు వారిని విశ్వసాక్షియైన భగవంతుఁడు క్షమింపఁడుగదా ?

పురు—తరువాత ? తరువాత ?

ఉప—దేహాభిమానుల, సంసారుల త్రోసి, గీతగృహంబు చొచ్చితిన్. "అక్కడ నాకూఁతురైన గీతాదేవి చేరవచ్చిన నన్నుఁ జూచి, సంభ్రమముతో "అమ్మా ! అమ్మా !" అని కౌఁగిలించుకొని కూరుచుండఁ బెట్టెను. అప్పుడామె నావృత్తాంతమును విని, "అమ్మా ! నీవు మనస్సులో ఖేదమును బొందఁబోకు, ఏఖలులు నిన్ను పరిహసించిరో వారిని గాఁ జేసి యాక్షేపముగా నాసంబంధులయి చరింతురో వారి నీశ్వరుఁడే శిక్షించును. ఆట్టివారినిగూర్చి భగవంతుఁడు గీతలయందు—

గీ. అట్టి క్రూరులఁ బాపుల నధమనరుల
ద్వేషకారుల క్రూరులఁ దీవ్రగతిని
సంతతము నేను సంసారసాగరముల
లోన నొక్కట నాసురయోనులందె.

అనెను.

పురు—(సకౌతుకముగా) దేవీ ! ఆయీశ్వరుఁ డెవఁడో నీయనుగ్రహమువలన దెలిసికొనఁ గోరుచున్నాను.

ఉప—(కోపించినదానివలె) ఎవ్వఁడు తన్నుఁదాఁ దెలిసికోలేక యంధునివలెఁ ప్రత్యుత్తర మిచ్చుచున్నాఁడో యతఁడే.

పురు—(హర్షముతో) ఏమి ! నేనే యాపరమేశ్వరుఁడనా ?

ఉప—అవును.

పరుఁడవు నీకంటెఁ గాఁడు పరమపురుష ;
న్యూఁడవు గావు నీవు మహాత్ముఁడవై ;

కన్యంగా మాయచేఁ దోఁచె దశనికంటె,
సంబుద్ధుండును సూర్యబింబంబు పగిది.

పురు—(వివేకునితో) దేవా! ఈ దేవి చెప్పినను, నేనీయర్థమును జక్కఁగా గ్రహింప లేకున్నాను.

క. భిన్నున్ సుశరీరాది
చ్ఛిన్నుఁ జరామరణభిన్నుఁ జెన్నుగ నన్నున్
సన్నుతి చేసెను నీయమ,
యన్నన్నా! నిత్యసచ్చిదానందునిగన్.

వివే—పదార్థపరిజ్ఞానము లేకపోవుటవలన నీకీవాక్యార్థము బోధపడలేదు!

పురు—అది నాకు బోధపడుటకు మీరుపాయము సెలవియ్యవలెను.

వివే—ఇదిగో చెప్పుచున్నాను—

మ. కను నీయందుఁ జిదాత్మకుంగని, యహంకారుండఁ గానంచు నె
ప్పుడుఁ జిత్తంబు నడంచి, తన్మనమతిం బోకార్చి కావించువే
న్నడఁకం దత్త్వమసీతి సంస్మరణ, కన్పట్టున్ భవోద్యత్తమం
బడఁగన్ శాంతము స్వప్రకాశ మగుఁ బ్రత్యగ్జ్యోతి మాహాత్మ్యతన్.

పురు—(ఆనందముతో విన్నయర్థము నాలోచించుకొనుచున్నాఁడు.)

[అప్పుడు నిదిధ్యాసనుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

నిది—"నా సఖిపాత్రమును నీవు వివేకునితో నున్న యుపనిషద్దేవికి నిగూఢముగా బోధింపఁబడుము. నీవు పురుషునిలోఁ బ్రవేశింపవలెను" అని భగవతియైన విష్ణుభక్తిదేవి నాకాజ్ఞ యిచ్చినది. (చూచి) ఇదిగో దేవి వివేకపురుషులతోడఁగూడ సమీపమునందే యున్నది ఆమె సన్నిధికిఁ బోయెదను. (చేరఁబోయి యుపనిషద్దేవితో జనాంతికముగా) అమ్మా! "దేవతలు సంకల్పమాత్ర సంతుష్టులు. నీ గర్భమును ధరించియున్న దానవని నేను యోగధ్యానము చేతఁ దెలిసికొన్నాను. అట్టి విద్యయను కన్యకను బ్రబోధచంద్రుఁడను నీగర్భమునందున్న విద్యను సంకర్షణవిద్యచేత మనసునందు సంక్రమింపఁజేసి, ప్రబోధనికి సమర్పించి, నీవు వివేకునితోఁగూడ నాయొద్దకు రావలసినది" దేవి యాజ్ఞ యిచ్చినది.

ఉప—దేవి యాదేశించినట్లు చేసెదను. (అని వి
చున్నది.)

నిది—(పురుషునిలోఁ బ్రవేశించుచున్నది.)

పురు—(ధ్యానము నటించుచున్నాఁడు.)

(నేపథ్యమునందు) ఆశ్చర్యము ! ఆశ్చర్యము !

మ. ఉరుకాంతిచ్ఛటలన్ దిశావళుల విద్యుల్లీల వెల్గింపుచున్,
ఖరదీప్తాప్తివిశాలమై మనసువక్షంబుఁ జీల్చి పోఁ బుట్టి, త
త్పరివారంబును మోహుని న్మ్రింగవి, విద్యాకన్య తోడ్తోడ గో
చరయై పోయెఁ; బ్రబోధచంద్రుఁడును దా జన్మించె జీవుఁ గనన్.

[అప్పుడు ప్రబోధచంద్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

ప్రబో—సీ. స్ఫ్యాతమొ, వ్యాప్తమో, మఱి యుపోహితమో, యుపసారితంబొ, సం
భూతవిలాపితంబొ, హృతమో, యనుతర్కము లేక, యేని సం
జాతముచేఁ బ్రపంచము వెసం జెడునో సహజప్రకాశలీ
నాతతరూపమై, యలమహాత్ముఁడ నేను బ్రబోధచంద్రుఁడన్.

(ముందుకు నడచి) ఇతఁడే పురుషుఁడు. ఈతని దాపునకుఁ బోయెదను. (సమీపించి) దేవా ! ప్రబోధచంద్రుఁడను నేను నమస్కారము చేయుచున్నాను.

పురు—(ఆహ్లాదముతో) వత్సా ! రమ్మ. నన్నుఁ గౌఁగిలించుకొమ్మ.

ప్రబో—(ఆలింగనము చేయుచున్నాఁడు.)

పురు—(ఆనందముతో) ఓహో! ఇప్పుడు విధూతతిమిరజాతమయి ప్రభాతము సంజాతమయినది !

చ. ఒకటఁ బ్రబోధచంద్రమహితోదయ మాటను జేసి యియ్యెడన్
బ్రకటవికల్పనిద్రయును బ్రస్ఫుటమోహతమంబుఁ బాయఁగాఁ,
జనకక నేనె శ్రద్ధ మతి శాంతి వివేక శమంబు లాదిగా
సకలజగన్మయుండనయి యేసంగముయవిష్ణువుగా స్ఫురించెదున్.

...ముల చేతను నేను విష్ణుభక్తిదేవి ప్రసాదమువలనఁ గృతకృత్యుఁడ నయినాఁడను.

...ఁడు—

...బి సమస్తసంగములు, నేఁడక విశ్వములోని దేదియున్,
... మూలలంకొ ఫలకాంక్షయొనర్పక సంచరించుచున్,
...పమున్ భయము శోకము మోహము నుజ్జగించి, యి
...తి శాంతి భృశమున్ గని, గ్రాసియె నిల్చుతావుగన్.

విష్ణుభక్తిదేవి ప్రవేశించుచున్నది.]

...సమీపించి) శమితారాతినైయున్న నిన్నిప్పుడు చూచు
...నా మనోరథములన్నియు సంపూర్ణములయినవి!

పురు — దేవిగారిప్రసాద మున్నప్పుడు దుష్కరమేదియుండును ? (అని పాదములమీఁదఁ బడుచున్నాఁడు.)

విష్ణు — (పురుషుని లేవనెత్తుచు) వత్సా! లెమ్ము. ఇంకను నేను నీకేమిప్రియము చేయుదును ?

పురు — ఇంతకంటె నాకుఁ బ్రియమేమున్నది ?

క. కృతకృత్యుండయ్యెను దా
హతవిమతస్తోముఁ డగుచు నల్ల వివేకుం;
డతివలితరజస్కుఁడనై
యతులసదానందపదవి నందితి నేమన్,

అయినను దానీ భరతవాక్యము సిద్ధించునుగాక !

చ. ఇలపయి నిష్టవృష్టిఁ గురియించునుగావుత మేఘుఁ డెంతయున్ !
గలుముల రాజు లేలుదురుగాక మహిన్నిరుపద్రవంబుగన్ !
వెలితెలివిందమంబడఁచి భీమమతా విషయోగ్రసంకమై
కలఁచు భవాబ్ధి దాఁటుదురుగాక మహాత్ములు నీదుసత్కృపన్ !

సంపూర్ణము.